
ఈనాడు
నిర్మల్
ఆదివారం 31 డిసెంబరు 2017 16 పేజీలు

పగటి వెలుగులు.. చుక్కల్లో బిల్లులు

- ఆన్ ఆఫ్ సౌకర్యం లేక తంటాలు
- ఇప్పటికే పంచాయతీల విద్యుత్తు బకాయిలు రూ.40.20 కోట్లు
- నేటి అర్ధరాత్రి నుంచి నిరంతర విద్యుత్తు సరఫరా



నిర్మల్, న్యూస్‌టుడే

రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సరం కానుకగా వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తు ఇవ్వడంతో పాటు అన్ని వర్గాలకు నిరంతరం సరఫరా చేయడానికి నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జిల్లాలో ఆదివారం అర్ధరాత్రి 12.01 నుంచి నిరంతర విద్యుత్తును సరఫరా చేసేందుకు విద్యుత్తుశాఖ అధికారులు సమాయత్తమయ్యారు. పల్లెల్లో విద్యుత్తు స్తంభాలకు ఆన్‌ఆఫ్ సౌకర్యం లేక పగలు సమయంలో దీపాలు వెలుగులు విరజిమ్ముతుండటంతో ఒక్కో పంచాయతీపై రూ.లక్షల్లో విద్యుత్తు బకాయిల భారం పడుతోంది.

అరికట్టకపోతే అంతే సంగతులు

పంచాయతీలపై విద్యుత్తు బకాయిలు భారం తడిసిమోపడుతోంది. ఇప్పటికే జిల్లాలోని 240 పంచాయతీలకు సంబంధించి రూ. 40.20 కోట్లు విద్యుత్తు బకాయిలు పేరుకుపోయాయి. విద్యుత్తు స్తంభాలకు ఆన్‌ఆఫ్ సౌకర్యం ఏర్పాటు చేయని కారణంగా నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. చిన్న పాటి నిర్లిప్తత కారణంగా రూ. వేలల్లో చెల్లించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచి నిరంతర విద్యుత్తు సరఫరా చేయనున్న నేపథ్యంతో గ్రామ సర్పంచి బాధ్యతగా వ్యవహరించి విద్యుత్తు స్తంభాలకు ఆన్ ఆఫ్ సౌకర్యం కల్పించి పగలు సమయంలో విద్యుత్తు వెలుగులు అరికట్టడానికి చర్యలు తీసుకోవాలి. లేనట్లయితే విద్యుత్తు బకాయిలు మరింత పెరిగిపోతాయి.

అన్నీ పల్లెల్లోనూ పగలు వెలుగులే...

ఏ పల్లెకు వెళ్లినా ఏదో ఒక చోట పగలు సమయంలో విద్యుత్తు బల్బు వెలుగుతూనే కనిపిస్తోంది. కారణంగా అడిగితే ఆ స్తంభానికి ఆన్‌ఆఫ్ సౌకర్యం లేదని చెప్పడం పరిపాటిగా మారింది. రూ. 25 విలువ గల ఆన్‌ఆఫ్ బటన్ ఏర్పాటుచేస్తే పగలు వెలుగులు కనిపించవు. ఎందుకులే కొన్ని స్తంభాలకే వెలుగుతున్నాయి.. కదా అనుకుంటూ కాలయాపన చేస్తుండటంతో తెలియకుండానే విద్యుత్తు బిల్లుల మోత పెరిగిపోతోంది. చిన్నపాటి నిర్లిప్తతకు రూ. వేలల్లో బకాయిలు చెల్లించాల్సి వస్తోంది. ఇకపై ప్రభుత్వం నిరంతరం విద్యుత్తు సరఫరా చేయనుండటంతో (మిగతా 7లో)

నిర్మల్ జిల్లా సమాచారం

పంచాయతీల సంఖ్య: **240**
అనుబంధ గ్రామాలు: **428**
వీధి దీపాల కనెక్షన్లు: **1,209**
వీధి దీపాలు: **70,400**
పంచాయతీల విద్యుత్తు బకాయిలు: రూ. **40.20** కోట్లు
ఇదివరకు ఒక రోజు విద్యుత్తు వినియోగం: **1.508** మిలియన్ యూనిట్లు
ఒక రోజు **24** గంటల విద్యుత్తు వినియోగిస్తే: **2.265** మిలియన్ యూనిట్లు
పెరగనున్న విద్యుత్తు వినియోగం: **0.757** మిలియన్ యూనిట్లు
ఇదివరకు విద్యుత్తు డిమాండ్: **90** మెగా వాట్లు
నిరంతర విద్యుత్తు సరఫరా చేస్తే డిమాండ్: **128.55** మెగా వాట్లు

"మండల కేంద్రమైన కుభీరులో 240 విద్యుత్తు స్తంభాలు ఉన్నాయి.. ఇక్కడ వంద స్తంభాలకు ఆన్‌ఆఫ్ సౌకర్యం లేకపోవడంతో వాటికి ఏర్పాటు చేసిన 75 వోల్టుల బల్బులు నిరంతరం వెలుగుతూనే ఉంటాయి. ఈ లెక్కన 75 వోల్టుల ఒక్కో బల్బు 24 గంటల సమయంలో 1.800 యూనిట్లు విద్యుత్తు వినియోగం అవుతోంది. ఒక్కో యూనిట్‌కు రూ.6.10 చెల్లించాల్సి ఉండగా.. దాదాపు రూ. 10 చెల్లించాల్సి వస్తోంది. ఇలా వంద స్తంభాలకు 75 వోల్టు బల్బుల విద్యుత్తు వినియోగం జరుగుండటంతో ఆ గ్రామ పంచాయతీపై ఒక్క రోజు రూ.వెయ్యి భారం పడుతోంది. నెలకు రూ. 30 వేలు విద్యుత్తు బకాయిలు పేరుకుపోతున్నాయి." ఇదీ ఈ ఒక్క గ్రామం పరిస్థితి కాదు.. జిల్లాలో 240 పంచాయతీల్లో, 428 అనుబంధ గ్రామాల్లోనూ ఇలాగే ఉంది. అయితే 12, 24, 48, 75, 150 వోల్టుల బల్బులను వినియోగిస్తున్నారు.

ముగిసిన జిల్లాస్థాయి 'ఈనాడు-ఛాంపియన్' క్రికెట్ పోటీలు



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా మైదానంలో నాలుగు రోజులుగా ఈనాడు, నారాయణ విద్యాసంస్థలు సహకారంతో జరుగుతున్న స్ప్రైట్ ఈసీసీ 2017 కప్ క్రికెట్ పోటీలు శనివారం ముగిశాయి. సీనియర్స్ విభాగంలో ఆర్జీయూకేటీ, జట్టు విజేతగా నిలిచింది. (వివరాలు 16లో)

లోపలి పేజీల్లో



ప్రజావేదికలో రికార్డులు పరిశీలిస్తున్న అదనపు పీడీ ముత్తయ్య

ఉపాధిహామీ పనులపై ముగిసిన సామాజిక తనిఖీ

మామడ, న్యూస్‌టుడే: మండలంలో 2016 జనవరి ఒకటి నుంచి 31 అక్టోబరు 2017 వరకు జరిగిన ఉపాధిహామీ పనులపై జరిగిన సామాజిక తనిఖీ పూర్తయ్యింది. శనివారం ఆ నివేదిక చదివి వినిపించేందుకు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రజావేదిక నిర్వహించారు. మొత్తం రూ.4.80 కోట్లతో 1592 పనులు చేపట్టారు. 13 గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టిన పనుల్లో కొన్ని చోట్ల కూలీలకు డబ్బులు అందలేదని, కొలతలకు అనుగునంగా పనులు చేపట్టలేదని సామాజిక తనిఖీ బృందం వివరాలు సేకరించింది. మామడ, కమల్‌కోట పంచాయతీల పరిధిలోని పనులకు గాను రూ.7437 సిబ్బంది నుంచి రికవరీ చేయాలని అధికారులు ఆదేశించారు. అలాగే మండల వ్యాప్తంగా జరిగిన పనుల్లో కొన్ని నిబంధనలకు అనుగుణంగా లేవని సిబ్బందికి రూ.6927 జరిమానా విధించారు. ఈ ప్రజావేదికలో మండలాధ్యక్షురాలు హేమబిందు, అదనపు అదనపు పీడీ ముత్తయ్య, ఏపీడీ నర్సయ్య, హెచ్‌ఆర్ మేనేజరు సుధాకర్, ఎంపీడీవో లింబాద్రి, ఏపీవో జయదేవ్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఉద్యోగుల సమ్మె నోటీసు

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: సమాన పనికి సమాన వేతనం అందించాలని కోరుతూ జనవరి 17నుంచి సమ్మె బాట పడుతున్నట్లు ఉమ్మడి జిల్లాలోని విద్యుత్తు అన్‌మాన్డ్ కార్మికులు విద్యుత్తు శాఖ డీఈకి సమ్మె నోటీసు అందజేశారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆ శాఖ కార్యాలయంలో అందజేశారు. వేతనాలు పెంచాలని పలుమార్లు కోరినప్పటికీ యాజమాన్యం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు. టీఎస్‌ఈఈ సంఘం రాష్ట్ర నాయకుడు శ్రీధర్ ఆధ్వర్యంలో సమ్మెకు దిగుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు గోపాల్‌రావు, రమేష్, అన్‌మ్యాన్డ్ కంపెనీ ఉపాధ్యక్షుడు రౌఫ్, జిల్లా అధ్యక్షుడు పాండు, శశికాంత్, ఇబ్రహీం, బాబురావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సీఐలకు స్థానచలనం

ఆదిలాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో పనిచేస్తున్న పలువురు సీఐలకు స్థాన చలనం కల్పిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆదిలాబాద్ రూరల్ సీఐగా పనిచేస్తున్న పురుషోత్తమచారికి మంచిర్యాల జిల్లా తాండూరు సీఐగా బదిలీ చేశారు. ఉట్నూర్‌గా సీఐగా పనిచేస్తున్న భూమయ్యకు ఆదిలాబాద్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ బాధ్యతలు అప్పజెప్పారు. రామగుండం ఎస్సైగా పనిచేసిన ప్రదీప్‌కుమార్‌కు పదోన్నతి కల్పిస్తూ ఆదిలాబాద్ రూరల్ సీఐగా నియమించారు. భద్రాద్రి ఎస్సై కొప్పుల సతీష్‌కు ఆదిలాబాద్ డీసీఆర్‌బీ సీఐగా పదోన్నతి కల్పించారు. భీంపూర్ ఎస్సైగా పనిచేస్తున్న కొకం మల్లేష్‌కు పదోన్నతి కల్పిస్తూ స్పెషల్‌బ్రాంచ్ ఆదిలాబాద్ సీఐగా బాధ్యతలు అప్పగించారు. కుమురం భీం జిల్లా కేంద్రం సీఐగా పనిచేస్తున్న కె.వినోద్‌ను ఉట్నూర్ సీఐగా నియమించారు. అక్కడే ఎస్సైగా పనిచేస్తున్న హనూక్‌కు పదోన్నతి కల్పిస్తూ నార్నూర్ సీఐ బాధ్యతలు అప్పజెప్పారు. శిక్షణ కేంద్రంలో ఉన్న ఎస్సై సత్యనారాయణను ఆదిలాబాద్ మహిళ పోలీసుస్టేషన్ సీఐగా నియమించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: నిజామాబాద్ జిల్లా మాక్లూరు సమీపంలో ఇటీవల జరిగిన రహదారి ప్రమాదంలో పట్టణంలోని బాగులవాడకు చెందిన అల్లం నర్మద, ఆమె మనవరాలు అల్లం నందినిలు మృతిచెందగా, అదే కుటుంబానికి చెందిన మరికొందరు గాయపడిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి శనివారం సాయంత్రం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలి కుమారుడు అల్లం శేఖర్‌తో మాట్లాడారు. ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రూ. 15వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈయన కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు అయ్యన్నగారి పోశెట్టి, నాయకులు అల్లం భాస్కర్, అరుణ్, నరేశ్, భాస్కర్, నర్సయ్య, సత్యం చంద్రకాంత్, కొమ్ముల వినాయక్, మొయినొద్దీన్, షాహీన్, హష్మి, రఫి, పద్మాకర్, జుట్టు దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతోనే దుకాణం దగ్ధం

✷ డీఎస్పీ కె.నర్సింహారెడ్డి వెల్లడి



అగ్ని ప్రమాదంలో కాలిబూడిదైన దుకాణం



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ కె.నర్సింహారెడ్డి

బేల, న్యూస్‌టుడే: బేల మండల కేంద్రంలోని భరత్ హార్డ్‌వేర్ దుకాణంలో శుక్రవారం అర్ధరాత్రి విద్యుదాఘాతంతోనే అగ్నిప్రమాదం చోటు చేసుకుందని తమ పరిశీలనలో తేలిందని డీఎస్పీ కె.నర్సింహారెడ్డి వెల్లడించారు. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదని స్పష్టం చేశారు. శనివారం పోలీసుస్టేషన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శుక్రవారం అర్ధరాత్రి 1.30 గంటల వరకు ఎస్సై ఆధ్వర్యంలో బేలలో అంతర్రాష్ట్ర రహదారి గుండా పెట్రోలింగ్ కొనసాగిందని, ఆ తర్వాత గుర్కా గస్తీ నిర్వహిస్తుండగా దుకాణం నుంచి పొగలు రావడంతో ఆయన ఎస్సై సమాచారం ఇచ్చారని తెలిపారు. అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించి మంటలను ఆర్పివేయడం జరిగిందన్నారు. ప్రమాదం పై ఎలాంటి సందేహం లేదన్నారు. ఆ ప్రాంతంలోని సీసీ పుటేజ్‌లను సైతం పరిశీలించామని, ఆ సమయంలో ఎలాంటి జనసంచారం లేదన్నారు. విద్యుదాఘాతంతో దుకాణంలోని వస్తుసామగ్రి కాలిబూడిదైందన్నారు. దుకాణంలో ఉన్న రూ.9.50 లక్షల విలువైన సామగ్రి అగ్ని ప్రమాదంలో కాలిపోయిందని బాధితుడు భరత్ తమకు ఫిర్యాదు ఇచ్చారని తెలిపారు. ఈ మేరకు కేసునమోదు చేశామన్నారు. జనవరి 10 నుంచి ప్రారంభం కానున్న సదల్‌పూర్ జాతరను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. పోలీసుశాఖ తరపున భక్తులకు ఇబ్బంది రాకుండా అన్నివిధాలుగా సహకరిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో సీఐ శ్రీనివాస్, ఎస్సై కోల నరేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఇచ్చోడ, న్యూస్‌టుడే: ఇచ్చోడ మండలంలోని గాంధీనగర్ వద్ద జాతీయ రహదారి మూలమలుపు వద్ద గుర్తు తెలియని వ్యక్తిని శనివారం ఉదయం గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. ఎస్సై డి.మోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. 42 ఏళ్ల వయస్సు గల వ్యక్తి శరీరం, ముఖం గుర్తుపట్టలేని స్థితిలో శరీరభాగాలు ప్రమాదంలో నుజ్జునుజ్జయ్యాయి. దీంతో సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

బంబారలో అగ్ని ప్రమాదం

పశువుల పాక దగ్ధం ✷ రూ.3.5 లక్షల ఆస్తి నష్టం



అగ్ని ప్రమాదంలో కాలిపోయిన పశువుల పాక

వాంకిడి: మండలంలోని బంబారలో శుక్రవారం రాత్రి విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో గ్రామానికి చెందిన హివిరె ఫకీరాకు చెందిన పశువుల పాక దగ్ధం అయ్యింది. ఆ సమయంలో ఫకీరా తల్లి పిస్సుబాయి పాకలో నిద్రిస్తోంది. మంటలు చెలరేగడంతో కుటుంబ సభ్యులు అప్రమత్తమై పిస్సుబాయిని బయటకు తీసుకురావటంతో ప్రమాదం తప్పింది. పాకలో ఉన్న ఒక ఆవు, రెండు మేకలు బయటికి వెళ్లలేక కాలిపోయాయి. పాకలో భద్రపరిచిన వ్యవసాయ సామగ్రి ఎడ్ల బండి, విద్యుత్తు మోటారు, వాషింగ్ మిషన్, పశువుల మేత, పూర్తిగా కాలిపోయింది. చుట్టు పక్కల వారు అప్రమత్తమై మంటలు ఆర్పారు. ప్రమాద ధాటికి పాక పక్కనే నిలిపి ఉన్న గ్రామానికి చెందిన సురేష్‌కారు పాక్షికంగా దెబ్బతింది. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక యంత్రానికి సమాచారం అందించినా సకాలంలో రాకపోవటంతో పాక పూర్తిగా కాలిపోయింది. సంఘటన స్థలాన్ని శనివారం తహసీల్దార్ మల్లికార్జున్, ఎమ్మార్ఐ దౌలత్‌రావు సందర్శించారు. ఆస్తి నష్టం అంచనాలు వేశారు. బాధితుడు ఫకీరా తెలిపిన వివరాల ప్రకారం రూ.3.5 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని అధికారులు పేర్కొన్నారు.

ప్రమాదవశాత్తు వాహనం దగ్ధం



ప్రమాదవశాత్తు కాలిపోయిన వాహనం

కడెం, న్యూస్‌టుడే: మండలంలోని కొండుకూరుకు చెందిన పొద్దుటూరి సంపత్‌రెడ్డికి చెందిన టాటా మాక్సిమో వాహనం శుక్రవారం అర్ధరాత్రి దాటాక ప్రమాదవశాత్తు కాలిపోయింది. ఇంటి వద్ద నిలిపి ఉంచిన వాహనంలో మంటలు లేచి కాలిపోయిందని మంటలు ఆర్పేలోగా లోపలిభాగం పూర్తిగా కాలిపోయిందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రూ.లక్షన్నర వరకు నష్టం వాటిల్లిందని, ప్రమాదవశాత్తు కాలిపోయినట్లుగా భావిస్తున్నట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై జన్నారపు నారాయణ తెలిపారు.



పట్టుకున్న కలప బండివద్ద ఎఫ్‌ఆర్వో, సిబ్బంది

అక్రమంగా కలప తరలిస్తున్న బండి పట్టివేత

కడెం, న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మీపూర్ సమీపం నుంచి అక్రమంగా ఎడ్ల బండిలో కలపదుంగలను తరలిస్తుండగా బండిని, కలపను శుక్రవారం రాత్రి స్వాధీనం చేసుకున్నట్లు ఎఫ్‌ఆర్వో రమేష్ రాథోడ్ తెలిపారు. ఎడ్లు, బండితో సహా కలపదుంగలను అటవీక్షేత్ర కార్యాలయానికి తరలించినట్లు ఎఫ్‌ఆర్వో తెలిపారు. కలపను తరలిస్తున్న వేల్పుల రాజన్నపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. కలప విలువ రూ.25,960ఉందని తెలిపారు. బండిని పట్టుకునేందుకు తనతోపాటు ఎఫ్ఎస్ఓ కింగ్‌ఫిషర్, స్ట్రైకింగ్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

డిజిధాన్ రాష్ట్రస్థాయి పురస్కారాలు

ఇచ్చోడ: మండలంలో నగదు రహిత విధానంలో ముందంజలో ఉన్న ముక్రా(కె) గ్రామం, ఇచ్చోడ డిజిటల్ ఉపాధ్యాయుడికి 100కె డిజిధాన్ రాష్ట్రస్థాయి పురస్కారాలను శనివారం అందజేశారు. హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన 100కె డిజిధాన్ పురస్కారాల కార్యక్రమానికి మీసేవా కమిషనర్ వెంకటేశ్వర్‌రావ్ ఐఆర్ఎస్, టీఎస్ ఐటీ ఛైర్మన్ ప్రకాష్, తెలంగాణ సమాచార సాంకేతిక సంఘం అధ్యక్షుడు సందీప్, సీఎస్సీ రాష్ట్ర ప్రతినిధి రాజకిశోర్ హాజరయ్యారు. వీరి చేతుల మీదుగా ముక్రా(కె) గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గాడ్గె సుభాష్ డిజిధాన్ పురస్కారం అందుకున్నారు. ఈయన టీవ్యాలెట్‌తో నగదు రహిత లావాదేవీలు విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు సన్మానించి పురస్కారం అందజేశారు. డిజిటల్ అక్షరాస్యతలో ఆదిలాబాద్ రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలువగా ఇచ్చోడ డిజిటల్ ఉపాధ్యాయుడు ప్రశాంత్ కొండా 8000లకు పైగా డిజిటల్ అక్షరాస్యులను నమోదు చేశారు. దీంతో ఆయన 100కె డిజిధాన్ పురస్కారం అందుకున్నారు. డిజిటల్ అక్షరాస్యతను ప్రోత్సహించడం, అవగాహన కల్పించి నమోదు చేయడంతో పాటు నగదు రహిత లావాదేవీలను జరిపే గ్రామాలు, ఉమ్మడి సేవా కేంద్రాలను ప్రోత్సహించేందుకు 100కె డిజిధాన్ పురస్కారాలను తెలంగాణ ప్రభుత్వం, ఐటీశాఖ తరపున అందజేస్తారు. ఈ సందర్భంగా ముక్రా(కె), ఇచ్చోడ వారికి రాష్ట్రస్థాయి డిజిధాన్ పురస్కారాలు రావడంతో స్థానికులు వారిని అభినందించారు.



సుభాష్‌కు పురస్కారం అందజేస్తున్న మీసేవా కమిషనర్ వెంకటేశ్వర్‌రావ్ తదితరులు



ప్రశాంత్‌కొండాకు డిజిధాన్ పురస్కారం అందజేస్తున్న మీసేవా కమిషనర్ వెంకటేశ్వర్‌రావ్


పాలనాధికారికి సన్మానం



పాలనాధికారి ప్రశాంతికి పుష్పగుచ్ఛం అందజేస్తున ట్రాస్మా సభ్యులు

నిర్మల్, న్యూస్‌టుడే: ట్రాస్మా ఆధ్వర్యంలో శనివారం జిల్లా పాలనాధికారిగా బాధ్యతలు చేపట్టిన పాలనాధికారి ప్రశాంతిని సన్మానించారు. ఇందులో సంఘ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, నిర్మల్ అధ్యక్షుడు చంద్రగౌడ్, గౌరవ అధ్యక్షుడు ఆడెపు సుధాకర్, సురేశ్, ఖాలిక్, మొయినొద్దీన్, మురాద్‌అలీ, వినోద్, తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ ఆధ్వర్యంలో పాలనాధికారి ప్రశాంతిని సన్మానించారు. ఇందులో సంఘ అధ్యక్షుడు డాక్టర్ జనార్దన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.సి.లింగన్న, సభ్యులు పాల్గొన్నారు.

10 లక్ష్యంగా...



❖ సూపర్- 26 బృందం

❖ ప్రతి కస్తూర్బా నుంచి ఇద్దరేసి విద్యార్థినుల ఎంపిక

నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తామేమీ తక్కువ కాదని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తామూ మార్కులు సాధించగలమని నిరూపించేందుకు, ఉత్తమ ఫలితాలను సాధించాలన్న ప్రధాన లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లోని విద్యార్థినుల్లో ఉత్తమ ప్రతిభ కలిగిన వారిని ఒక బృందంగా ఏర్పాటు చేసి అత్యుత్తమైన మార్కులు పొందేలా ప్రయోగాత్మకంగా చేపట్టిన కార్యక్రమంపై ప్రత్యేక కథనం.

జిల్లాలో ఇదీ పరిస్థితి...

2004-05లో అప్పటి ప్రభుత్వం అనాధ, తల్లి, తండ్రి లేనివారు, డ్రాప్‌అవుట్స్, అసలే పాఠశాలలకు వెళ్లని, ఆర్థికంగా వెనుకబడి చదువులకు దూరమైన విద్యార్థినులకు వసతితో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను ఏర్పాటు చేసింది. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు నిర్వహించే ఈ విద్యాలయాల్లో ఒక్కో తరగతి గదిలో 40 మంది విద్యార్థినులు ఉంటారు. జిల్లాలో పాత మండలాల్లోని 13 చోట్ల తెలుగు మాధ్యమంలో విద్యాబోధన అందుతోంది. ఈ విద్యాసంవత్సరం నుంచి ఆంగ్ల మాధ్యమ బోధనతో జిల్లాలోని ఆరు, ఏడు తరగతులతో పెంబి, దస్తూరాబాద్, నర్సాపూర్(జి), కొండాపూర్, సోన్‌లలో ప్రారంభించారు. 2016-17 విద్యాసంవత్సరం పదోతరగతి ఫలితాల్లో 98 శాతం ఉత్తీర్ణతను సాధించారు. మొత్తం 459 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా 450 మంది ఉత్తీర్ణులయ్యారు. వీటిలో భైంసా తెలుగు, ఉర్దూ మాధ్యమం, లోకేశ్వరం, సారంగాపూర్, లక్ష్మణచాంద, మామడ, తానూర్, ఖానాపూర్, దిలావర్‌పూర్, ముథోల్ విద్యాలయాలు శతశాతం సాధించాయి. అలాగే భైంసా, మామడ, దిలావర్‌పూర్ విద్యాలయాల్లో 9.5 జీపీఏ సాధించారు.



బృంద చర్చలో విద్యార్థినులు

ప్రయోగాత్మకంగా...

పదో తరగతి ఫలితాల్లో 10 గ్రేడింగ్ పాయింట్లను సాధించాలన్న ప్రధాన లక్ష్యంతో రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా జిల్లా విద్యాశాఖ ప్రత్యేక కార్యక్రమానికి ప్రయోగాత్మకంగా శ్రీకారం చుట్టింది. జిల్లాలోని ప్రస్తుతం కస్తూర్బాల్లో పదో తరగతిలో 454 మంది విద్యార్థినులు ఉన్నారు. వీరికి ఈ నెల 20న ఆయా విద్యాలయాల్లో పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఒక్కో విద్యాలయం నుంచి ఇద్దరేసి విద్యార్థినుల చొప్పున ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని ఎంపిక చేశారు. జిల్లాలోని 13 కేజీబీవీలకు చెందిన విద్యార్థినులు మొత్తం 26 మందిని ఎంపిక చేసి సూపర్ 26 బృందంగా ఏర్పాటు చేసి నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేక ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు.

నిష్ణాతులైన ఉపాధ్యాయులచే...

ఎంపిక చేసిన 26 మంది విద్యార్థినులకు ఆయా సబ్జెక్టులలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు, డీఆర్పీలు, ఎస్‌ఓలు, సీఆర్‌టీలతో నిత్యం విద్యాబోధన చేయనున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వారికి ఆయా విషయాలపై బోధన చేపట్టి సాయంత్రం ఒక సబ్జెక్టుపై పరీక్ష నిర్వహిస్తారు. అనంతరం వారు రాసిన జవాబు పత్రాలను ఆయా కేజీబీవీలకు పంపించి అక్కడ సీఆర్‌టీలతో వాటిని మూల్యాంకనం చేయిస్తారు.



నిర్మల్ కేజీబీవీ

మూల్యాంకనం చేసిన జవాబు పత్రాలపై విద్యార్థినులకు బృంద చర్చలు నిర్వహించడం, వారు తీసుకోవాల్సిన మెళుకువలు, తదితర వాటిపై సూచనలు, సలహాలు అందజేస్తారు. ఈ కార్యక్రమాన్ని 60 రోజుల పాటు అంటే మార్చి 5 వరకు నిర్వహించేలా జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. పదో తరగతి పరీక్షలు మార్చి 19న ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్ష పత్రం ఎలా వచ్చిన వాటిని సులువుగా రాయడంతో పాటు 10 గ్రేడింగ్ పాయింట్లు సాధించేలా విద్యార్థినులను తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కేవలం ఆయా సబ్జెక్టులపైనే కాకుండా మానసిక నిపుణులతో తరగతులను నిర్వహించి వారిలోని పరీక్షల భయాన్ని దూరం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. అంతేకాకుండా నిష్ణాతులైన ఉపాధ్యాయులు, కేజీబీవీ ఎస్‌ఓలు, సీఆర్‌టీలు, విద్యార్థినులతో ప్రత్యేక మెటీరియల్‌ను సైతం తయారు చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో అసిస్టెంట్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్‌తో నిర్వహించిన కేజీబీవీ రాష్ట్రస్థాయి సమీక్షలో చేపట్టిన కార్యక్రమంపై జిల్లా విద్యాశాఖ వారు చర్చించారు. మొత్తానికి పదిలో రాష్ట్రంలోనే కేజీబీవీల ప్రత్యేకతను చాటేలా జిల్లా విద్యాశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది.



విద్యార్థినులకు బోధన చేస్తున్న సీఆర్‌టీలు

10 గ్రేడింగ్ పాయింట్లు సాధిస్తాం



ఎన్.స్వాతి, పదోతరగతి విద్యార్థిని, కేజీబీవీ, నిర్మల్

పదో తరగతి ఫలితాలు అంటేనే ప్రయివేటు వారివేనని, కేజీబీవీల్లో చదివే విద్యార్థినులు ఏమి సాధిస్తారని అనుకుంటారు, కానీ అలాంటి అపోహలను దూరం చేయాలన్న ఉద్దేశంతో అధికారులు చేపట్టిన ఈ కార్యక్రమం చాలా బాగుంది. 10 గ్రేడింగ్ పాయింట్లు సాధించి ప్రయివేటుకు దీటుగా నిలుస్తాం.

పరీక్ష పత్రం ఎలా వచ్చినా ఎదుర్కొంటాం



గంగామణి, పదోతరగతి విద్యార్థిని, కేజీబీవీ, భైంసా

పరీక్ష పత్రం ఎలా వచ్చిన దానిని ఎదుర్కొని ఉత్తమ గ్రేడింగ్ సాధించేలా నిష్ణాతులైన ఉపాధ్యాయులతో మాకు బోధన చేపట్టడం చాలా బాగుంది. ఒక్కో రోజు ఒక సబ్జెక్టుపై బోధన చేపడుతున్నారు. రెండు నెలల పాటు నిర్వహించే ఈ తరగతులను సద్వినియోగం చేసుకొని మేము 10 గ్రేడింగ్ పాయింట్లు సాధించేలా ముందుకు సాగుతున్నాం. అలాగే అందరూ మొదటి ర్యాంకు వారే కావడంతో మాకు విషయాలపై మరింత పట్టు సాధించేలా ఈ కార్యక్రమం దోహదపడుతోంది.

ఉత్తమ గ్రేడింగ్ సాధించాలన్న లక్ష్యంతో...



సలోమి కరుణ, సెక్టోరల్ అధికారిణి, నిర్మల్

10 గ్రేడింగ్ పాయింట్లు సాధించాలన్న లక్ష్యంతో మేము జిల్లాలోని కేజీబీవీల్లో నుంచి ఇద్దరేసి విద్యార్థినుల చొప్పున మొత్తం 26 మందిని ఎంపిక చేసి సూపర్ 26 బృందంగా వారిని ఏర్పాటు చేశాం. వీరికి నిత్యం ఆయా సబ్జెక్టులపై ఉత్తమమైన బోధనను అందించి వారిని పరీక్షలకు అన్ని విధాల సిద్ధం చేసేలా చర్యలు తీసుకున్నాం. 60 రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నాం. రాష్ట్రంలోనే మొదటి సారిగా జిల్లాలో శ్రీకారం చుట్టాం.

కష్టపడి చదివితే మంచి మార్కులు

జిల్లా విద్యాధికారి టామ్నె ప్రణీత

దిలావర్‌పూర్, న్యూస్‌టుడే: విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని జిల్లా విద్యాధికారి టామ్నె ప్రణీత అన్నారు. శనివారం దిలావర్‌పూర్‌లోని కస్తూర్బా విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వార్షిక పరీక్షల కోసం ఎలా సిద్ధం అవుతున్నారు. ఎలాంటి ప్రణాళికలు రూపొందించారు అంటూ విద్యార్థినులను అడుగుతూనే సంబంధిత ఉపాధ్యాయులను పిలిచి ఆరా తీశారు. మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేకాధికారి అపర్ణ, ఉపాధ్యాయులు ఉర్మిళ తదితరులు ఉన్నారు.



దిలావర్‌పూర్ కస్తూర్బా విద్యాలయంలో మాట్లాడుతున్న డీఈఓ ప్రణీత

నిర్మల్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుందాం

మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: పాలకులు, అధికారులంతా కలిసికట్టుగా పని చేస్తూ అన్నిరంగాల్లో నిర్మల్‌ను అభివృద్ధి చేసుకుందామని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపల్ సమావేశమందిరంలో శనివారం నిర్వహించిన పురపాలక సంఘ సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా పర్యటన చేపట్టనున్నారని పేర్కొన్నారు. నిర్మల్‌లో భూగర్భ మురుగునీటి వ్యవస్థ ఏర్పాటుకై కృషిచేస్తున్నామని, ముఖ్యమంత్రితో శంకుస్థాపన చేయించేలా చూస్తామన్నారు. మిషన్ భగీరథ పథకం కింద పట్టణమంతా మంచినీటి పైప్‌లైన్‌లు, నీటిట్యాంకుల నిర్మాణం చేపడ్తామన్నారు. ఇందుకోసం సుమారు రూ. 42 కోట్ల నిధులు కేటాయించినట్లు చెప్పారు. ఆదివారం ఈ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ అప్పాల గణేశ్‌చక్రవర్తి మాట్లాడుతూ ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద నిర్మల్‌కు రూ. 15 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధంచేసినట్లు పేర్కొన్నారు. రూ.3.88 కోట్ల 14వ ఆర్థికసంఘం నిధులతో సీసీ రహదారులు, మురుగుకాల్వల నిర్మాణం చేపడ్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో పురపాలనాధికారి రవిబాబు, డీఈ సంతోశ్, ఆయా విభాగాల అధికారులు, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.



చైర్మన్, కౌన్సిల్ సభ్యులతో కలిసి సమావేశానికి వస్తున్న మంత్రి ఇంద్రకరణ్

వైభవంగా అయ్యప్ప పడిపూజ

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రియదర్శినినగర్‌లో శనివారం నిర్వహించిన అయ్యప్ప పడిపూజ వైభవంగా జరిగింది. అప్పాల సాయికృష్ణ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలో స్వామివారికి విశేషాలంకరణ చేశారు. పలురకాల అభిషేకాల అనంతరం మెట్లపూజ జరిపారు. స్వామివారి సంకీర్తనలు, భజనపాటలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ అప్పాల గణేశ్‌చక్రవర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎర్రవోతు రాజేందర్, అప్పాల వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు భిక్ష ఏర్పాటుచేశారు.



పడిపూజ నిర్వహిస్తున్న చిన్నారులు, భక్తులు



హారతినిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ గణేశ్

నిరుద్యోగ భృతి కల్పించాలని వినతి

నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే: ఎంతోమంది నిరుద్యోగులు ఉన్నత చదువులు చదివి నేడు ఉపాధి, ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నిరుద్యోగ భృతిని ప్రభుత్వం కల్పించి ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని సంక్షేమ శాఖల జిల్లా జాయింట్ డైరెక్టర్ బాల సురేందర్‌కు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉన్నత విద్యనభ్యసించారని, అయితే వారికి ప్రభుత్వం కల్పిస్తామన్న ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నేడు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నెలకు రూ. మూడువేల నిరుద్యోగ భృతిని కల్పించి ఆదుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల వెంకట్‌వర్మ, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నిర్మల్

లబ్ధిదారులకు చెక్కుల అందజేత

లక్ష్మణచాంద, న్యూస్‌టుడే: ప్రతీ ఇంటిలో మరుగుదొడ్డి నిర్మాణాన్ని చేసుకోవాలని వడ్యాల్ పంచాయతీ కార్యదర్శి గోవర్ధన్ అన్నారు. గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో చెక్కులను అందజేశారు. మరుగుదొడ్డి నిర్మాణానికి ప్రభుత్వం రూ.12వేలు ఇస్తుందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ నరేష్‌రెడ్డి, ఉపాధిహామీ క్షేత్రసహాయకుడు రాము, గ్రామస్థుల, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



కాలసూచీలను ఆవిష్కరిస్తున్న జిల్లా విద్యాధికారి ప్రణీత, తపస్ నాయకులు



తాము తయారుచేసిన గ్రీటింగ్‌కార్డులతో విద్యార్థులు



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

తపస్ కాలసూచీల ఆవిష్కరణ

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో రూపొందించిన 2018 సంవత్సర కాలసూచీలను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాధికారిణి ప్రణీత శనివారం ఆవిష్కరించారు. జాతీయ నాయకుల చిత్రపటాలతో, స్ఫూర్తివంతమైన జీవిత చరిత్రను పునఃస్మరింపజేసేలా కాలసూచీలను రూపొందించారని పేర్కొన్నారు. ఇందులో సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శశిరాజ్, రాజేశ్వర్, నాయకులు బొద్దుల అశోక్, రాంనరేశ్, ముత్యం, అజయ్, రాజేశ్వర్; వాసుదేవరెడ్డి, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో కొత్త సంవత్సర వేడుకలు

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని వశిష్ఠ ఉన్నత పాఠశాలలో కొత్త సంవత్సర వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వృథా కాగితాలతో తాము తయారుచేసిన గ్రీటింగ్‌కార్డులను ప్రదర్శించారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఇందులో పాఠశాల నిర్వాహకుడు శరత్‌గౌడ్, ప్రధానోపాధ్యాయుడు భూషణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రిన్స్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కేక్ కోసి పంచిపెట్టారు. విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. వైద్యులు సంతోశ్‌రాజ్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మురాద్ అలీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నర్సాపూర్(జి) తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న భాజపా నాయకులు

ప్రభుత్వ భూములను సంరక్షించాలని వినతి

నర్సాపూర్(జి),(దిలావర్‌పూర్), న్యూస్‌టుడే: అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను సంరక్షించాలని భజరంగ్‌దళ్ మండల అధ్యక్షుడు దర్శనం రాజు డిమాండ్ చేశారు. శనివారం నర్సాపూర్(జి) తహసీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ సూపరింటెండెంట్ వజ్రపాల్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. ఆయన వెంట విశ్వ హిందూ పరిషత్ జిల్లా న్యాయ సలహా ప్రముఖ్ షేర్ నరేందర్, భాజపా జిల్లా కార్యదర్శి బర్కుంట నరేందర్, అశోక్ పాల్గొన్నారు.



వసతి గృహంలో విద్యార్థులతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యురాలు

పట్టిక ప్రకారం భోజనం పెట్టాలి

లక్ష్మణచాంద, న్యూస్‌టుడే: వసతి గృహాల్లోని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని పెట్టాలని జెడ్పీటీసీ సభ్యురాలు అడ్వాల పద్మ అన్నారు. మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, ఆహార పట్టిక చూశారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చలికాలంలో దుప్పట్లు, వసతులపై ఆరా తీశారు. టమోటాలు సరిగా లేకపోవటంతో తాజా కూరగాయాలను ఎప్పటికప్పుడు తెప్పించి వండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ప్రభాకర్, గంగయ్య, తెరాస జిల్లా కార్యదర్శి అడ్వాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

జీవనాధారాన్ని దెబ్బతీయొద్దంటూ వినతి

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: మేమంతా పందుల పెంపకం చేపట్టి వాటిని విక్రయిస్తూ జీవనోపాధిని పొందుతున్నాం. సుమారు 50 కుటుంబాలు పందుల పెంపకాన్నే తమ జీవనాధారంగా చేసుకున్నాయి. అయితే అధికారులు ఈ పందులను నియంత్రించే కారణంతో వాటిని సంహరిస్తున్నారు. దీనివల్ల మా ఉపాధి మొత్తం దెబ్బతింటుంది. అధికారులు మాకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలి. లేనిపక్షంలో పందులను చంపే ప్రక్రియను విరమించాలని కోరుతూ పట్టణ శివారులో నివాసముంటున్న సీసకమ్మరులు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట శనివారం ఆందోళనకు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో అక్కడినుంచి నేరుగా పాలనాప్రాంగణానికి చేరుకొని జిల్లా పాలనాధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఇందులో సేవాసింగ్, ప్రతాప్, భగత్‌సింగ్, రాంచందర్, బీప్‌సింగ్, దాదాసింగ్ తదితరులు పాల్గొన్నారు.



పాలనాధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం



మిఠాయిలు పంచుకుంటున్న దృశ్యం

దివ్యాంగుల సంబరాలు

నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని, ఆయన చేసిన ప్రకటన ఆనందదాయకమని దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు పేర్కొన్నారు. నిర్మల్ పట్టణంలోని గుల్జార్ మార్కెట్‌లో దివ్యాంగులు శనివారం మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాహ ప్రోత్సాహకంగా దివ్యాంగులకు రూ.లక్షకు పెంచుతూ తీసుకున్న నిర్ణయం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెరాస మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కలీం అహ్మద్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు బహద్దూర్, నాయకులు నసీర్‌అహ్మద్‌ఖాన్, మహ్మద్‌కషిఫ్, ఎండీ షాకీర్, అమెర్ ఖాన్, సోహెల్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

పట్టణం మధ్యలోనే సమీకృత కార్యాలయాలను నిర్మించాలి

లక్ష్మణచాంద, న్యూస్‌టుడే: ప్రభుత్వ సమీకృత కార్యాలయాలను నగరం నడిబొడ్డునే నిర్మించాలని భాజపా తెలంగాణ విమోచన దినోత్సవ జిల్లా కమిటీ అధ్యక్షుడు డా.మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ సమీకృత కార్యాలయాలను నగరం నడిబొడ్డునే నిర్మించాలనే భాజపా మలిదశ పోరుబాట కార్యక్రమంలో భాగంగా మండలం కేంద్రంతో పాటు, పార్‌పెల్లి, చింతల్‌చాంద గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో తయారు చేసిన కరపత్రాలను ప్రజలకు పంచారు. ప్రభుత్వ స్థలాలు అందుబాటులో ఉన్నా, తెరాస నాయకులు తమ స్వంత ప్రయోజనాల కోసం పట్టణం చివర నిర్మాణం చేపడ్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భాజపా పార్టీ మండలాధ్యక్షుడు నారాయణ, బీజేవైఎం మండలాధ్యక్షుడు రవికుమార్, జిల్లా నాయకులు శ్రవణ్‌రెడ్డి, అర్జున్‌కుమార్, రంజిత్, రఘు, సాగర్, హరిబాబు, నితిన్ పాల్గొన్నారు.



లక్ష్మణచాందలో భాజపా కరపత్రాలను పంచుతున్న భాజపా నాయకులు మల్లికార్జున్‌రెడ్డి



సమాచార పంపిణీపై ప్రత్యక్షంగా అవగాహన కల్పిస్తున్న పోలీసు ఉద్యోగి

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఎస్‌పీసీ కేడెట్లు

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక జుమ్మెరాత్‌పేట్, ఈద్‌గాం ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఎస్‌పీసీ (స్టూడెంట్ పోలీస్ కేడెట్) కేడెట్లు పట్టణ పోలీస్‌స్టేషన్‌ను శనివారం సందర్శించారు. సీఐ జాన్ దివాకర్ పోలీస్‌స్టేషన్ పనితీరును వివరించారు. సీసీ కెమెరాల ఉపయోగం, వైర్‌లెస్ సెట్‌లో మాట్లాడటం, సమాచారం పంపిణీ చేసుకోవడం, లాకప్‌గది, కేసులు నమోదు చేసే విధానం, అంతర్జాలంలో వివరాలను నమోదుచేయడం తదితర అంశాలను పత్యక్షంగా పరిశీలించారు. వాటి పనితీరును గమనించారు. విశ్రాంతిగది, సెంట్రీ విధులు నిర్వహించే గదులు, వాటి నిర్వహణను చూశారు. పోలీసుల బాధ్యతలు, విధులను అడిగి తెలుసుకున్నారు. ఇందులో కమ్యూనిటీ పోలీసు అధికారులు సి.హెచ్.వాసుదేవరావు, డి.లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, వినోద్, పోలీస్ శిక్షకులు రమేశ్, భరత్ పాల్గొన్నారు.




చెత్త ఊడుస్తున్న విద్యార్థినులు

చెత్త ఊడ్చారు.. కలుపు తీశారు

సారంగాపూర్, న్యూస్‌టుడే: మండలంలోని అడెల్లి మహాపోచమ్మ ఆలయం వద్ద శనివారం జూనియర్ కళాశాల విద్యార్థులు స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరంలో భాగంగా 3వ రోజు ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. చెత్తను ఊడ్చి కుప్పలుగా చేసి దహనం చేశారు. ఆలయ ఆవరణలో నాటిన మొక్కల వద్ద కలుపు మొక్కలను తీసివేశారు. ఆలయానికి వచ్చే ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ షేక్ చాంద్, కార్యక్రమణధికారి డి.శ్రీనివాస్, అధ్యాయపకులు, ఆలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలసదనానికి ఫ్యాన్లు అందజేత

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: లక్ష్మణచాంద మండలం ధర్మారం గ్రామానికి చెందిన అయిండ్ల ప్రణయ, మహేందర్ దంపతులు వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని బాలసదనానికి రెండు సీలింగ్ ఫ్యాన్లను బహుమతిగా అందజేశారు. అనంతరం పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిగులపు సంజీవ్, ఆకుల ప్రతిన్, వినయ్, ప్రసాద్, గంగారెడ్డిలు పాల్గొన్నారు.



ఫ్యాన్లు అందజేస్తున్న దృశ్యం

నిర్మల్

విధులు, బాధ్యతలపై అవగాహన

దిలావర్‌పూర్, న్యూస్‌టుడే: పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు తమ విధులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవాలని మండల విద్యాధికారి కస్తూరి శంకర్ తెలిపారు. దిలావర్‌పూర్ ఉన్నత పాఠశాలలో శనివారం యాజమాన్య కమిటీ సమావేశం నిర్వహించారు. విద్యాహక్కు చట్టం, విద్యార్థుల గైర్హాజరు శాతాన్ని తగ్గించడంపై పోషకులు దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్పీ వినోద్ రాజ్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణగౌడ్, ఉపాధ్యాయులు, ఎస్సెమ్సీ సభ్యులు పాల్గొన్నారు.

2న గండిరామన్నలో సామూహిక సత్యనారాయణ వ్రతం

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: పుష్యమాస పౌర్ణమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని గండిరామన్న దత్తసాయి ఆలయంలో మంగళవారం ఉదయం 8 గంటలకు సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించనున్నట్లు సాయిదీక్ష సేవాసమితి ట్రస్ట్ సభ్యులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఉపాధ్యాయ వృత్తికి ఉత్తమమైన స్థానం

ఎమ్మెల్యే బాపురావు

సారంగాపూర్, న్యూస్‌టుడే: అన్నింటికన్నా ఉపాధ్యాయ వృత్తికి సమాజంలో ఉత్తమమైన స్థానం ఉందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. మండలంలోని స్వర్ణ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎర్రం చంద్రశేఖర్‌రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు బంగారు బాటను చూపించేది, దేశానికి మార్గ నిర్దేశం చేసేది ఉపాధ్యాయులేనన్నారు. ఇంతటి గొప్ప స్థానం దక్కడం ఉపాధ్యాయుల అదృష్టమన్నారు. చంద్రశేఖర్‌రెడ్డి ఆశ్రమ పాఠశాలల అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. చంద్రశేఖర్‌రెడ్డి దంపతులు, ఇదే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు ఎస్‌డి. ఆసీఫ్ఆలీ దంపతులను ఆయన శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. డీటీడీవో జనార్దన్, నోడల్ అధికారి తొటిశెట్టి పరమేశ్వర్, బోథ్ ఏటీడీవో అత్రం భాస్కర్, ఎంఈవో ఎస్సై ఎం. రవీందర్, మధుసూదన్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చంద్రశేఖర్ దంపతులకు జ్ఞాపికను అందజేస్తున్న ఎమ్మెల్యే బాపురావు

ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలి

మామడ, న్యూస్‌టుడే: ప్రస్తుత పరిస్థితుల్లో ఖాతాదారులందరూ ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని కొరటికల్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజరు వినోద్ అన్నారు. డిజిటల్ సేవలపై అందరికీ అవగాహన ఉండాలన్నారు. గ్రామంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత సదస్సులో ఆయన మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామస్థులకు బ్యాంకు లావాదేవీలు, డిజిటల్ విధానంపై అవగాహన కల్పించారు. ప్రధాన మంత్రి బీమా యోజన పథకాల గురించి, రుణాలు సకాలంలో చెల్లిస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సమావేశంలో బ్యాంకు నగదు అధికారి సాయిప్రకాష్, ఏపీఎం అరుణ, గ్రామస్థులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

ఆర్థిక లావాదేవీలపై అవగాహన పెంచుకోవాలి

నర్సాపూర్(జి), (దిలావర్‌పూర్): బ్యాంకు వినియోగదారులు ఆర్థిక లావాదేవిలపై తప్పనిసరిగా అవగాహన పెంచుకోవాలని గొల్లమాడ తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ రాజశేఖర్ పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్(జి) మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. బ్యాంకుల నుంచి వినియోగదారులకు అందే సేవలను వివరించారు. నగదు గణాంకాధికారి నవీన్, అనిల్, నాయకులు మాటేగాం వినోద్ రెడ్డి, పోతారెడ్డి, తోట గణేష్, ఈర్ల పోశెట్టి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్లిలో 424 పశువులకు టీకాలు

నర్సాపూర్(జి) (దిలావర్‌పూర్), న్యూస్‌టుడే: నర్సాపూర్(జి) మండలంలోని అర్లి గ్రామంలో శనివారం 424 పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి గోవర్ధన్, సిబ్బంది సాగర్, రమేష్, సురేష్, ప్రవీణ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

EENADU CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING, FLOORINGS, YOGA & MEDITATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURIERS, DRIVING SCHOOLS, TAILORING, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESSCELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS

AGRIBUSINESS

సిరులు కురిపించే శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలను మీ పిల్లలకు ఆస్తిగా ఇవ్వండి. అన్ని రకాల శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలు అతి తక్కువ ధరకే లభించును. ✆ 9177773683

AUTOMOTIVE

VEHICLES FOR SALE

2017 NEW **ASHOK** Leyland 51 Seaters 15,25,000/-. 2011 Leyland 210 Wheel Base 51 Seater 7,95,000/-. 2012 Swaraj Mazda 32 Seaters 6,95,000/-. Finance 75% available. ✆ 95333 31111.

Doctors Vehicle, Sincle Hand driving, good condition, 2011 Model Nissan Micra Diesel. Contact: 62815 26093.

BUSINESS SERVICES

BUSINESS OFFER

NOVOPAY - RBL BANK ఆధార్ ఆధారంగా అన్ని బ్యాంకుల నుండి మనీ విత్‌డ్రా, డిపాజిట్ & ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు. జిల్లాలోని అన్ని మండలాలు & గ్రామాల వారిగా కస్టమర్ సర్వీస్ పాయింట్స్ ఇవ్వబడును. ✆: 9618725273, 9052252232.

మన జిల్లాల్లో అన్ని మండలాలలో GST సెంటర్‌లలో ఏర్పాటుకు మరియు జాబ్ కొరకు సం॥ ఇన్ఫోటెక్ కంప్యూటర్స్. 9502856188, 9603767000.

LED Lights తయారుచేస్తూ రోజూ అధిక ఆదాయం సంపాదించండి. రా మెటీరియల్ ఫ్రీ. బైబ్యాక్ అగ్రి 2yrs. No Processing Fee ✆ 7840075254/ 7210864919

రూ. 6000/- లతో టూర్ బుక్ చేసుకుని పార్ట్/ఫుల్ టైంగా 2 బుకింగ్ చేయడంద్వారా ఆదాయాన్ని, బహుమతులను, సాలరీని &ఉచిత విమాన టికెట్లను పొందండి. 99897 66040

FOR SALE

Medical Equipment for sale 1) IVF Equipment Complete, 2) 6.5 A.C. Unit, 3) 50 MA X-Ray Plant with table & all Accessories for sale. As an Where in Karimnagar. Cell: 94400 62272, 94400 77955.

EDUCATION

DISTANCE EDUCATION

Guidence for 10th, 12th, Degree, PG, MBA, MCA, B.Ed, D.Ed, B.Tech, ITI, LLB, M.Ph, PHD St. Aloysius March Exams ✆ 9160081597/ 7093266087

HEALTH CARE

NUERO

మేడ న్యూరో కేర్ మంచిర్యాల నందు ప్రతి ఆదివారం న్యూరో ఫిజీషియన్ డా॥ శరవణ్ కుమార్ దేవులపల్లి MD, DM (న్యూరో USA) గారు అందుబాటులో కలరు. తీవ్రమైన తలనొప్పి, వెన్నునొప్పి, మెడనొప్పి, శరీరంలో ఒక ప్రక్కకు లాగడం నరములకు సంబంధించిన అన్ని వ్యాధుల చికిత్స కొరకై సంప్ర: 73309 93507, 94946 16108.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

కాలసర్ప, కుజ, ఇతర గ్రహదోషాలు మీ జాతకంలో ఉన్నట్లైతే తెలియజేస్తూ ఉచితంగా గ్రహకుండలి పంపగలను. మీ పేరు, పుట్టిన తేది, సమయము తెలుపగలరు. 92471 31753, 91107 26586. whatsup.

PEOPLE CARE

OLD AGE HOME

మీ ఇంటివద్ద వృద్ధులను చూసుకొనుటకు ఇంటిపని, వంటపని చేయుటకు ఆడవాళ్ళని మగవాళ్ళని 24 గం॥లు సర్వీస్సు ఇవ్వగలము. హైదరాబాద్. ✆ 97043 71576, 72860 26405.

REAL ESTATE

FLAT FOR SALE

నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు గేటెడ్ కమ్యూనిటీలో 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15 లక్షలు, 18 లక్షలు ఎమినిటీస్ + ✆ 81010 10169, 81010 10168.

HOUSE FOR SALE

శామీర్‌పేట దగ్గర HMDA గేటెడ్ కమ్యునిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధరలు 24 లక్షలు & 30 లక్షలు & ఓపెన్ ప్లాట్లు 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. PMAY స్కీం ద్వారా దాదాపు 2 1/2 లక్షల ఋణ మాఫీ ఆఫర్ కలదు. Hyd. అశోక్ 95159 79010.

ఇన్ఫోసిస్, రాంపల్లి, ఘట్‌కేసర్‌లలో అపార్ట్‌మెంట్ ధరకే ఇండిపెండెంట్ ఇళ్లు అమ్మబడును. పరిమిత ఇళ్లు మాత్రమే కలవు. ✆ 9966330993, 9390330993.

LAND FOR SALE

134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH 15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. 94401 83778, 94917 79999.

PLOT FOR SALE

మంచిర్యాల జిల్లా వాసులకు శుభవార్త మంచిర్యాలలోని హనుమాన్ కన్స్‌ల్‌టెన్సి ద్వారా ప్లాట్లు లేదా ఇల్లు కొన్నవారికి వారి డబ్బు వాపస్ 13 నెలల్లో ఇస్తూ ప్లాట్లు విక్రయించబడును. సం॥ 99498 34946.

Siyora వారి LP/HMDA/2016 ప్లాట్స్ 90%లోన్ సౌకర్యం. వరంగల్‌హైవే బీబీనగర్, 100ft రోడ్స్ RRR ప్రక్కన రైల్వే మెడికల్ హబ్ దగ్గర. ✆ 9985929119.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

మంచిర్యాల్ పద్మశాలినగర్ Opp: SR Digital School దగ్గర 2 గుంటలు (47x47) గల open plot అమ్మబడును. నో బ్రోకర్స్. Cont: 99599 74125.

మంచిర్యాల పట్టణంలోని గోపాల్‌వాడకు అతి దగ్గరలో 200 చ॥గ॥ ప్లాట్ అమ్మబడును. (నో బ్రోకర్స్). సెల్: 93936 55316, 73866 70872.

మంచిర్యాల లక్ష్మి టాకీస్ బైపాస్ రోడ్, లక్ష్మినగర్ Road No. 4 ఓపెన్ ప్లాట్ 1016 చ॥ గజాల ప్లాట్ అమ్మబడును. Contact: 98494 82700, 94415 20543.

PROPERTY FOR SALE

మడిగెలు అమ్మబడును

నిర్మల్ పట్టణములోని కంచరోని చెరువు ఎదురుగా రిజిస్ట్రేషన్ ఆఫీస్ ప్రక్కనగల 2 షట్టర్లు (మడిగెలు మరియు సెల్లార్) అమ్మబడును.

Contact: 9848231326 9849319248

JOBS

TCS Training & Placement Program, Eligibility Any Degree/ B.Tech (2014-17) Now in Warangal for Admission Cont: TCS- Ion Centre, GMR & GS Complex, 2nd Floor, Kishanpura, HNK. Cell: 7680949545, 8297112859.

Wanted Teacher to Teach English for 1st to 5th Classes. English Fluency in must. S.G.V School, Chennur. Hostel Facility Available. Cell: 85004 94397.

Required P.R.O.'s for Admissions in D.Ed. (T.T.C) U.M. SLS College of Education, Kurnool. & Sree Sai College of Education, Nandikotkur, Kurnool (Dt.) Contact: 98486 03082.

Wanted : Sales Boys, Girls & Computer Operator for Padmavati Super Market, Dasnapur, Adilabad. Cell : 7013515957, 9848234544.

R9S సెక్యూరిటీ సర్వీసెస్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, హౌజ్ కీపింగ్, ANM, GNM, Lab Technician, CT Scan Technician కావలెను. సెల్: 80194 49991, 99083 01932.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌లో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం.లు, మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95151 19570, 98493 26690.

ప్రముఖ సర్వేసంస్థలో 2 సంవత్సరాల వరకు సామాజిక, రాజకీయ అవగాహన ఉన్న వ్యక్తులు, సంస్థలు కావలెను. Qly: డిగ్రీ & ఎబో సం॥ప్ర॥ 7337409798/ 9640498417

Wanted for Sales Excutive for Parkal masale & Food in Adilabad area Contact: 9154138138, 9011234138.

మంచిర్యాల, కాగజ్‌నగర్ SONALIKA TRACTORS Showroomsలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. Salary+ Incentive+ TA (15,000-20,000) వరకు వస్తుంది. సంప్ర॥ 79979 91406, 79979 91407.

హైదరాబాద్‌లోని ఒక చిన్న కుటుంబానికి ఇంటిలో ఉండి పసిబిడ్డను చూసుకోవటానికి మరియు వంట చేయటానికి ఇద్దరు మహిళలు కావలెను. వయసు 30 సం॥లు, అనుభవం 2-3 సం॥లు, జీతము: 10,000 - 12,000, 9848069663కు కాల్ చేయండి.

మంచిర్యాలలో ప్రకృతి చికిత్సల్లో 3 నెలలు ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగావకాశాలు కల్పించబడును. పదోతరగతి ఆపై చదివిన వారు అర్హులు. సంప్రదించండి: 96522 27079, 90599 87308.

ITI Freshers ఫిట్టర్స్ & ఎలక్ట్రిషియన్స్ అర్జంటుగా కావలెను. జీతం: 10,000 - 15,000/- Contact : 9949987087/ 8466999982

ఆయా, వార్డ్‌బాయ్స్, ANM & GNM లు హైదరాబాద్‌లో గల అభయ ఓల్డేజ్ హోంలో పనిచేయుటకు కావలెను. జీ॥ 8 వేల నుండి. + భోజనం+ వసతి 93917 71029/ 96035 71029

3 స్టార్, 5 స్టార్ హోటల్‌లో క్యాటరింగ్ బాయ్స్ కావలెను. రూమ్, మీల్ ఫ్రీ. జీతం: 14,500/-, వయస్సు: 18-35 సం॥. ✆ 7032144066/ 8501014020

ముసలి బామ్మలకు సేవ చేయుటకు ఆయాలు (స్త్రీలు) కావలెను. జీతం: నెలకు 10,000/- + భోజనం+ వసతి. సాయిబాబా వృద్ధాశ్రమం సికింద్రాబాద్- 09. ✆ 9505512220/ 9247593725

Hyd లో 5 స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. జీతం:12,000. రూం+మీల్స్ ఫ్రీ. డైరెక్ట్‌జాబ్. Age: 18-28. Cont: 9581678034/ 9912074715.

ప్రముఖ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీకి గ్రామాల, మండలాల వారీగా ఏజెంట్స్ కావలెను. అధిక ఆదాయం, మంచి భవిష్యత్తు. R.M.P.'s, నిరుద్యోగులు, గృహిణులు, LIC ఏజెంట్స్, ప్రైవేట్ ఉద్యోగులకు ప్రాధాన్యత. సెల్: 99089 06703.

మంచిర్యాలలోని ప్రముఖ ఫర్నిచర్ షాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, హెల్పర్స్ మరియు ఫిట్టర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ 9515612345.

హైద్రాబాద్ 5స్టార్ హోటల్స్‌లో క్యాటిరింగ్ బాయ్స్ కావలెను జీ: 8000/- 12000/- రూం+ భోజనం+ బస్‌పాస్ ఫ్రీ. Age: 18-25. No Fee. ✆ 7337004199/ 9553205592

KNR, WGL, Hyd. ఏరియాలలో గల ప్రముఖ కంపెనీల యందు పని చేయుటకు బ్రా.మె., RCP, ఆ. స్టాఫ్, S/G, S/W, ITI ట్రేడ్స్. రూం ఫ్రీ. వెంటనే సంప్ర: 95052 89868, 91218 34769.

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకొండి. Ph: 9701763388

MEDICAL

Wanted M.S. Ortho Surgeon and B.Sc GNM or ANM Nurses for 50 Bed Multi Speciality Hospital Accommodation with Attractive Salary. Cont: 91820 95551.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



సేవాభావంతో పనిచేసినప్పుడే గుర్తింపు

★ జిల్లా పాలనాధికారి ప్రశాంతి

నిర్మల్, న్యూస్‌టుడే: సేవా భావంతో పనిచేసినప్పుడు గుర్తింపు లభిస్తుందని జిల్లా పాలనాధికారి ప్రశాంతి అన్నారు. శనివారం స్థానిక పాలనాప్రాంగణంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ధర్మయ్య, ఇన్‌ఛార్జి పరిపాలన అధికారి వినోద్‌కుమార్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఉద్యోగి విరమణ పొందడం సహజమని, సర్వీసులో ఉన్న సమయంలో ఆ ఉద్యోగి చేసిన సేవలు చిర కాలం గుర్తుండిపోతాయని చెప్పారు. ఉద్యోగుల పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేయాలన్నారు. ప్రతిశాఖలో ఉద్యోగ విరమణ పొందే ఉద్యోగులకు సంబంధించి పింఛన్ పేపర్లను ఆర్నెళ్లు ముందుగనే ఏజీ కార్యాలయానికి పంపించాలని సూచించారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన వారిని సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త పాలనాధికారి సీహెచ్. శివలింగయ్య, అసిస్టెంట్ కలెక్టర్ క్రాంతిరెడ్డి, ఆర్డీవోలు ప్రసూనాంబ, రాజు, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



సన్మానిస్తున్న జిల్లా పాలనాధికారి ప్రశాంతి

పాలనాధికారికి వినతి

నిర్మల్ పట్టణం: పార్లమెంటులో బీసీ బిల్లును ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని కోరుతూ బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో జిల్లా పాలనాధికారి ప్రశాంతికి శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రంలో బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటుచేయాలని సూచించారు. జనాభా దామాషా ప్రకారం బీసీల రిజర్వేషన్లను 52 శాతానికి పెంచాలన్నారు. బీసీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న బోధన రుసుములు, ఉపకారవేతనాలు విడుదల చేయాలని కోరారు. కుల వృత్తులను ఆధునీకరించడానికి ప్రత్యేకంగా మిషన్‌లను ఏర్పాటుచేయాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నుల భాస్కర్, జిల్లా అధ్యక్షుడు రామాగౌడ్, నాయకులు అశోక్, బాస భారతి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న బీసీ సంఘు నాయకులు

దేవరకోట ఆలయ హుండీ లెక్కింపు

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాకేంద్రంలోని పురాతన శ్రీ లక్ష్మివేంకటేశ్వరస్వామి దేవస్థానం (దేవరకోట) ఆలయ హుండీని శనివారం లెక్కించారు. ఈనెల 13 నుంచి ఇప్పటివరకు రూ. 1,70,320 ఆదాయం సమకూరింది. దేవాదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రవికిషన్‌గౌడ్, ఆలయ కార్యనిర్వహణాధికారి నారాయణ నేతృత్వంలో చేపట్టిన ఈ లెక్కింపులో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆమెడ కిషన్, ధర్మకర్తలు కోటగిరి శ్రీధర్, రామాంజనేయులు, నాంపెల్లి నర్సయ్య, భక్తులు వెంకటేశ్, రంజిత్, కిషన్, విష్ణుతేజ తదితరులు పాల్గొన్నారు.



హుండీ డబ్బులు లెక్కిస్తున్న దృశ్యం

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే: చదువుతో పాటు ఆయారంగాల్లో కల్పించే అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని ప్రధానోపాధ్యాయుడు కట్కం మహేందర్ పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని కస్బా ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల దిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి పెయింటింగ్ పోటీల్లో పాల్గొని ప్రతిభకనబర్చిన సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ విభాగంలో వనిత, సీనియర్ విభాగంలో వినయ్‌లు రాష్ట్రస్థాయి నుంచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, వీరిరువురు అన్నా చెల్లెళ్లు కావడం అభినందనీయమని పేర్కొన్నారు. గతంలో వినయ్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. పేయింటింగ్ గురువు ఎం. శ్రీనివాసచారి, మనేజర్ ఇర్ఫాన్‌షేక్‌ల ఆధ్వర్యంలో వీరు దిల్లీకి వెళ్లారని వివరించారు. వీరిరువురికి ప్రోత్సాహక బహుమతులు రావడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై. సాయన్న, జుట్టు గజేందర్, రాములు, ఇంతియాజ్, ఉజ్మాజరీన్, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం



పూజలో పాల్గొన్న మహిళలు

వైభవంగా కంకుమార్చన

నిర్మల్, న్యూస్‌టుడే: పట్టణంలోని హరిహరక్షేత్రంలోని సత్యనారాయణస్వామి ఆలయంలో శనివారం సాయంత్రం కుంకుమార్చన వైభవంగా నిర్వహించారు. ఈ సదర్భంగా విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. పూజ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ గురుస్వామి చెన గారెపు చిన్నయ్య, వేణుగోపాల్‌రెడ్డి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికడదాం

బాలల పరిరక్షణ సంస్థ జిల్లా అధికారి సగ్గం రాజు

మంజులాపూర్ (నిర్మల్ గ్రామీణం), న్యూస్‌టుడే: నేటి సమాజంలో బాల్యవివాహాలు జరుగడం చట్ట విరుద్ధమని వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని బాలల పరిరక్షణ జిల్లా అధికారి సగ్గం రాజు పేర్కొన్నారు. శనివారం నిర్మల్ మండలంలోని మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో సేడ్స్ స్వచ్ఛంధ సంస్థ, బాలల పరిరక్షణ సంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్యవివాహాల వల్ల మానసిక, శారీరక, ఎదుగుదల లేక అనేక అనర్థాలకు దారితీస్తుందని ఆయన అన్నారు. బాలలకు చట్టంలో ప్రత్యేక హక్కులు పొందుపర్చారని వాటిని ఉల్లంఘించిన వారికి చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతందన్నారు. జీవించేహక్కు, రక్షణ, అభివృద్ధి చెందే హక్కు బాలలకు ఉన్నట్లు ఆయన తెలిపారు. బాల్యవివాహాలు జరిగితే తమకు సమాచారం అందించాలని సూచించారు. అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏళ్లు నిండిన తరువాతనే వివాహం చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి నరేష్, ప్రధానోపాధ్యాయుడు రంగారావు, సేడ్స్ సంస్థ ప్రతినిధి కరుణశ్రీ, అంజలి, కవిత, కిషోర్, ఉపాధ్యాయులు ప్రభాకర్, నరసారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకటాపూర్‌లో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం



మాట్లాడుతున్న ఎన్‌ఎస్‌ఎస్ జిల్లా అధికారి సత్యపాల్‌రెడ్డి

వెంకటాపూర్ (నిర్మల్ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో నిర్మల్ బాలికల జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు శీతాకాల శిబిరం నిర్వహించారు. శనివారం ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్‌ఎస్‌ఎస్ జిల్లా సమన్వయకర్త సత్యపాల్‌రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై వివరించారు. విద్యార్థులు, గ్రామీణ ప్రాంత ప్రజలతో మమేకం కావాలని, మూఢనమ్మకాల నిర్మూలన, అక్షరాస్యత, స్వచ్ఛభారత్ అంశాలపై చైతన్యపరచాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచి లక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి, వీడీసీ ఛైర్మన్ చిన్నారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమ నిర్వాహణ అధికారిణి పద్మ, నాయకులు నారాయణరెడ్డి, రాజారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్మూర్ మార్గం.. అయ్యేనా సాకారం..



ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే

ఏళ్లనాటి కలగా ప్రజలు ఎదురుచూస్తున్న ఆదిలాబాద్-ఆర్మూర్ రైల్వే మార్గం ఇప్పట్లో నెరవేరేలా కనిపించడం లేదు. హైదరాబాద్‌కు వెళ్లేందుకు మంజూరైన ఈ మార్గం సర్వేపై అతీగతి లేదు. నిర్మాణ వ్యయంలో రాష్ట్ర వాటా 50 శాతం ఇచ్చేందుకు ముఖ్యమంత్రి లేఖ ఇచ్చినా రైల్వే శాఖలో చలనం లేదు. ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు ఈ మార్గంపై నిర్లక్ష్యం ప్రదర్శించడం విమర్శలకు తావిస్తోంది. దీంతో అత్యంత డిమాండ్ ఉన్న ఈ మార్గం నిర్మాణం జరుగుతుందా? లేదా? అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ మార్గం ప్రస్తుత పరిస్థితి, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం, వారు స్పందించాల్సిన అవసరంపై 'న్యూస్‌టుడే' కథనం.

జిల్లా కేంద్రమైన ఆదిలాబాద్ పట్టణం నుంచి హైదరాబాద్‌కు రైలులో వెళ్లాలంటే ప్రస్తుతం మహారాష్ట్రమీదుగా తిరిగి వెళ్లాల్సి వస్తోంది. ఆదిలాబాద్ నుంచి మహారాష్ట్రలోని ముథ్కేడ్ మీదుగా తిరిగి బాసర చేరుకొని అక్కడి నుంచి నిజామాబాద్ మీదుగా మొత్తం 435 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. ఇది చాలా దూరభారమవుతోంది. దీంతో ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వరకు ఉన్న నాలుగు వరుసల దారి వెంట కొత్త రైల్వే మార్గం నిర్మించాలనేది ప్రజల దశబ్దాల డిమాండ్. ఈ రహదారి మీదుగా ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తే 300 కిలోమీటర్లుంటుంది. ఈ మార్గంలో రైల్వేలైన్ ఏర్పడితే ఇప్పటికరంటే చాలా దూరం తగ్గుతుంది. 2009-10 రైల్వే బడ్జెట్‌లో ఆదిలాబాద్ నుంచి పటాన్‌చెరు వరకు రైల్వే మార్గం మంజూరైంది. అయితే మార్గ నిర్మాణ వ్యయం ఎక్కువవుతుందని అప్పట్లో సర్వే చేపట్టిన రైల్వే అధికారులు నిర్మాణంపై చేతులెత్తేశారు. పటాన్ చెరు వరకు మొత్తం 317 కిలోమీటర్ల దూరం నిర్మాణానికి ఏకంగా రూ. 3771 కోట్ల ఖర్చు అవుతుందని రైల్వే బోర్డు తేల్చడంతో లైన్ నిర్మాణంపై సందిగ్ధత ఏర్పడింది. దీంతో తక్కువ వ్యయమయ్యే ఆదిలాబాద్ నుంచి నిర్మల్ మీదుగా ఆర్మూర్ వరకు 127 కిలోమీటర్ల దూరం వరకు రైల్వేలైన్ నిర్మించాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. పెద్దపెల్లి నుంచి నిజామాబాద్ వరకు నిర్మించిన రైల్వేలైన్‌కు ఆర్మూర్ వద్ద ఆదిబాబాద్ నుంచి వచ్చే లైన్‌ను అనుసంధానం చేస్తే అక్కడి నుంచి నిజామాబాద్ మీదుగా హైదరాబాద్ వెళ్లవచ్చు.

రాష్ట్రవాటా 50 శాతం ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినా చలనమేది..

తక్కువ ఖర్చు అవుతుందని ఈ మార్గం కోసం ఆదిలాబాద్ ఎంపీ గోడంనగేష్ పార్లమెంటు సభ్యునిగా ఎన్నిక కాగానే రైల్వేమంత్రికి విన్నవించారు. అయితే కేంద్రం రైల్వే పనుల్లో రాష్ట్రవాటా సగం ఇవ్వాలనే నిబంధనతో ఇది ఆగిపోయింది. అనంతరం ఈ విషయాన్ని జిల్లా ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వివరించడంతో రైల్వే వ్యయంలో 50 శాతం వాటా ఇచ్చేందుకు అంగీకరించారు. గత ఫిబ్రవరి నెలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మంత్రులు జోగు రామన్న, ఇంద్రకరణ్‌రెడ్డి, ఎంపీ గోడం నగేష్‌లు అప్పటి రైల్వే మంత్రి సురేష్‌ప్రభును కలిసి సీఎం ఇచ్చిన లేఖను అందించారు. దీంతో కేంద్రం అంగీకారం తెలిపింది.

ఆశలు రేకెత్తిచ్చినా..

2016-17 బడ్జెట్‌లోనే ఈ రైల్వే మార్గంకు ఆమోదమవుతుందని అందరు భావించారు. అప్పటికే సమయం అయిపోవడంతో సప్లిమెంటరీ బడ్జెట్‌లో ఆమోదిస్తామని కేంద్ర మంత్రి జిల్లా ప్రజాప్రతినిధులకు వివరించారు. ఈ మార్గం నిర్మాణమైతే దూరభారం తగ్గుతుంది. ప్రస్తుతం ఆదిలాబాద్ ప్రజలు మహారాష్ట్రమీదుగానైనా హైదరాబాద్ వరకు రైలు ప్రయాణం చేస్తున్నా మిగితా ప్రాంతాల వారికి ఉపయోగం లేదు. ఆర్మూర్‌లైన్ నిర్మిస్తే రైలు మార్గం వెళ్లే మండలాలు, చుట్టుపక్కల మండలాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఈ మార్గం వెళ్లే ఇచ్చోడలో స్టేషన్ ఏర్పాటుచేస్తే చుట్టుపక్కల మండలాలైన బజార్‌హత్నూర్, బోథ్, ఇంద్రవెల్లి, గుడిహత్నూర్, ఉట్నూర్, నార్నూర్, సిర్పూర్, జైనూర్ వంటి మండలాలకు ఉపయోగపడుతుంది. దీంతోపాటు నిర్మల్‌లో స్టేషన్ ఏర్పాటైతే అక్కడి జిల్లాకేంద్రం ప్రజలతోపాటు సారంగాపూర్, దిలావర్‌పూర్, మామడ, లక్ష్మణచాంద, నేరడిగొండ, ఖానాపూర్, కడెం, నిర్మల్ మండలాల ప్రజలు నిర్మల్‌లో ఎక్కవచ్చు. ఇలా ఈ లైన్ నిర్మాణం లక్షలాది ప్రజల్లో ఆశలు రేకెత్తిచింది. కానీ 'ఎక్కడ వేసినా గొంగళి అక్కడే' అన్నట్లు జనవరి నెలలో ముఖ్యమంత్రి లేఖ ఇచ్చినా రైల్వేబోర్డు నుంచి చలనంలేదు. ఇటు జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు సైతం ఈ మార్గంపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ రైల్వే అధికారులను కదలించకపోవడంతో లైన్‌కు మోక్షం లభించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

రైల్వే జీఎంతో మూడుసార్లు సమావేశమయ్యాం..

ఈ విషయమై మంత్రి జోగు రామన్నను 'న్యూస్‌టుడే' సంప్రదించగా ఆదిలాబాద్-ఆర్మూర్ వయా నిర్మల్‌మీదుగా రైల్వే మార్గం కోసం సగం వాటా భరించేందుకు ముఖ్యమంత్రి లేఖను గతంలోనే కేంద్ర రైల్వే మంత్రికి అందజేయగా ఆయన సుముఖత వ్యక్తం చేశారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌తోనూ మూడుమార్లు సమావేశమయ్యాం.. త్వరలోనే పురోగతిలోకి రానుంది. దీనికోసం మరోమారు జీఎంతో సమావేశం కానున్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ మార్గం నిర్మాణం అయ్యేలా చూస్తామని వివరించారు.

పగటి వెలుగులు.. చుక్కల్లో బిల్లులు

(మొదటిపేజీ తరువాయి) ఆన్‌ఆఫ్ సౌకర్యం లేని విద్యుత్తు స్తంభాలకు ఆ పరికరాలు ఏర్పాటుచేస్తే విద్యుత్తు ఆదా చేయడంతో పాటు బకాయిల భారం పెరిగిపోకుండా ఉంటుంది.

అన్ని ఏర్పాట్లు చేశాం: ఉత్తం, ఎస్‌ఈ, విద్యుత్తుశాఖ

జిల్లాలో ఆదివారం అర్ధరాత్రి నుంచి వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు అందించకపోవడంతో అన్ని వర్గాలకు నిరంతరం సరఫరా చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం. ఇప్పటికే ప్రయోగాత్మకంగా అమలు చేసి విజయవంతమయ్యాం. నిరంతరం విద్యుత్తు సరఫరా చేయడంతో విద్యుత్తు వినియోగం అదనంగా దాదాపు 50 శాతం వరకు పెరుగుతుంది. పల్లెల్లో విద్యుత్తు స్తంభాలకు ఆన్‌ఆఫ్ సౌకర్యం లేక పగలు సమయంలో విద్యుత్తు వృథా అవుతున్న మాట వాస్తవమే. ఈ విషయాన్ని పంచాయతీ అధికారులకు చెప్పాం. అన్ని విద్యుత్తు స్తంభాలకు ఆన్‌ఆఫ్ సౌకర్యం ఏర్పాటు చేస్తే విద్యుత్తు ఆదా అవుతుండటంతో పాటు బకాయిల భారం తగ్గుతుంది.



మహాలింగిలో పట్టపగలే వెలుగుతున్న వీధి దీపం

సక్షమ్ కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సక్షమ్ నాయకులు

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: లూయి బ్రెయిలీ జయంతిని పురస్కరించుకొని సమదృష్టి క్షమతా వికాస్ ఏవం అనుసంధాన్ మండలి (సక్షమ్) ఆధ్వర్యంలో జనవరి 4న చేపట్టనున్న సంఘ జిల్లా మహాసభ, ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన కరపత్రాలను శనివారం స్థానిక ఆర్ అండ్‌బీ అతిథిగృహంలో ఆవిష్కరించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు యు.కృష్ణంరాజు మాట్లాడుతూ జిల్లాకేంద్రంలోని నటరాజ్‌నగర్ వైఎస్సార్ ఫంక్షన్‌హాల్‌లో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దివ్యాంగుల్లో నైపుణ్యాలను పెంపొందించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలు, దివ్యాంగుల హక్కుల సాధనకై తీసుకోవాల్సిన చర్యలు, చట్టాలపై అవగాహన కల్పిస్తారన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు వేద్‌ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి కరుణాకర్‌లు హాజరవుతారని చెప్పారు. కార్యక్రమంలో నూకల విజయ్‌కుమార్, పంచగుడి మహేశ్, సట్ల లక్ష్మణ్, అశోక్‌చారి, ముత్యం, సూర్యనారాయణ, విఠల్ పాల్గొన్నారు.



రసాయనాలు వద్దు.. సేంద్రీయం ముద్దు..

● అధిక దిగుబడులతో ఆదర్శంగా యువ రైతు

ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే

వ్యవసాయం అంటే రసాయన ఎరువులతో, కీటక నాశన మందులతో కూడిన సాగు అనే అభిప్రాయం ఉన్న వేళ ఎలాంటి రసాయనాలు వాడకుండా సేంద్రీయ ఎరువులతోనే పంట సాగు చేసి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆరైతుపై స్ఫూర్తిదాయక కథనం...

ఇంద్రవెల్లికి చెందిన డొంగ్రె మారుతి అనే యువరైతు తన 22 ఎకరాల పొలంలో సేంద్రియ సాగు చేస్తు వివిధ రకాల పంటలను పండిస్తున్నారు. రసాయన ఎరువులు వాడిన రైతులను మించి దిగుబడి సాధిస్తున్నారు. యాసంగిలో 10 ఎకరాల్లో శనగ, మరో 12 ఎకరాల్లో యాసంగి పంటలతో పాటు పసుపు, కుసుమ, ధనియాల పంట సాగు చేయడంతో పంట పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. ఖరీఫ్‌లో ఇదే పొలంలో పూర్తి సేంద్రీయ ఎరువులు వాడి 20 ఎకరాల్లో 200 క్వింటాళ్ల సోయా చిక్కుడు పంటను పండించి ఇతర రైతులకు ఆదర్శంగా నిలిచారు. యాసంగిలోనూ (రబీ) పద్ధతిని అవలంభిస్తూ రసాయన ఎరువులకు దూరంగా ఉంటున్నారు. ఖరీఫ్‌లో సోయా పంటలో అంతర పంటగా కంది పంట సాగు చేశారు. కంది పంట సైతం మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, పంట కోత పూర్తి అయిందని ఆయన తెలిపారు. ఈ రైతు సాగు విధానం చూసి ఆకర్షితులైన అధికారులు ఇతర మండలాల్లోని గ్రామాల రైతులను తెచ్చి సేంద్రీయ సాగుపై ఇక్కడ అవగాహన కల్పిస్తున్నారు.



శనగ పంటలో రైతు మారుతి

చేనులోనే 'సేంద్రీయ' తయారీ

తన పొలంలో సాగుచేసే పంటలకు అవసరమైన సేంద్రియ ఎరువులను స్వతహాగా తయారు చేస్తున్నారు. తనకు ఉన్న పశువుల పేడ, సోయా పంట పొట్టు, మొక్కజొన్న కంకులను సేంద్రీయ ఎరువుల తయారీలో వాడుతున్నారు. చేనులో వర్మీ కంపోస్టు ఎరువుల తయారీని ఏర్పాటు వాటిని పంటలకు ఉపయోగిస్తున్నారు. మండల వ్యవసాయ అధికారి జాదవ్ కైలాస్ సేంద్రియ సాగు పంటలపై ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇస్తున్నారని రైతు మారుతి డొంగ్రె వివరించారు.



సేంద్రీయ ఎరువు తయారీ

రసాయనాలతో భావితరాలకు ముప్పు..
- యువ రైతు మారుతి డొంగ్రె..

విషతుల్యమైన పంటలతో ఇప్పటికే మనలో చాలామంది వివిధ రకాల వ్యాధుల బారినపడుతున్నారు. చిన్న పిల్లలకు సైతం సేంద్రీయ సాగుతో పండించిన ఆహారం కరవైంది. దీన్ని గమనించి, పత్రికలో చదవి అధికారుల సూచనల మేరకు రసాయన ఎరువులతో పంటలు సాగు చేయనని నిర్ణయించుకున్నాను. గత రెండేళ్లుగా ఇదే పద్ధతిలో సాగు చేస్తున్నాను. మిగతా రైతులతో పోల్చితే దిగుబడిలో మార్పులేదు. సేంద్రీయ ఎరువులతో సాగు చేసిన పంటల పై సస్యరక్షణ కోసం వేప నూనె, ఇతర ప్రకృతి విధానాలతో పంటను రక్షించుకుంటు, జీవ ఎరువులు వాడుతు మంచి దిగుబడి సాధిస్తున్నాను.

గంగాజలంతో వస్తున్న మెస్రం వంశీయులు



సంప్రదాయ సామరస్యం భక్తి పారవశ్యం!

● గిరి'జన' జాతరలదీ ప్రత్యేకత ● గ్రామాల్లో మొదలైన సందడి

ఉట్నూరు, న్యూస్‌టుడే

అడవిబిడ్డల్లో భక్తి భావం పెంపొందిస్తూ.. తరతరాలుగా వస్తున్న వారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి జాతరలు. దేశంలోనే అతి పెద్ద గిరిజన జాతరైన మేడారం తరువాతి స్థానాన్ని ఆక్రమించిన 'నాగోబా'కు జిల్లా పుట్టినిల్లు. రాష్ట్ర పండగగా గుర్తించిన ఈ జాతరతోపాటు మన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అనేక జాతరలను గిరిపుత్రులు ఏటా ఎంతో వైభవోపేతంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. భీందేవుని పండగతో ఆదివాసీ గ్రామాల్లో అప్పుడే సందడి మొదలైంది. ఖరీఫ్‌లో సాగుచేసిన పంటల దిగుబడి ఇంటికి చేరాక తమ ఆరాధ్యదైవాన్ని పూజించుకుంటూ వనవాసీలు సామూహికంగా నిర్వహించే జాతరలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

ఖాందేవ్ జాతర..

నార్నూరు మండల కేంద్రంలోని తొడసం గిరిజనులు తమ ఇలవెల్పు ఖాందేవ్‌ను ఎంతో భక్తిశ్రద్ధలతో కొలుస్తూ ప్రత్యేక పూజలతో ఖాందేవ్ జాతరను ప్రారంభిస్తారు. ఆదివాసీలు, లంబాడీ గిరిజనులు, ఉద్యోగులు, విద్యార్థులు భారీ సంఖ్యలో ఈ జాతరను చూడడానికి వస్తుంటారు. వారం రోజుల పాటు ఇక్కడ జాతర కొనసాగుతోంది. ఈ జాతరలో ప్రత్యేకంగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తారు.





నాగోబా జాతరలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

మహదేవ్ జాతర..

ఉట్నూరు మండలంలోని సాలేవాడ(కె)లోని శివాలయం వద్ద ఏటా ఎంతో ఉత్సాహంగా మహదేవ్ జాతర జరుగుతోంది. ఈ జాతరను మధుర కులస్థులు, స్థానిక ఆదివాసీలు ఎంతో ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈ జాతర సందర్భంగా నిర్వహించే కుస్తీ పోటీలలో జిల్లాతోపాటు మహారాష్ట్ర నుంచి కూడా పైహిల్వాన్లు కుస్తీపోటీలల్లో పాల్గొంటారు. ఈ కుస్తీ పోటీలు ఎంతో ఆకర్షనీయంగా నిలుస్తాయి.



ఆదివాసీల ఆరాధ్యదైవం నాగోబా

● రాష్ట్ర పండగగా గుర్తింపు

● రెండో అతిపెద్ద గిరిజన జాతర..

ఆదివాసీల్లోని మెస్రం వంశస్థుల ఇలవెల్పు నాగోబా దేవత. ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలో ఏటా పుష్యమాసం అమావాస్య రోజు రాత్రి మెస్రం వంశస్థులు తమ సంప్రదాయాల ప్రకారం పూజలు చేసి ఎంతో ఘనంగా నాగోబా జాతరను ప్రారంభిస్తారు. జాతర ఏర్పాటుకు వారం రోజుల ముందు మెస్రం వంశస్థులు జన్నారం మండలంలోని కలమడుగు సమీపంలో గల గోదావరి నదికి కాలినడకన వెళ్లి పవిత్రమైన గంగాజలంను వెంట తీసుకొచ్చి నాగదేవతను జలాలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జాతర ప్రారంభిస్తారు. 1946లో ఈ ప్రాంతానికి వచ్చి గిరిజనుల సమస్యలపై అధ్యయనం చేసిన ఆచార్య హేమన్ డార్ఫ్ జాతర ప్రత్యేకతను ఆనాడే గుర్తించారు. ఈ సందర్భంగా జాతరలో గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం దర్బార్‌ను ఏర్పాటు చేశారు. అనాటి నుంచి ఏటా జాతర సందర్భంగా నాగోబా జాతరలో దర్బార్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. జాతరకు మన రాష్ట్రంతోపాటు మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌కు చెందిన గిరిజనులు భారీ సంఖ్యలో తరలివస్తుంటారు. ఈ జాతరను ప్రభుత్వం గతంలో రాష్ట్ర పండగగా గుర్తించింది. ఏటా ప్రభుత్వం అధికారికంగా జాతర ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా పాలనాధికారి, ఐటీడీఏ పీఓతోపాటు ఆదివాసీ గిరిజన పెద్దలు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో ఈ జాతరను సందర్శిస్తుంటారు. ఇది రాష్ట్రంలో జరిగే మేడారం తరువాత అతిపెద్ద రెండో గిరిజన జాతర. లక్షల సంఖ్యలో గిరిజనులు జాతరకు వచ్చి నాగోబాను పూజిస్తుంటారు. జాతర సందర్భంగా భారీ సంఖ్యలో దుకాణాలు, తినుబండరాలు, ప్రభుత్వ స్టాళ్లు, ఆదివాసీలకు సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు జతరలో నిర్వహించడం విశేషం.



శ్యాంపూర్ బుడుందేవ్ జాతర..

నాగోబా జాతర తరువాత నిర్వహించేది బుడుందేవ్ జాతర. ఉట్నూరు మండలం శ్యాంపూర్ గ్రామంలో కొలువైన బుడుందేవ్(నందీశ్వర్)ఆలయం ప్రాంగణంలో ఏటా బుడుందేవ్ జాతరను మెస్రం వంశస్థులు నిర్వహిస్తారు. ఈ జాతరలో మిఠాయిలు దుకాణాలతోపాటు చిన్నపిల్లల ఆటవస్తువుల దుకాణాలు ఎక్కువ సంఖ్యలో వెలుస్తాయి. టూరింగ్ టాకీసులు, వినోదాన్ని పంచే రంగుల రట్నాలు, ఉయ్యాలలు ఎంతో ఆకట్టుకుంటాయి. ఇక్కడ విక్రయించే జిలేబీ ప్రత్యేక ఆకర్షనీయంగా నిలుస్తోంది.



ఆత్రం వంశీయుల కొంగుబంగారం..

సిర్పూరు(యు)మండల కేంద్రంలో ఆదివాసీల్లోని ఆత్రం వంశీయులు మహదేవ్‌ను ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహదేవ్ జాతరను ప్రారంభిస్తారు. గోండురాజులైన ఆత్రం వంశీయులు మహదేవ్ ఆలయాన్ని నిర్మించడంతో వారి పాలనకాలం నుంచే ఇక్కడ జాతర ఉత్సవాలు జరుగుతున్నాయని ఆత్రం వంశీలు చెబుతుంటారు. ఇక్కడ పది రోజులపాటు జాతర కొనసాగుతోంది.

ఆనందడోలికల్లో.. ఇంటిల్లిపాది..

ఏజెన్సీలో ఏటా జరిగే జాతరలు ఈ ప్రాంతంలో నివసించే ఆదివాసీ గిరిజనులతోపాటు గిరిజనేతరులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. జాతరలో ప్రదర్శించే గృహావసర వస్తువులు, పిల్లల ఆటబొమ్మలు, తినడానికి రుచికరమైన ఘుమఘుమలాడే జిలేబీ తీపి తినుబండారాలు, చిన్నాపెద్దా తేడా లేకుండా ఊగే ఉయ్యాలలు, రంగుల రాట్నాలు, వినోదాన్ని పంచే టూరింగ్ టాకీసులు, కొత్త, పాత సినిమాల కలయికతో ప్రదర్శించే చిత్రాలు అలరిస్తాయి. విన్యాసాలు, ధైర్యసాహసాలతో కూడిన సర్కస్, రికార్డింగ్ డ్యాన్సులు, క్రీడాపోటీలు యువతను ఆకట్టుకుంటాయి. మరోవైపు జాతరకు రాగానే తొలుత తమ ఇష్టదేవతలను కొలుస్తూ భక్తిపారవశ్యంలో ఉంటారు. అనంతరం వినోదాన్ని పంచే కార్యక్రమంలో పాల్గొంటారు.



జొన్న రొట్టెలు తయారు చేస్తున్న మహిళలు, చంద్రశేఖర్

జొన్నరొట్టెలతో స్వయంఉపాధి

● మధుమేహ రోగులకు చక్కటి ఆహారం

● మరో ముగ్గురికి ఉపాధి కల్పిస్తున్న పట్టభద్రుడు

జన్నారం, న్యూస్‌టుడే: ఆహారపు అలవాట్లలో మార్పులు, ఉరుకులు, పరుగుల జీవితంలో ఆరోగ్యం గురించి సరిగా పట్టించుకోకపోవడంతో వయసుతో నిమిత్తం లేకుండా మధుమేహం బారిన పడుతున్నవారు పెరుగుతున్నారు. మధుమేహులు జొన్న రొట్టె తీసుకోవడం వల్ల చక్కని ఫలితాలుంటాయని వైద్యులు అంటున్నారు. జన్నారంలో వెలిసిన జొన్నరొట్టెల పాయింట్ నుంచి ప్రతి రోజు వందల సంఖ్యలో రొట్టెలు తయారవుతున్నాయి. దీని నిర్వాహకుడు ఎం.ఎ.చదివిన జి.చంద్రశేఖర్. ఎంతో కష్టపడి ఎన్నో పరీక్షలు రాసిన ప్రభుత్వోద్యోగం రాలేదు. కోచింగ్ తీసుకునే స్తోమతులేదు. ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడేందుకు తన కాళ్లమీద తాను నిలబడాలని ఆలోచించి జొన్న రొట్టెల పాయింట్‌ని నెలకొల్పాడు. జన్నారం పట్టణంలో రెండు నెలల క్రితం ప్రారంభించిన దీనికి మంచి ప్రోత్సాహం లభిస్తోంది. ఇక్కడి వారు జొన్నరొట్టెలను ఆహారంలో భాగంగా చేసుకున్నారు. ప్రస్తుతం చంద్రశేఖర్ జొన్న రొట్టెలను కేవలం నామమాత్రపు ధరకు అందిస్తుండడంతో అందరూ ఇష్టపడుతున్నారు.

సంతృప్తిగా ఉంది:- జి.చంద్రశేఖర్, పొనకల్

సమాజంలో సన్మార్గంలో జీవించడానికి ఇంత కన్నా మంచి మార్గం కనిపించలేదు. అందుకే జొన్న రొట్టెల పాయింట్‌ను ఎంచుకున్నాను. ఎలాంటి కల్తీ లేకుండా నాణ్యతతో అందిస్తుండడంతో గిరాకీ పెరిగింది. ఇద్దరు రొట్టెలు తయారు చేస్తుండగా మరో వ్యక్తి సర్వర్‌గా పనిచేస్తున్నారు. నేను బతుకుతూ మరో ముగ్గురికి ఉపాధి కల్పించడం ఎంతో సంతృప్తినిస్తుంది. ఏ ఉద్యోగం రాలేదని ప్రభుత్వాన్ని నిందించడం కంటె ఏదో ఒక పనిని ఎంచుకొని అంకితభావంతో కష్టపడితే తప్పకుండా మంచి మార్గంలోనే జీవించవచ్చును.

విరాళాలు సేకరించి... వారధి నిర్మాణం



కడెం వాగుపై వంతెన నిర్మాణ పనులు జరుగుతున్న దృశ్యం

● సొంత సొమ్ములతో దారి కోసం భూమి కొనుగోలు

● ఆదర్శంగా హరిచంద్‌తండా, తులసిపేట్ గ్రామస్థులు



గ్రామస్థులు కొనుగోలు చేసిన భూమిలో నుంచి వేసిన రహదారి



వానకాలం కడెం వాగు ఉద్ధృతి

ఖానాపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే

అవి మారుమూల పల్లెలు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోలేదు. ఏళ్ల తరబడి తాము అనుభవించిన కష్టాలు తమ భవిష్యత్తు తరాలకు రాకూడదనే ఉద్దేశంతో సమస్యను పరిష్కరించుకొనేందుకు ముందుకొచ్చారు. వానాకాలం వస్తే చాలు ఆ గ్రామాలకు బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయి. కడెం వాగు పొంగిపొర్లితే నెలల తరబడి ఊరు నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో కడెం వాగుపై వంతెన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. వంతెన నిర్మాణం చేపట్టిన చోట నుంచి వంతెనకు సమీప గ్రామాల మధ్య రైతుల పంటపొలాలున్నాయి. భూములివ్వకపోతే వంతెన నిర్మాణానికి మంజూరైన నిధులు వెనక్కిపోయే ప్రమాదముంది. దీంతో రూ.16 లక్షలు రెండు గ్రామాల నుంచి 60 కుటుంబాలు ఇంటికి రూ.20 నుంచి రూ.30 వేలు చొప్పున విరాళాలు వేసుకుని రహదారికి అవసరమైన భూములను కొనుగోలు చేశారు. వంతెన నిర్మాణం పనులు జరిగేలా సహకరించారు. రహదారి సమస్యను నెరవేర్చుకొంటున్న హరిచంద్‌తండా, తులసిపేట్ గ్రామస్థులపై కథనం...

నిర్మల్ జిల్లా పెంబి మండలం పస్పుల గ్రామపంచాయతీలోని హరిచంద్‌తండా, తులసిపేట్, నాయకపుగూడ, కొలాంగూడ, దెయ్యాలమద్ది, పాతతులసిపేట్ గ్రామాలు కడెం వాగు అవతలివైపున ఉంటాయి. ఈ గ్రామాలకు వానాకాలం వచ్చిందంటే చాలు బయటి ప్రపంచంతో సంబంధాలుండవు. కడెం జలాశయంలోకి నీటి ప్రవాహం వెళ్లే వాగు కావడంతో ఉప్పొంగి ప్రవహిస్తుంది. ఇక్కడ చరవాణిలు కూడా పనిచేయకపోవడంతో మంచిచెడులకు కూడా సమాచారం ఉండక దశాబ్దాల నుంచి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నాలుగు గ్రామాలలో రెండు వేల జనాభా ఉంటుంది. వాగు పొంగితే ఈ గ్రామాల ప్రజలు పడే కష్టాలు వర్ణనాతీతం. వాగులోనుంచి దాటుకొంటూ ఆత్మీయులను కోల్పోయిన సందర్భాలు అనేకం. ఈ నేపథ్యంలో ఇక్కడి ప్రజలు దశాబ్దాల నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులకు వంతెన నిర్మాణం కోసం విన్నవిస్తూనే ఉన్నారు. వారి కలలను నిజం చేసేలా 2016-17లో కడెం వాగుపై పంచాయతీరాజ్ నిధులు రూ.రెండు కోట్లతో వంతెన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. వంతెన నిర్మాణానికి గ్రామాలకు, ఇవతలి వైపు గ్రామాలకు రహదారి అనుసంధానానికి మధ్యలో రైతుల పట్టాభూములు ఉండటంతో సమస్య వచ్చిపడింది. రహదారికి భూములిస్తే తప్ప వంతెన నిర్మాణం చేపట్టని దుస్థితి. అసలే అటవీశాఖ అనుమతులు వచ్చి, నిధులు మంజూరైనప్పటికి భూ సేకరణ సమస్యగా మారింది. జాప్యం చేస్తే నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదముందని, మంజూరైన వంతెన నిర్మాణం కావాల్సిందేనని గ్రామీణులు పట్టుబట్టారు. గ్రామస్థులందరూ ఇంటికి రూ.20 నుంచి రూ.30 వేలు చొప్పున విరాళాలు సేకరించారు. ఇలా 60 కుటుంబాలు రూ.16 లక్షలు సేకరించారు. వంతెన రహదారికి మధ్యలో ఉన్న రైతులను ఒప్పించి వారికి భూముల ధర నిర్ణయించి దారి కోసం ఇచ్చిన భూములకు పరిహారం సైతం చెల్లించారు. గ్రామస్థులు సేకరించిన భూముల్లోనుంచి ప్రస్తుతం ప్రధానమంత్రి గ్రామీణ సడక్‌యోజన కింద మూడు కి.మీ.మట్టి రహదారి సైతం వేశారు. వంతెనకు ఆరు ఫిల్లర్లు పనులు జోరందుకొన్నాయి. వంతెన నిర్మాణం పూర్తయితే రవాణా సౌకర్యం, దశాబ్దాల తర్వాత ఆర్టీసీ బస్సు సేవలు ప్రారంభమవుతాయని, గ్రామాభివృద్ధి మెరుగుపడనుందని, కష్టాలకు విముక్తి లభించనుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చిరకాల కోరిక నెరవేరుతోంది
- బుక్య గోవింద్, పస్పుల మాజీ సర్పంచి

కడెం వాగుతో మాతో పాటు ఆరు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాం. వంతెన లేకపోవడంతో రవాణ మార్గం లేక ఎటూ వెళ్లిన నడచుకొంటూ వెళ్లాల్సిరావడంతో మా పూర్వీకులతో పాటు మేము అనేక కష్టాలు పడ్డాం. రాబోయే తరాలకు కష్టాలు ఉండొద్దని ఐకమత్యంగా ఉండి విరాళాలు సేకరించాం. మా గ్రామస్థుల చిరకాల కోరిక నెరవేరనుండటంతో ఆనందంగా ఉంది.



ఇబ్బందులు తొలగిపోతాయి
- భీంసింగ్, హరిచంద్‌తండా గ్రామస్థుడు

కడెం వాగు పొంగితే బయటకు రాలేని పరిస్థితులలో ఎలాంటి అభివృద్ధి జరుగలేదు. ఇక్కడ పండించిన పంటలు విక్రయించాలన్నా ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ఎండాకాలం వాగులో నుంచి ఎడ్లబండిపై వెళ్లి అవతలిఒడ్డుకు చేరుకొన్నాం. మా ఊరికి దూరభారంతో శుభకార్యాలకు బంధువులు కూడా వచ్చేవారు కాదు.



బస్సు ఎక్కే భాగ్యం రానుంది
- గుగ్లావత్ జేమా

పస్పుల నుంచి పెంబికి, ఖానాపూర్‌కు వెళ్లాలన్నా పుల్గంపాండ్రి వరకు నాలుగైదు కిలో మీటర్లు నడుచుకొంటూ వెళ్లి ఆటోలో ఎక్కేవాళ్లం. సకాలంలో వంతెన పూర్తయితే నేరుగా పస్పులతో పాటు ఆరు గ్రామాలకు బస్సు ఎక్కే భాగ్యం కలగనుంది. వంతెన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి.





ఆలయ గోపురంతో దేవాలయంలా కనిపిస్తున్న పాఠశాల

విద్య - ఆలయాల మేలి కలకయిక..!

పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పే పాఠశాలను విద్యాలయంగా మనం పిలుస్తుంటాం. గురువులను దైవ సమానంగా కొలుస్తుంటాం. ఈ రెండూ పక్కపక్కనే ఉండడంతో చూపరులను క్షణకాలం ఈ రెండూ ఒకటే అన్నట్లు భ్రమింపజేస్తోంది. ఇవే ఖానాపూర్‌లోని విద్యానగర్‌లో కన్యకాపరమేశ్వరి, ధ్రువ పాఠశాలలను పక్క నుంచి చూస్తే విద్యాలయమా.. దేవాలయమా అని పోల్చుకోలేకుండా కన్పిస్తోంది.

- న్యూస్‌టుడే, ఖానాపూర్



పక్కనే ఉన్న ఆలయం, పాఠశాల భవనం

మెరుగైన రహదారులతో గ్రామాల అభివృద్ధి

మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్, న్యూస్‌టుడే: మెరుగైన రహదారులతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శనివారం సోన్ మండల కేంద్రంలో రూ. 2.40 కోట్లతో సోన్-బొప్పారం గ్రామాల మధ్య వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ప్రభుత్వం రాష్ట్రాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మారుమూల గ్రామాలకు కూడా రహదారుల నిర్మించామని చెప్పారు. రవాణా సౌకర్యం బాగుంటే అన్నిరంగాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. జిల్లాలో 150 కిలోమీటర్ల రహదారులను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా ఉండగా.. ఇప్పటివరకు 130 కిలోమీటర్లు పూర్తి చేయించామని చెప్పారు. జిల్లాలో 37 వంతెల నిర్మాణాలు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి అన్ని వర్గాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తుండటంతో రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగించాలని సూచించారు. సోన్ వంతెన వద్ద పర్యాటకంగా అభివృద్ధి చేయిస్తామని పేర్కొన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని, కేసీఆర్ కిట్ పథకం ద్వారా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగిందన్నారు. నిర్మల్ ప్రాంతీయ ఆసుపత్రిలో ఐసీయూ, డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఎస్సారెస్పీ ద్వారా సరస్వతి కాల్వకు వారబందీ పద్ధతిన నీటిని సరఫరా చేస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సోన్‌లో రెండు పడకగదుల పథకం కింద వంద ఇళ్లు మంజూరు చేశామని ప్రకటించారు. ఎస్సీ శ్మశానవాటిక నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో తెరాస రాష్ట్ర నాయకులు సత్యనారాయణ గౌడ్, ఎఫ్ఏసీఎస్ ఛైర్మన్ రాంకిషన్‌రెడ్డి, ఆర్డీవో ప్రసూనాంబ, ఆర్అండ్‌బీ ఈఈ శ్రీనివాస్‌రావు, ఆత్మ ఛైర్మన్ నర్సారెడ్డి, ఎంపీడీవో గజ్జారాం, తహసీల్దార్ శివప్రసాద్, సర్పంచి కృష్ణప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విద్యుల్లత, నర్సు, నాయకులు మొహినొద్దీన్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



పాల్గొన్న ప్రజలు

ఫిబ్రవరి 25న సామూహిక ఉపనయనాలు

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: ఫిబ్రవరి 25వ తేదీన బ్రాహ్మణ సమాజ్ ఆధ్వర్యంలో ఉచిత సామూహిక ఉపనయనము కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బ్రాహ్మణసమాజ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.హనుమంతరావు, నరేంద్రతిక్క తెలిపారు. శనివారం ఆదిలాబాద పట్టణంలోని తిర్పెల్లి రామాలయంలో ఈ కార్యక్రమ ప్రతులు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని బ్రాహ్మణసమాజ్ ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన పూజా సామాగ్రి సైతం సమాజ్ ఆధ్వర్యంలోనే అందజేయనున్నట్లు వెల్లడించారు. ఇందులో పేర్లు నమోదు చేసుకునేందుకు జనవరి 31తేదీ వరకు సమయం ఉందని వివరించారు. అదే రోజున మధ్యాహ్నం 2 గంటల నుంచి బ్రాహ్మణ వధూవర పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని బ్రాహ్మణ బంధువులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సమాజ్ సంయుక్త కార్యదర్శి సంజయ్‌కుమార్‌వైరాగరే, కోశాధికారి అములకుమార్‌దేశ్‌పాండే తదితరులు పాల్గొన్నారు.



సామూహిక ఉపనయనాల ప్రతులను విడుదల చేస్తున్న బ్రాహ్మణ సమాజ్ సభ్యులు

పొన్కల్‌లో హన్మాన్ భక్తుల భారీ శోభాయాత్ర

మంగళ హారతులతో ఘన స్వాగతం పలికిన మహిళలు



పొన్కల్‌లో శోభాయాత్ర నిర్వహిస్తున్న హన్మాన్ భక్తులు

మామడ, న్యూస్‌టుడే: మండలంలోని పొన్కల్ గ్రామంలో హన్మాన్ భక్తులు భారీ శోభాయాత్ర నిర్వహించారు. దీక్ష తీసుకున్న స్వాములు హన్మాన్, రాముని చిత్ర పటాలతో గ్రామంలో పాటలు పాడుతూ ప్రధాన వీధుల గుండా వెళ్లారు. దారి పొడవునా మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. భక్తి పారవశ్యంతో దీక్షాపరులు చేసిన నృత్యాలు, పాటలు ఆకట్టుకున్నాయి. సోమవారం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి దీక్ష విరమణ కోసం కొండగట్టుకు బయలు దేరనున్నారు.



నృత్యం చేస్తున్న హన్మాన్ దీక్షాపరులు



స్వాగతం పలుకుతున్న మహిళలు

న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

మంత్రి దిష్టిబొమ్మ దహనం

శాంతినగర్: ఆదివాసీలకు ప్రభుత్వ ఫలాలు సంపూర్ణంగా అందేవరకు తమ పోరాటం ఆగదని ఆదివాసీ మహిళా సంఘం తుడుందెబ్బ ఆదిలాబాద్ మండల కమిటీ నాయకురాళ్లు తేల్చిచెప్పారు. గత కొన్నిరోజుల క్రితం ఆసిఫాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆదివాసీల ఉద్యమం వెనక మాజీ మావోయిస్టులు ఉన్నారని మంత్రి జోగు రామన్న అనడం సరైందని కాదని పేర్కొంటూ శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్ ప్రాంతంలో మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. వారు మాట్లాడుతూ ఆదివాసీలకు అందాల్సిన సంక్షేమ ఫలాలను అక్రమంగా లంబాడాలకు అందుతున్నాయనే గత మూడున్నర సంవత్సరాలుగా ఆదివాసీలు పోరాటం చేస్తున్నామన్నారు. కానీ గతమూడు నెలలుగా ఉద్యమం ఉద్ధృతంగా సాగుతోందన్నారు. అయినప్పటికీ కొంతమంది లంబాడాలు ఆదివాసులపై దాడులు చేయడం, మంచినీటి బావుల్లో విషం కలుపడం వంటి రెచ్చగొట్టే పనులు చేస్తున్నారన్నారు. ఆదివాసీలను లంబాడాలు ఎంత రెచ్చగొట్టినా శాంతియుతంగానే పోరాటం చేస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు వెంటనే స్పందించి లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించి తమకు అందాల్సిన సంక్షేమ ఫలాలను అందించి తమ ప్రగతికి దోహదపడాలని డిమాండ్ చేశారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘం మహిళా నాయకురాళ్లు జి.రేణుక, కినక అనసూయ, సుమిత్రబాయి, కె.రాధ, జి.చంద్రకళ, ఎస్.లక్ష్మిబాయి, సిడాం కళావతి, లింగుబాయి, లక్ష్మిబాయి, కమలబాయి, ఇంద్రుబాయి, జంగుబాయి, బద్రుబాయి, కె.అనసూయ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి రామన్న దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఆదివాసీ మహిళా సంఘాల నాయకులు

సమాన పనికి సమాన వేతనం అందజేయాలి

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.రాజన్న

నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే: సంఘటిత, అసంఘటిత రంగాల్లో, ప్రభుత్వ, ప్రయివేటు పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం అందజేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.రాజన్న డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో సంఘ భవనంలో శనివారం ఉమ్మడి జిల్లా ఐఎఫ్‌టీయూ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలన్నారు. అందరికీ పీఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయాలని, కనీస వేతనం రూ. 20వేలు, కనీస పింఛను రూ. 5వేలు అందజేయాలని, కేజీబీవీ, గ్రామపంచాయతీ, మున్సిపల్‌లలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వచ్చే నెల 28న చెన్నైలో చేపట్టబోయే సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో పీఎఫ్ ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్నారు.



మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ సహాయ కార్యదర్శి కె.రాజన్న

కార్యవర్గం ఎన్నిక...

ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం.బక్కన్న, ఉపాధ్యక్షులుగా ఎస్.గంగన్న, కార్యదర్శిగా ఆర్.రామలక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా కె.సాయన్న, కోశాధికారిగా ఎండి గఫూర్, జిల్లా కమిటీ సభ్యులుగా సీహెచ్ మోహన్, కె.కిషన్, ఆనంద్, లక్ష్మణ్, ఎండీ వాహెబ్‌ఖాన్, బీమవ్వ, రేష్మ, కె.లక్ష్మణ్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కె.లక్ష్మి, సరిత, కె.లక్ష్మి, సాయన్న, మోహన్, కిసన్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



హాజరైన నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ

నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ, ఉమ్మడి ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్లను ఆయన నివాస గృహంలో శనివారం ఆవిష్కరించారు. నూతన సంవత్సరంలో అందరికీ శుభాలు కలుగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ అయిర నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ తక్కల రమణారెడ్డి, మాజీ ఎంపీపీ సాద సుదర్శన్, పార్టీ పట్టణాధ్యక్షుడు అయ్యన్నగారి పోశెట్టి, యువజన కాంగ్రెస్ పార్లమెంటరీ అధ్యక్షుడు సత్యం చంద్రకాంత్, నియోజకవర్గ అధ్యక్షుడు నాందేడపు చిన్ను, ఆయా మండలాల అధ్యక్షులు ముత్యంరెడ్డి, జమాల్, లింగారెడ్డి, పోశెట్టి, రాజారెడ్డి, బాపురెడ్డి, లింగారెడ్డి, నర్సారెడ్డి, మొయిన్, షాహీన్, అఖిల్ అసద్, మజరుల్లా, మేర్వాన్, శ్యామ్, కూన శివకుమార్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మహేశ్వర్‌రెడ్డి, తదితరులు



తుంపర్ల పరికరాలను పంపిణీ చేస్తున్న లోకభూమారెడ్డి

అన్నదాతల అభివృద్ధే ప్రభుత్వ ఆశయం

తెరాస రాష్ట్ర కార్యదర్శి లోక భూమారెడ్డి

తలమడుగు, న్యూస్‌టుడే: అన్నదాతల అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అహర్నిశలుగా పనిచేస్తుందని తెరాస రాష్ట్రకార్యదర్శి లోకభూమారెడ్డి అన్నారు. తలమడుగు మండలంలోని రుయ్యాడి, కొత్తూర్ గ్రామాలకు చెందిన 16 మంది ప్రభుత్వం అందించిన రాయితీ తుంపర్ల పరికరాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల కంటే ముందు ఇచ్చిన హామీలన్నింటిని దశలవారీగా నెరవేరుస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధి తమ ప్రభుత్వం చేసిందన్నారు. పేద కుటుంబాలకు కల్యాణలక్ష్మి వరంలా మారిందన్నారు. దళితులకు మూడెకరాల భూపంపిణీ, ఆసరా పింఛన్లు, రైతులకు రుణమాఫీ, మిషన్ కాకతీయ వంటి ఎన్నో పథకాలు చేపట్టి రాష్ట్ర ప్రజల అభివృద్ధికి కృషిచేసింది తెరాస ప్రభుత్వమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి ఏ ప్రభుత్వం మంజూరు చేయని నిధులు తెరాస ప్రభుత్వం మంజూరు చేసిందని వివరించారు. అన్ని వర్గాల అభివృద్ధికి సమాన న్యాయం చేసేందుకు కృషి చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో తెరాస నాయకులు లోక విష్ణువర్ధన్‌రెడ్డి, పోతరెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



తీపి జ్ఞాపకాలు.. ఈ చెరగని ముద్రలు



రాష్ట్రస్థాయిలో మార్మోగిన జిల్లా పేరు

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే:

కాలగమనంలో 2017 సంవత్సరం వెళ్లిపోతోంది. ఈ ఏడాది సంక్షేమ పథకాల అములులో రాష్ట్రస్థాయిలో జిల్లా తనదైన ప్రత్యేకతను చాటుకున్నా.. చివరాంకంలో వివాదాల్లోనూ ముందుండి రాష్ట్ర యంత్రాంగమే తరలివచ్చేలా చేసింది. గతంలో ఎప్పుడూ లేనివిధంగా పాలనాధికారితో సహా ఎస్పీలపై వేటు పడగా.. రైతులకు కలసిరాని కాలంగా నిలిచింది. ఈ నేపథ్యంలో 2017 మిగిల్చిన మంచి, చెడుల జ్ఞాపకాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

తారల తళుకులు..!

✤ ఈ ఏడాదిలో జిల్లాలో సినీ తారలు తళుక్కుమన్నారు. టాలీవుడ్ సినీనటి రెజినా మార్చి 15న ఆదిలాబాద్‌లోని ఓ ప్రైవేటు వస్త్ర దుకాణ ప్రారంభోత్సవానికి వచ్చి సందడి చేశారు.

✤ ప్రముఖ హీరో సూర్య నటించిన సింగం-3 సినిమాలో ప్రతినాయకుడు పాత్ర పోషించిన జిల్లా వాసి అనూప్‌సింగ్‌ఠాకూర్ ఏప్రిల్ 2న జిల్లా కేంద్రానికి రావడం యువతను ఉరుకులు, పరుగులు పెట్టించింది.

✤ వర్ధమాన హాస్యనటుడు సప్తగిరి హీరోగా నటించి ఇటీవల విడుదలైన సప్తగిరి-ఎల్‌ఎల్‌బీ సినిమా చిత్రీకరణ జిల్లాలో జరగడం.. హీరో సప్తగిరితో సహా ఇతర నటీనటులు భీంపూర్ మండలం తాంసి-కె గ్రామంలో కనువిందు చేశారు.

గిరిజన తెగల వివాదం - అధికారులపై వేటు


బుద్ధప్రకాష్ ఎం.జ్యోతి


శ్రీనివాస్

ఆదివాసీ-లంబాడాల మధ్య నెలకొన్న వివాదం జిల్లా పాలనాధికారి బుద్ధప్రకాష్‌ఎం.జ్యోతితో సహా జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌లపై బదిలీవేటు పడేలా చేసింది. డిసెంబర్ 18న జిల్లా పాలనాధికారిణి దివ్య బాధ్యతలు స్వీకరించగా.. ఎస్పీగా విష్ణువారియర్ విధుల్లో చేరారు. ఈ వివాదం పరిష్కారమయ్యేలా రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఎస్‌పి.సింగ్, డీజీపీ మహేందర్‌రెడ్డిలు రంగంలోకి దిగి జిల్లాను సందర్శించడం రాష్ట్రస్థాయిలో జిల్లా పేరు పతాకస్థాయికి చేరింది.



ప్రయోగాత్మక సర్వే బెడిసి కొట్టింది

ఆదిలాబాద్ నియోజకవర్గంలో సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమం పేరిట ఇంటింటికి తిరిగి తప్పు,ఒప్పులను సవరించి ఓటర్లను గుర్తించిన ప్రయోగాత్మక కార్యక్రమం బెడిసికొట్టింది. తుది ముసాయిదాలో ఏకంగా 30,655 ఓటర్ల గల్లంతు కావడం ఓటర్లను ఆందోళనకు గురిచేసింది.


కుమ్ర లక్ష్మీబాయి

ఉత్తమ పురస్కారాలు

☛ ఆదిలాబాద్ గ్రామీణ మండలం పిప్పల్‌ధరి పంచాయతీ దహిగూడకు చెందిన గిరిజన మహిళ కుమ్ర లక్ష్మీబాయిని మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రప్రభుత్వం ఉత్తమ మహిళగా ఎంపిక చేసింది. ఏళ్లుగా ఇతరుల చెరలో ఉన్న భూములను తమవారికి ఇప్పించి కృతకృత్యురాలయ్యారు.

☛ బుద్ధిమాంద్యం కలిగిన ఆదిలాబాద్‌పట్టణం శాంతినగర్‌కు చెందిన ఆకుల రోహిత్ అంతర్జాతీయస్థాయిలో ప్రత్యేక ఒలింపిక్ క్రీడల్లో పసిడి పతకాలు సాధించారు. ఇందుకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవమైన డిసెంబర్ 3న దిల్లీలో పురస్కారం అందించారు.

☛ భీంపూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. మార్చి 27, 28 తేదీల్లో ఆసుపత్రికి వచ్చిన కేంద్రబృందం సందర్శించిన తర్వాత కేంద్రం నుంచి నాణ్యతప్రమాణాల సేవాపత్రం అందజేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దేశంలోనే ఉత్తమ సేవలందిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రిల్లో ఒకటిగా గుర్తింపు సాధించింది.

☛ మీసేవలను ప్రజలకు దగ్గర చేయడంలో..ప్రభుత్వ కార్యాలయాల్లో ఆన్‌లైన్ సేవల్లో లోపాలు తలెత్తకుండా చూడటంలో డిజిటల్ లావాదేవీల్లో ప్రజలను భాగస్వాములను చేయడంలో ముందున్నారంటూ జిల్లా ఎలక్ట్రానిక్ విభాగ మేనేజరు బండి రవిని కేంద్రం దేశంలోనే పదిమంది ఉత్తమ ఈడీఎంలలో ఒకరిగా గుర్తిస్తూ ఉత్తమ పురస్కారం అందజేసింది.

☛ జైనథ్ మండలం గిమ్మకు చెందిన గజానన్ నివాల్కర్ గ్రామీణులను డిజిటల్ అక్షరాస్యులుగా మార్చడంలో చేసిన సేవలకు కేంద్ర సమాచార, సాంకేతికశాఖ మంత్రి రవిశంకర్‌ప్రసాద్ చేతుల మీదుగా జూన్ 20న స్కోచ్ పురస్కారాన్ని అందుకున్నారు.

భూముల కేటాయింపు

✦ జిల్లాలోని యాపల్‌గూడలో 111.37 ఎకరాల్లో పోలీసు పటాలం మంజూరైంది. ఇందుకు సంబంధించి కేటాయించిన స్థలంలో భూమి పూజ కార్యక్రమం ఈ ఏడాది ఏప్రిల్ 16న జరిగింది.

✦ కొత్తగా నిర్మించబోయే పాలనాప్రాంగణ భవన సముదాయానికి బట్టిసావర్గాం పంచాయతీలోని 72/1/6 సర్వే నెంబరులో 18.20 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది.

✦ ఆదిలాబాద్ గ్రామీణ మండలం రామాయి వద్ద కొత్తగా సిమెంట్ పరిశ్రమ మంజూరైంది. ప్రభుత్వం ఇప్పటికే ఆ ప్రాంతంలో 300 ఎకరాలకు పైగా భూములు కేటాయించగా.. అదనపు భూముల కోసం సర్వే జరుగుతోంది.


పాలనాప్రాంగణ భవననిర్మాణానికి కేటాయించిన స్థలమిదే



అన్నదాతలకు తప్పని అగచాట్లు

ఈ ఏడాది పత్తి, సోయాలను పండించే అన్నదాతలకు అగచాట్లకు గురిచేసిందని చెప్పవచ్చు. పత్తికి ధర నిర్ణయించడంలో తేమ నిబంధనల పేరిట వ్యాపారులు నిలువు దోపిడీకి గురిచేయగా.. ప్రకృతి సైతం పగబట్టింది. తొలుత తెగుళ్లు, ఆతర్వాత గులాబీ పురుగు దిగుబడులపై తీవ్రప్రభావం చూపింది. పత్తి మొత్తం విక్రయించాక ఇపుడు ధర వెయ్యి రూపాయల మేర పెరగడం రైతులకు వంద కోట్ల మేర నష్టం చేకూర్చింది. సోయా ఇంకా పూర్తిగా విక్రయించకముందే కేంద్రాలు ఎత్తివేసిన అధికారయంత్రాంగం రైతులను ప్రైవేటు దళారుల బాట పట్టించింది.

విశేషాలు.. వింతలు..!

జిల్లాలో ఈనెల 27న అత్యల్ప ఉష్ణోగ్రత 3 డిగ్రీలకు పడిపోవడం 120 ఏళ్ల చరిత్రను తిరగరాసింది. గతంలో ఎన్నడూ లేనంతగా చలి జిల్లావాసులను వణికిస్తోంది. ఈ ఏడాది ఉష్ణోగ్రతలు తారాస్థాయికి చేరుకున్నాయి. మే 6న 45.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడం ఈ యేటి రికార్డుగా నమోదైంది.

✤ టమాట ధర జులై మాసంలో అమాంతంగా పెరగడం.. ఇపుడు ఉల్లి ధర రికార్డు స్థాయికి చేరడం ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేసింది. టమాట ధర కిలో ఏకంగా రూ.100 కుచేరగా.. ఉల్లిధర కిలో రూ.50 పలకడం ఈ ఏడాదిలో సామాన్యులకు చేదు జ్ఞాపకాన్ని మిగిల్చింది.

✤ ఏప్రిల్ ఒకటో తేది నుంచి జిల్లాలోని ఎస్‌బీహెచ్‌లన్నీ ఎస్‌బీఐశాఖలో విలీనమయ్యాయి. ఏళ్లుగా ఎస్‌బీహెచ్‌తో అనుబంధం ఉన్న ఎస్‌బీఐ ఖాతాదారులుగా మారారు.

✤ డిగ్రీ కళాశాలలు కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో నుంచి తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోకి వచ్చాయి.

✤ తొలిసారి ఒకటో తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు అందని పరిస్థితి ఈ ఏడాదిలో ఎదురైంది. డిసెంబర్ ఒకటిన ఆంక్షల పేరిట మూడు రోజుల పాటు వారికి వేతనాలు అందలేదు.



పథకాల అమలులో ముందంజ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పలు పథకాల్లో జిల్లా రాష్ట్రంలోనే ముందువరుసలో నిలిచి ఈ ఏడాదిలో ప్రత్యేకతను చాటుకుంటోంది. ప్రధానంగా దళిత కుటుంబాల్లో వెలుగు నింపే దళితబస్తీ పథకంలో, పేదలకు వరంగా మారిన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల కింద అత్యధికంగా లబ్ధిదారులకు మేలు చేకూర్చడంలో జిల్లాయంత్రాంగం కృషిని రాష్ట్రస్థాయిలో మెచ్చుకున్నారు. హరితహారంలోనూ జిల్లా పోటీపడుతూ.. నాటిన మొక్కలకు జియోట్యాగింగ్ చేయడంలో ముందుంది. కళ్యాణలక్ష్మి అమలులో జిల్లా అధికారయంత్రాంగం కృషికి గుర్తింపుగా రాష్ట్రప్రభుత్వం పాలనాధికారిని ఎక్స్‌లెన్స్ అవార్డుకి ఎంపికచేయగా.. స్టార్-30లోనూ గిరిజనవిద్యార్థులు ప్రతిభకనబర్చడం పట్ల ఇన్నోవేషన్ విభాగంలోనూ ఎక్స్‌లెన్స్ పురస్కారం లభించింది. మూడోవిడత మిషన్‌కాకతీయ పనుల ప్రారంభంలో జిల్లా తొలిస్థానంలో నిలవగా.. రైతు సమగ్ర సర్వే వివరాలను ఆన్‌లైన్ నమోదులోనూ ముందుండటం జిల్లాఖ్యాతిని ఇనుమడింపజేసింది.



గొర్రెల పంపిణీ.. దస్త్రాల పరిశీలన

ప్రభుత్వం ఈసారి కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. అందులో ఒకటి గొల్ల,కుర్మలకు గొర్రెల పంపిణీ కాగా.. మరోటి రైతుల భూదస్త్రాల పరిశీలన. ఈ రెండు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గొర్రెల పంపిణీ కింద 2వేల యూనిట్లు విడుదల చేయగా.. ఈనెల 31వ తేదీలో దస్త్రాల పరిశీలన ముగియనుంది.

పాలనలో ముద్ర..

విభజిత ఆదిలాబాద్ జిల్లాకు తొలి పాలనాధికారిగా వ్యవహరించిన బుద్ధప్రకాష్ ఎం.జ్యోతి జిల్లా పరిపాలన వ్యవహారాల్లో తనదైన ముద్ర వేస్తూ సంక్షేమ పథకాలు ప్రజల దరిచేరడంలో కృషి చేసినప్పటికీ.. అనూహ్యంగా ఆయనపై ప్రభుత్వం బదిలీ వేటు వేయడం ఈ ఏడాదిలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికార సమీక్షలతో పాటు క్షేత్రసందర్శనలతో మారుమూల గ్రామాల వైపు కదిలారు. జిల్లాలో 18 మండలాలను ఏడాదిలో ఏదో ఒక సందర్భంలో చుట్టివచ్చి సంక్షేమకార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధానంగా గ్రామదర్శిని పేరిట అధికార యంత్రాంగాన్ని గ్రామబాట పట్టించారు. ప్రతి శుక్రవారం గ్రామాలకు వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంపై అవసరమైన చర్యలు తీసుకున్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేక చొరవ చూపి వాటిని ప్రజల దరిచేరుస్తున్న పాలనాధికారుల సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అవతరణ వేడుకల సందర్భంగా పురస్కారాలను ప్రకటించింది. ఇందులో కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల్లో జిల్లా రాష్ట్రంలో ముందువరుసలో ఉండటంతో.. పాలనాధికారికి ఎక్స్‌లెన్స్ పురస్కారం దక్కింది. దళితబస్తీ పథకంలోనూ జిల్లా ముందువరసలో ఉండటం పాలనాధికారి ప్రత్యేక చొరవతోనే సాధ్యమైందని చెప్పవచ్చు. హరితహారం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం, చనకా-కోర్టా ప్రాజెక్టు పనుల్లోనూ పురోగతి కనిపిస్తోందంటే అది బదిలీ అయిన పాలనాధికారి చొరవే.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన 11 మంది నిరుద్యోగ అభ్యర్థులను ఐఏఎస్ కోచింగ్‌కి పంపి అందుకు కోసం ఒక్కొక్కరి తన ప్రత్యేకనిధుల నుంచి రూ.1.50 లక్షలు కేటాయించారు. ఎస్సీ, బీసీ వసతిగృహాల్లో విద్యార్థులను చలి బారి నుంచి కాపాడేందుకుగాను తన నిధుల నుంచి దుప్పట్లు పంపిణీ చేయించారు. కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శిగా గతంలో ఉన్న ఆయన ప్రజలకు సరైన వైద్యసౌకర్యాలు అందేదిశగా వైద్యఆరోగ్యశాఖపై ప్రత్యేక దృష్టిసారించారు. ప్రతి శుక్రవారం ఆ శాఖ పనితీరుపై సమీక్షిస్తూ వచ్చారు. అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారు. ఎంఆర్‌టీకా కార్యక్రమంలో భాగంగా 2.20లక్షలకుపైగా మంది చిన్నారులకు టీకాలు ఇచ్చి రాష్ట్రంలో జిల్లా అగ్రస్థానంలో నిలిచింది.



తొలిసారి 10కె పరుగు

తొలిసారిగా ఆదిలాబాద్‌లో క్రీడాస్ఫూర్తిని కలిగించేలా 10 కె రన్ కార్యక్రమానికి రూపకల్పన చేసింది పాలనాధికారి బుద్ధప్రకాశ్ ఎం.జ్యోతి కావడం విశేషం. క్రీడల పట్ల ఆసక్తికలిగిన ఆయన ఇందిరా ప్రియదర్శిని మైదానంలో వ్యాయామశాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అధునాతన పరికరాలు అందుబాటులో తీసుకొచ్చారు.

ప్రతిభ

2017 క్రీడలు

15 జులై



వింబుల్డన్ మహిళల సింగిల్స్ విజేతగా గార్బైన్ ముగురుజ (స్పెయిన్) నిలిచింది. రన్నరప్ వీనస్ విలియమ్స్ (అమెరికా).

29 అక్టోబరు



ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరీస్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ నెగ్గాడు. తద్వారా ఒక ఏడాదిలో 4 సూపర్ సిరీస్ టైటిళ్లు సాధించిన ఏకైక భారత షట్లర్‌గా శ్రీకాంత్ రికార్డు సృష్టించాడు.

పాలీ ఉమ్రిగర్ అవార్డు విజేత...?

జనవరి

8: చెన్నై ఓపెన్ టెన్నిస్ టోర్నీ సింగిల్స్ టైటిల్‌ను రాబర్టో బౌటిస్టా అగట్ (స్పెయిన్) గెలుచుకున్నాడు.

22: భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మలేసియా మాస్టర్స్ గ్రాండ్ ప్రి గోల్డ్ టైటిల్ నెగ్గింది. ఫైనల్లో చోచువాంగ్ (థాయ్‌లాండ్)ను ఓడించింది.

28: ఆస్ట్రేలియన్ ఓపెన్ - 2017 మహిళల సింగిల్స్ విజేతగా సెరెనా విలియమ్స్ (అమెరికా) నిలిచింది. ఫైనల్లో అక్క వీనస్ విలియమ్స్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నెగ్గాడు. ఫైనల్లో రఫెల్ నాదల్ (స్పెయిన్)ను ఓడించాడు.

ఫిబ్రవరి

7: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సౌరభ్ వర్మ నెగ్గాడు. మహిళల సింగిల్స్ టైటిల్‌ను రితూపర్ణ దాస్ చేజిక్కించుకుంది.

12: భారత అంధుల క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. బెంగళూరులో జరిగిన ఫైనల్‌లో పాకిస్థాన్‌పై నెగ్గింది.

మార్చి

7: మొబైల్ తయారీ సంస్థ ఒప్పో అయిదేళ్ల కాలానికి రూ. 1079 కోట్లు చెల్లించి టీమిండియా స్పాన్సర్‌షిప్ సొంతం చేసుకుంది.

ఏప్రిల్

2: ఇండియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విజేతగా పీవీ సింధు నిలిచింది. రన్నరప్ కరోలినా మరిన్ (స్పెయిన్).

23: మాంటెకార్లో మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. ఈ టోర్నీ విజేతగా నిలవడం నాదల్‌కు ఇది పదోసారి కావడం విశేషం. దీంతో క్లే కోర్టులపై అత్యధికంగా 50 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు.

30: భారత స్క్వాష్ క్రీడాకారిణి జోష్న చిన్నప్ప ఆసియా స్క్వాష్ టైటిల్ గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా నిలిచింది. చెన్నైలో జరిగిన ఫైనల్లో భారత్‌కే చెందిన దీపిక పల్లికల్‌పై నెగ్గింది.

మే

6: అజ్లాన్‌షా హాకీ టోర్నీ విజేతగా బ్రిటన్ నిలిచింది. మలేసియాలోని ఇఫోలో జరిగిన టోర్నీలో ఆస్ట్రేలియా రన్నరప్‌గా, భారత్ మూడో స్థానంలో నిలిచాయి.

21: ఐపీఎల్ -2017 (సీజన్ 10) విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్లో రైజింగ్ పుణె సూపర్ జైంట్స్‌పై విజయం సాధించింది. మూడు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన తొలి జట్టుగా ముంబయి నిలిచింది.

28: దక్షిణ కొరియా జట్టు సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా నిలిచింది. ఫైనల్లో చైనాపై నెగ్గింది.

జూన్

4: తెలుగు తేజం భమిడిపాటి సాయి ప్రణీత్ థాయ్‌లాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టైటిల్ నెగ్గాడు. సాయి కెరియర్‌లో ఇదే తొలి ప్రి గోల్డ్ టైటిల్.

10: ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ విజేతగా జెలెనా వోస్టాపెంకో (లాత్వియా) నిలిచింది. రన్నరప్ సిమోనా హలెప్ (రొమేనియా).

✪ పురుషుల సింగిల్స్ విజేతగా రఫెల్ నాదల్(స్పెయిన్) నిలిచాడు. రన్నరప్‌గా వావ్రింకా (స్విట్జర్లాండ్) నిలిచాడు.

18: ఇండోనేషియా ఓపెన్ సూపర్‌సిరీస్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ కజుమస సకాయ్ (జపాన్).

10 ఫిబ్రవరి



హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ద్విశతకం (204) నమోదు చేశాడు. తద్వారా వరుసగా 4 టెస్ట్ సిరీస్‌ల్లో డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు.

1 మార్చి

2015-16 సీజన్‌కు బీసీసీఐ వార్షిక అవార్డులను ప్రకటించింది. పాలీ ఉమ్రిగర్ అవార్డును విరాట్ కోహ్లికి ప్రకటించారు. 2011-12, 2014-15 లో కూడా ఈ అవార్డు గెలుచుకున్న కోహ్లి, మూడుసార్లు దీనికి ఎంపికైన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

జులై

9: భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 29 (12 + 5 + 12) పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.

15: వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేతగా రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నిలిచాడు. లండన్‌లో జరిగిన ఫైనలో మారిన్ సిలిచ్ (క్రొయేషియా)పై నెగ్గాడు.

23: మహిళల క్రికెట్ ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. లండన్‌లోని లార్డ్స్‌లో జరిగిన ఫైనల్లో 9 పరుగుల తేడాతో భారత్‌పై నెగ్గింది. భారత్ జట్టు కెప్టెన్‌గా మిథాలీ రాజ్ వ్యవహరించారు.

24: యూఎస్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ నిలిచాడు. రన్నరప్ - భారత క్రీడాకారుడు పారుపల్లి కశ్యప్.

ఆగస్టు

6: లండన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో అమెరికా అథ్లెట్ జస్టిన్ గాట్లిన్ స్వర్ణం నెగ్గాడు. ఉసేన్ బోల్ట్ (జమైకా) తన చివరి రేసులో కాంస్యానికే పరిమితమయ్యాడు.

17: బల్గేరియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను భారత్‌కు చెందిన లక్ష్యసేన్ నెగ్గాడు.

27: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఒకుహర (జపాన్) నెగ్గింది. రన్నరప్‌గా పీవీ సింధు నిలిచింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్) నెగ్గాడు.

సెప్టెంబరు

5: వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో పాల్గొన్న తొలి భారతీయురాలిగా హరియాణాకు చెందిన కవితాదేవి చరిత్ర సృష్టించింది.

7: కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాగాల వెంకట రాహుల్, రాగాల వరుణ్ స్వర్ణాలు నెగ్గారు.

10: యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను స్లోన్‌స్టీవెన్స్ (అమెరికా) గెలిచింది. ఫైనల్లో మాడిసన్ కీస్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. రన్నరప్ - కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా).

17: కొరియా ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా పీవీ సింధు నిలిచింది. సియోల్‌లో జరిగిన ఫైనల్లో ఒకుహర (జపాన్)పై నెగ్గింది.

అక్టోబరు

22: ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. ఢాకాలో జరిగిన ఫైనల్లో 2-1 తో మలేసియాపై నెగ్గింది.

✪ డెన్మార్క్ ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ లీ హ్యున్ (దక్షిణ కొరియా).

28: భారత్ తొలిసారిగా ఆతిథ్యమిచ్చిన ఫిఫా అండర్ -17 ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. కోల్‌కతాలో జరిగిన ఫైనలో 5-2 గోల్స్‌తో స్పెయిన్‌ను ఓడించింది.

30: బ్రిటన్ రేసర్ లూయిస్ హామిల్టన్ ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్ షిప్ టైటిల్ విజేతగా నిలిచాడు.

నవంబరు

5: మహిళల ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. జపాన్‌లోని కకామిగహరలో జరిగిన ఫైనల్లో చైనాపై నెగ్గింది.

8: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, సైనా నెహ్వాల్ విజేతలుగా నిలిచారు.

27: భారత స్టార్ పంకజ్ అడ్వాణీ ఐబీఎస్ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్ విజేతగా నిలిచాడు. పంకజ్ కెరియర్‌లో ఇది 18 వ ప్రపంచ టైటిల్.

డిసెంబరు

8: ప్రతిష్ఠాత్మక గోల్డెన్ బాల్ అవార్డును పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రోనాల్డోకు పారిస్‌లో ప్రదానం చేశారు. రొనాల్డో ఈ అవార్డు గెలుచుకోవడం ఇది అయిదోసారి.

27: దక్షిణాఫ్రికాలోని పోర్ట్ ఎలిజబెత్‌లో ఐసీసీ ప్రయోగాత్మకంగా నిర్వహించిన మొట్టమొదటి నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో జింబాబ్వేను ఓడించింది.

28: సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను విశ్వనాథన్ ఆనంద్ గెలుచుకున్నాడు.

2017 పర్యటనలు

జనవరి

7: ఏడు రోజుల పర్యటన నిమిత్తం పోర్చుగల్ ప్రధానమంత్రి ఆంటోనియో కోస్టా దిల్లీ చేరుకున్నారు. ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

11: భారత పర్యటనలో భాగంగా కెన్యా అధ్యక్షుడు ఉహూరు కెన్యాట్టా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రధాని మోదీలతో దిల్లీలో సమావేశమయ్యారు.

ఫిబ్రవరి

21: అమెరికా నుంచి వచ్చిన 26 మంది శాసనకర్తల బృందం ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమైంది. అమెరికాలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఈ బృందం రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

✪ భారత పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మార్చి

6: ఉపరాష్ట్రపతి మహ్మద్ హమీద్ అన్సారీ రెండు రోజుల పాటు జకార్తాలో పర్యటించారు. మొట్టమొదటి ఐఓఆర్ఏ (ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్) నాయకత్వ సదస్సులో పాల్గొన్నారు.

7: ఉగాండా ప్రధానమంత్రి రుహాకనా రుగుండా అయిదు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

ఏప్రిల్

8: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

10: భారత్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ మోదీతో సమావేశమయ్యారు.

28: సైప్రస్ అధ్యక్షుడు నికోస్ అనస్తాషియెస్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మే

11: ప్రధాని మోదీ రెండు రోజులపాటు శ్రీలంకలో పర్యటించారు. కొలంబోలో నిర్వహించిన అంతర్జాతీయ వేసక్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

31: ప్రధాని మోదీ స్పెయిన్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు మారియానో రజోయ్‌తో సమావేశమయ్యారు. ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

జూన్

1: మోదీ రష్యా పర్యటనలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమయ్యారు. నాగ్‌పుర్-సికింద్రాబాద్ మధ్య అత్యంత వేగవంతమైన రైలు సర్వీసు ఏర్పాటుకు ఈ సందర్భంగా ఒప్పందం కుదిరింది.

3: ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో పారిస్‌లోని అధ్యక్ష భవనం ఎలీస్ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు.

9: కజకిస్థాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు.

24: ప్రధాని మోదీ పోర్చుగల్ పర్యటనలో భాగంగా పోర్చుగల్ ప్రధాని ఆంటోనియా కోస్తాతో సమావేశమయ్యారు.

27: మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యారు. సీమాంతర ఉగ్రవాదంపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.

✪ అమెరికా పర్యటన తర్వాత మోదీ నెదర్లాండ్స్ చేరుకుని, ప్రధాని మార్క్ రూత్‌తో సమావేశమయ్యారు.

జులై

5: ప్రధాని మోదీ మూడురోజుల ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జెరూసలేంలో చర్చలు జరిపారు. అధ్యక్షుడు రూవెన్ రివ్లిన్‌తోనూ సమావేశమయ్యారు. ఇజ్రాయెల్ సందర్శించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

7: జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన జీ-20 శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొని ప్రసంగించారు.

ఆగస్టు

24: నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు. ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి.

31: స్విట్జర్లాండ్ అధ్యక్షురాలు డోరిస్ లూథర్డ్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

సెప్టెంబరు

4: చైనాలోని షామన్‌లో జరిగిన బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

12: బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

14: రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని షింజో అబే ప్రధాని మోదీతో గాంధీనగర్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

అక్టోబరు

4: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాలుగు రోజుల తొలి విదేశీ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ఒమర్‌గులేహ్‌తో జిబూతీలో సమావేశమయ్యారు.

24: అఫ్గనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.

30: ఇటలీ ప్రధానమంత్రి పవోలో జెంటిలోని భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

నవంబరు

1: భారత పర్యటనలో భాగంగా భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో దిల్లీలో సమావేశమయ్యారు.

13: మనీలాలో 'ఆసియాన్' వాణిజ్యవేదిక సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

14: మనీలాలో నిర్వహించిన 15 వ ఆసియాన్-భారత్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు.

డిసెంబరు

13: కామన్‌వెల్త్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్‌ల్యాండ్ నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

23: రష్యా ఉపప్రధాని దిమిత్రీ రొగోజిన్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

రచయిత – సీహెచ్ కృష్ణప్రసాద్

1 ఏప్రిల్




భారత్‌లో ఆరు రోజుల పర్యటనకు వచ్చిన మలేసియా ప్రధానమంత్రి నజీబ్ అబ్దుల్ రజాక్ ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

30 మే



ప్రధాని మోదీ నాలుగు దేశాల పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌తో బెర్లిన్‌లో సమావేశమయ్యారు. 12 ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేశారు.

6 సెప్టెంబరు



ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మొదటిసారిగా మయన్మార్ చేరుకున్నారు. ప్రభుత్వ సలహాదారు ఆంగ్‌సాన్ సూచీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

5 అక్టోబరు



రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇథియోపియా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు మాలాతు తెషోమేతో రాజధాని అడీస్ అబాబాలో చర్చలు జరిపారు.

Beesula Rajaiah, Mahadevpur

Q: Respected sir, please explain the meanings of the following words in Telugu with examples.

1. Perception 2. Perpetuate 3. Crave for
4. Take leave of 5. Supervision 6. Astonishment
7. Case of

A: 1) దేన్నైనా మనం అర్థం చేసుకునే తీరు. Eg: My perception of his nature is different from the others' perception of his nature.

2. Do something bad. Eg: He perpetuated the murder.

3. పరితపించి పోవడం. Eg: Having lost his mother in his early age, he is craving for a mother's love.

4. వీడ్కోలు పలకడం. Eg: He took leave of his father before going to America.

5. పర్యవేక్షణ. Eg: Under his supervision the work was done well.

6. విపరీతమైన ఆశ్చర్యం. Eg: I was filled with astonishment when I heard that I won a lakh rupees in the lottery.

7. The correct expression is 'in case of' = ఆ పరిస్థితిలో


Eg: In case of serious illness go to a doctor.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

Wish strongly for something...

VOCABULARY



1. **Expedite =** Speed up. (వేగవంతం చేయడం)
   Eg: The manager wanted the setting up of another branch of the company expedited.

✪ Expedite X Slow down (తాత్సారం చేయడం).
   Eg: The progress of the work on the bridge has slowed down.

2. **Interrupt =** To cause a break (అంతరాయం కలిగించడం).
   Eg: To announce something, he interrupted the programme.

✪ Interrupt X Continue (కొనసాగించడం).
   Eg: They continued the programme without any interruption.

3. **Sedentary =** Not moving / seated at a place / stationary (ఒకేచోట కూర్చుని చేసే పని)
   Eg: A clerk's job is a sedentary job (because they are seated most of the time and do not move).

✪ Sedentary X mobile (moving) (కదిలే).
   Eg: A police constable's job is mobile.

4. **Transparent =** a) Allowing light to pass through so that objects on the other side can be seen (పారదర్శకమైన).
   Eg: Glass is transparent X opaque (కాంతిని అడ్డుకునే)

b) Easy to understand (సులభంగా అర్థం చేసుకునే).
   Eg: His ideas are very transparent

✪ Transparent X dark / difficult to understand (అర్థం కాని).

5. **Adequate =** Enough (చాలినంత)
   Eg: He has adequate money to buy a house.

✪ Adequate X Inadequate / meagre (తక్కువైన).
   Eg: His earnings are so meagre that he cannot buy a house.



Writer

- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

Chinna Gowd

Q: Sir, please define the following words in Telugu with some examples.

1. Conjugation of tenses
2. Voice (active& passive)
3. Transcoding information
4. Vowel 5.Consonant 6. Dipthongs
7. Semi-vowels 8. Spotting errors
9. Paranyms 10. Aspect.

A: 1) Conjugation of tenses means forming the present tense, the past tense and the future tense of a verb, along with the subdivisions - the simple, continuous, the perfect and the perfect continuous tenses of a verb. (ఒక verb కు Tenses ఏర్పరచడాన్ని conjugation అంటారు. ప్రస్తుతం, ఎప్పుడూ, అలవాటు ప్రకారం చేసేది present tense. గతంలో ఉండటం, జరిగిన వాటిని past tense అంటాం. భవిష్యత్‌లో జరిగేదాన్ని future tense అంటాం.

2. In the active voice, we say, somebody does something, and in the passive voice, we say something is done by somebody (Active voice అంటే ఒకరు ఒక పని చేశారు అని చెప్పడం. Passive voice అంటే ఒకరి చేత ఒక పని చేయబడింది అని చెప్పడం).

Eg: Active Voice: Ramana says something. Passive voice: Something is said by Ramana.

Only verbs with objects have passive voice, except in the case of imperative sentences like, orders, requests, etc. (ఆజ్ఞలు, విన్నపాలు లాంటి వాక్యాలకు తప్ప, object లేని verbs కు passive voice ఉండదు.)

3. Transcoding information is adapting information to the digital version. This is technical, and however much it may be explained here, it is difficult to understand. (డిజిటల్ పద్ధతిలో సమాచారాన్ని మార్చడాన్ని Transcoding అంటారు. ఇది పూర్తిగా సాంకేతికం.)

4. Vowel sounds are sounds which we utter with our mouths open, vowel sounds అంటే తెలుగులో అచ్చులు. and the tongue or the lips not touching the other parts of the mouth. Vowels are not letters but the sounds of speech made by the organs of the mouth. (అచ్చులు అంటే అక్షరాలు కావు. నోటితో ఉచ్చరించే శబ్దాలు. In English the sounds represented by a, e, i, o, and u are vowel sounds. ఆంగ్లంలో a, e, i, o, u లు తెలిపే శబ్దాలను vowels అంటారు).

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 972

5. Consonant sounds are those which are made by the contact of one organ of the mouth with another organ of the mouth. Except the sounds represented by a, e, i, o and u are consonants. Consonants అంటే హల్లులు. ఆంగ్లంలో a, e, i, o, u లతో లేని శబ్దాలను consonants అంటాం.


6. Diphthongs are sounds formed by a combination of two vowels in a single syllable, in which the sound begins as one vowel, and moves towards another. Eg: Coin, loud, side. In coin, the sound begins with o and moves towards i. So here, the combination of the sounds of 'o' and 'i' is a diphthong.

7. A semivowel is a sound that is between a vowel and a consonant. Eg: H and Y.

8. Spotting errors means finding out the mistakes in a sentence.

9. Paranyms are euphemisms, that is, expressing an unpleasant matter in a pleasant manner. Eg: He is not such a fool as to be cheated by anybody.

10. Aspect is the positioning of something - it has other meanings too.



Kaja Syamala

Q: Please let me know the following in English

ఈ రోజుల్లో వచ్చే సినిమా హీరో, హీరోయిన్స్‌ను చూడలేకపోతున్నాం. చూడటానికి ఎవరూ బాగుండటం లేదు - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లో ఏమనాలి?

A: We find it difficult to see / we cannot see the heroes and heroines of today, as none of them is good looking.

Raju Surla

Q: Dear sir, please explain the following words in Telugu with examples.

1. Convulsed with 2. Convicted of
3. Convinced of 4. Distinguish from
5. Die for

A: 1. బాగా వణికిపోవడం, మన అదుపు లేకుండా

Eg: Because of a high fever, he was convulsing.

2. Punished (శిక్షపడటం). **Eg:** The judge convicted him to six months in jail.

3. This is the same as No 2.

4. Make a difference (వ్యత్యాసం చూపడం).
   Eg: The teacher distinguished him from the others in the class because he was very clever.

5. Wish strongly for something.

Eg: Having lost his parents he is dying for parental love.

Grammar & Usage



In the last lesson we have seen the uses of was/were, the past doing word (Eg: saw, went, took, loved, linked, etc.) Now we are going to see the past perfect forms and the past perfect continuous forms.

Examples of the past perfect continuous tense: a) Had been, b) had + PP (past participle / V3).

'Had been' talks of an earlier of two past states of being (గతంలో రెండు ఉండటాలు ఉన్నప్పుడు, ముందర ఉన్నదానికి had been వాడతాం.) He had been an MLA, before he was a minister. (అతడు మంత్రిగా ఉండే ముందు MLA గా ఉన్నాడు. అంటే ఇప్పుడు మంత్రిగా కూడా లేడు).

He had been in Vijayawada and then he was in Mumbai (మొదట విజయవాడలో ఉన్నాడు. తర్వాత ముంబయిలో ఉన్నాడు - ఇప్పుడు ముంబయిలో కూడా లేడు)

'Had been' అనేది 'be' form కదా, అంటే అది ఉండటాన్ని తెలుపుతుంది. ఇప్పుడు had + PP (V3) గురించి తెలుసుకుందాం. ఉదా: had seen, had gone, had done, etc. This verb talks about an action earlier than another past action. అంటే గతంలో రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

Eg: a) He told me yesterday that he had seen the movie. (నిన్న నాతో చెప్పాడు తాను ఆ సినిమా (అంతకు ముందే) చూశానని - గమనించండి: ఇక్కడ గతంలో జరిగిన రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

b) The train had left before I entered the station (నేను స్టేషన్లోకి ప్రవేశించకముందే రైలు వెళ్లిపోయింది) - ఇక్కడ కూడా, రెండు గతంలో జరిగిన పనులు ఉన్నాయి. ముందు జరిగింది రైలు వెళ్లిపోవడం, తర్వాత నేను ప్రవేశించడం. ఇదీ had + PP (V3) ఉపయోగం. తర్వాతి verb, had been + ing: ఇది గతంలో ముందు ప్రారంభమై, రెండో పని జరిగేవరకు కొనసాగిన పనిని తెలుపుతుంది.

Eg: She had been working here until she got transferred (ఆమె బదిలీ అయ్యేవరకు ఇక్కడే పని చేస్తూ ఉండేది). ఇక్కడ ఆమె పని చేయడం, ఆమె బదిలీ అయ్యేవరకు కొనసాగింది. అందుకని ఒక పని ముందర ప్రారంభమై, రెండో పని జరిగే వరకు కొనసాగిన పనిని had been + ing form లో తెలుపుతాం. ఇవన్నీ కూడా past tense forms. మరి కొన్ని వివరాలు వచ్చేవారం.

హాయ్ బుజ్జీ!!

హాయ్... నేస్తాలూ... బాగున్నారా... ప్చ్... 2017 ఇట్టే గడిచిపోయింది. హాయిగా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపేశాం. సంవత్సరమంతా బోలెడు సంఘటనలు జరిగాయి. అందులో కొన్ని మనల్ని సంతోషపెడితే.. కొన్ని ఏడిపించేశాయి... మరికొన్ని మన ముఖాల్లో నవ్వులు పూయించి అలరించాయి. ఆశ్చర్యపరిచి... ఆటాడించి, మాయ చేసి... ఊరించి ఊరడించాయి ఇంకొన్ని. సరదాగా వీటికి అవార్డులు ప్రకటించేద్దామా... కొత్త ఏడాదిలో అడుగుపెట్టే ముందు... ఒక్కసారి మరొక్కసారి... ఆ ముచ్చట్లు గుర్తుకు చేసుకుందామా!

ఎన్నెన్నో గుర్తులు!



హాలీవుడ్ హీరో...

మెరిశాడు!

ఆడుతూ పాడుతూ ఆడుకునే వయసులోనే మన నేస్తం హాలీవుడ్‌లో హీరో అయిపోయాడు. ఈ ఏడాది మెరిసిన చిన్నారిగా నిలిచాడు. ఎందుకంటే తను ఇంగ్లిష్ సినిమాలో పెద్ద పాత్రనే దక్కించుకున్నాడు. అవునూ! ఈ అబ్బాయి పేరు రోనీ ఆకురాతి. వీళ్ల సొంతూరు పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం. అయితే వీళ్ల అమ్మా నాన్నాలతో కలిసి అమెరికాలోని ఇల్లినాయిస్‌లో ఉంటాడు. నటన మీద తనకున్న ఆసక్తిని గ్రహించిన వాళ్ల అమ్మ రోనీని యాక్టింగ్ స్కూల్లో చేర్చారు. అక్కడే తను నటన పాఠాలు నేర్చుకున్నాడు. చివరికి 'గ్రోయింగ్ అప్ స్మిత్' సినిమాలో హీరోగా నటించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. అదీ అంత తేలికగా ఏం రాలేదు. ఆ పాత్ర కోసం వెయ్యి మందికి పైగా పిల్లలు పోటీపడ్డారు. అందరికంటే రోనీ హావభావాలు దర్శకుడికి బాగా నచ్చడంతో చిత్రంలో నటించే అవకాశం వచ్చింది.



జీవి కొంచెం... ఆయువు ఘనం!

ఆశ్చర్యపరిచింది!

శాస్త్రవేత్తలు ఎప్పుడూ పరిశోధనలు చేసి కొత్త కొత్త సంగతులు బయటపెడుతుంటారుగా. అలా ఈ ఏడాది ఓ ఆసక్తికరమైన విషయం తెలుసుకున్నారు. అదేంటంటే... సముద్రపు లోతుల్లో ఉండే ట్యూబ్ వార్మ్ అనే జీవుల్లో ఒకటైన 'ఎస్కర్పియా లామినటా' గురించి. దేహమంతా గొట్టాల్లా ఉండే ఈ జీవి ఏకంగా 300 ఏళ్ల కన్నా ఎక్కువే జీవిస్తుందట. అందుకే ఇప్పుడున్న జీవరాశులన్నింటిలో అత్యధికంగా బతికే ప్రాణి ఇదే కావచ్చని అనుకుంటున్నారు పరిశోధకులు. ఎక్కువగా గల్ఫ్ ఆఫ్ మెక్సికో సముద్రం లోపల ఉండే ఈ జీవి ఆకారం చిన్నది, దానికి తోడు లోతుల్లో ఉండటం వల్ల ఇప్పటి వరకు దీని గురించి తెలియలేదట. ఏది ఏమైనా భలే జీవి కదూ!





కొత్త కొత్త చాక్లెట్!

ఊరించింది!

చాక్లెట్... ఈ పేరు వింటేనే నోరూరిపోతుంది. అయితే ఇప్పటి వరకు వీటిల్లో డార్క్, మిల్క్, వైట్ చాక్లెట్లే మనకు తెలుసు. కానీ ఈ ఏడాదిలో కొత్త రంగు కొత్త రుచితో ఓ చాక్లెట్ వచ్చి వాటి పక్కన చేరిపోయింది. పేరు రూబీ చాక్లెట్. ఎరుపు గులాబీ రంగులు కల గలిపి ఉంటుంది. ఇప్పటికే తినే ఉంటారుగా. 'అదేంటీ? చిన్న చిన్న చాక్లెట్ బిళ్లలు చాలా రంగుల్లోనే ఉంటాయే మరి దీని ప్రత్యేకత ఏంటో' అనే సందేహం వచ్చిందా? అసలు విషయం ఏమంటే.. వాటన్నింటిలో కృత్రిమ రంగులు కలుపుతారు. కానీ డార్క్, మిల్క్, వైట్, రూబీ చాక్లెట్ రంగులు మాత్రం సహజసిద్ధమైనవి. ఎలాంటి రంగులు కలపకుండా తయారుచేసినవన్నమాట. రూబీ కోకో బీన్స్‌తో తయారు చేశారీ రూబీ చాక్లెట్‌ని. తెలుపు రంగు చాక్లెట్ బార్ మార్కెట్లోకి వచ్చాక అంటే దాదాపు 80 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా చాక్లెట్లలో కొత్తరంగు వచ్చింది ఈ ఏడాదిలోనే.



గిరగిరా తిప్పేసింది!

ఆటాడించింది!

ఈ ఏడాదిలో పిల్లల దగ్గర్నించి పెద్దల వరకు ఎవరి చేతిలో చూసినా ఆ వస్తువే ఎక్కువగా కనిపించింది. అందరితో తెగ ఆడేసుకుంది.. ఆటాడించింది. అదేనండి... ఫిడ్జెట్ స్పిన్నర్. మీరూ కొనే ఉంటారుగా! 2017 మార్కెట్లోకి వచ్చిన బొమ్మలన్నింటిలో మొదటిస్థానం దీనిదే. ఆన్‌లైన్ వెబ్‌సైట్లలోనూ ఎక్కువగా కొనుగోలైందీ ఇదే. ఈ బొమ్మతో ఎలా ఆడాలో చూపిస్తూ చేసిన వీడియోలను కోట్ల మంది వీక్షించారు. చేతిలో పట్టేంత పరిమాణంలో మూడు రెక్కలతో ఉండే ఈ చిన్న బొమ్మ పరికరం బేరింగుల సాయంతో బొంగరంలా తిరిగేస్తుంది. ఆట విడుపుకే కాకుండా ఈ బొమ్మ ఒత్తిడిని దూరం చేస్తుందని పేరు తెచ్చుకుంది. ఈ ఏడాదిలో ఆకట్టుకున్న ఈ స్పిన్నర్‌ని ఎప్పుడో 1993లోనే కనిపెట్టారు.



పే...ద్ద ఫెర్రిస్ వీల్!

కిక్కిచ్చింది!

మనకు రైడ్లంటే భలే సరదా. వాటిల్లో ఎక్కాలన్నా... వాటి కబుర్లు వినాలన్నా మన కెంతో ఇష్టం మరి. అందుకే ప్రపంచంలో వింతైన భారీ రైడ్లు ఏర్పాటు చేస్తే ఆ సంగతులు వెంటనే చెప్పేసుకుంటాం. అలా ఈ ఏడాదిలో కొత్తగా వచ్చింది ఓ ఫెర్రిస్ వీల్. చైనాలోని వీఫాంగ్ నగరంలో ఏర్పాటు చేశారు దీన్ని. పెద్ద చక్రంలా ఉండి గుండ్రంగా రయ్యి రయ్యిమని తిప్పేసే ఫెర్రిస్ వీల్ తెలుసుగా. వాటిల్లోనే భిన్నమైందిది. ఆ ప్రత్యేకత ఏమిటంటే... చక్రం మధ్యలో చువ్వలు లేని ఏకైక ఫెర్రిస్ వీల్. పైగా ప్రపంచంలోని ఎత్తయిన వీల్స్‌లో ఒకటైన 'లండన్ ఐ' కన్నా ఇదే పెద్దది. 1,771 అడుగుల ఎత్తులో ఉన్న బైలాంగ్ రివర్ బ్రిడ్జ్‌పై కట్టిన ఈ జెయింట్ వీల్ ఎత్తు ఏకంగా 476 అడుగులు. మొత్తం 36 గదులతో భారీ ఉంగరంలా అందర్నీ ఆకర్షించింది. గిరగిరా తిరిగేస్తూ ఎక్కిన వారికి గుండె జారిపోయినట్టు గమ్మత్తయిన అనుభూతినిస్తోంది. తెగ ఆకట్టుకుంది.



ఆకు కాదిది జీవి..

మాయ చేసింది!

ఈ ఏడాది శాస్త్రవేత్తలు గుర్తించిన ఓ రకం కీటకం అందరినీ మాయ చేసింది. ఎందుకంటే అదిఅచ్చం ఆకులాగే ఉంటుంది. ఈ జీవి కాట్యాడిడ్ పురుగుల జాతిలో కొత్తది. దాని శరీరం, కాళ్లు.. శరీరభాగాలన్నీ చిగురుటాకుల్లాగే ఉంటాయి. కనుమాయ చేసేలా ఉన్న ఇది శాస్త్రవేత్తల కళ్ల నుంచీ ఇప్పటి వరకూ తప్పించుకుంది. చివరికి ఈ ఏడాదిలో మాత్రం దొరికిపోయింది. మలేసియాలో బోర్నియోలో ఈ వింత పురుగును గుర్తించారు. ఆకులు అలముల మధ్యలో ఉన్న దీన్ని పరిశీలనగా చూస్తే తప్ప ఇది జీవన్న విషయం ఎవ్వరికీ తెలియదు. వీటిల్లో ఆడకీటకాలు ఇలా గులాబిరంగులో నిగనిగలాడుతూ ఉంటాయి. మగవి ఆకుపచ్చ రంగులో ఆకులాగే ఉంటాయి.



ఎమోజీల సందడి..

అలరించింది!

ఈ ఏడాది వచ్చిన, పిల్లలకు ఎక్కువగా నచ్చిన.. యానిమేషన్ సినిమా 'ది ఎమోజీ'. ఫోను, మేసేజింగ్ యాప్‌ల్లో మనం ఎక్కువగా ఎమోజీల్ని వాడేస్తుంటాం. వాటికే నోరుంటే అవి మాట్లేడేస్తే ఎలాగుంటుంది? అదే ఈ సినిమాలో చూడొచ్చు. దీనిలో హీరో ఎమోజీ జీన్. తోటి ఎమోజీలన్నీ ఒక్కొక్క హావ భావాన్నే పలికిస్తే తాను మాత్రం చాలా రకాల హావ భావాల్ని పలికిస్తుంది. అయితే అదే తన గొప్పదనం అని గుర్తించకుండా పక్కవాటిలా మారాలనుకుంటుంది. అందుకు కోడ్ కనిపెట్టడం, చివరికి తనలా ఉండటమే ప్రత్యేకత అని తెలుసుకోవడం కథ. అయితే ఎమోజీ బొమ్మలు మాట్లాడుకోవడం, వాటి హావభావాలు, వేషధారణ... చూస్తుంటే అన్నీ భలే గమ్మత్తుగా అనిపిస్తాయి. అందుకే ప్రపంచ దేశాలన్నీ ఈ సినిమాని ఆసక్తిగా చూశాయి. సోనీ పిక్చర్స్ తీసిన ఈ సినిమాలో వేషధారణలు తమాషాగా ఉన్నాయి. అలాంటివి ధరించి కొంత మంది వీధుల్లో ఒక్కచోట చేరారు. గిన్నిస్ రికార్డు కొట్టారు.



ఎంత పనిచేసింది!

భయపెట్టింది!

ఈ ఏడాది కంప్యూటర్లు, ఫోన్లలో పిల్లల్ని భయభ్రాంతులకు గురిచేసిన గేమ్ బ్లూవేల్. బ్లూవేల్ ఛాలెంజ్ పేరుతో ఇది ఆటగాళ్లను ఆత్మహత్య చేసుకునేటట్లు ప్రేరేపించి వారి జీవితాల్ని బలితీసుకుంటుంది. నిజానికి ఈ బ్లూవేల్ డౌన్‌లోడ్ చేసుకుని ఆడే ఆట కాదు. సాఫ్ట్‌వేర్ కూడా కానే కాదు. ఇంటర్నెట్‌కు ఆకర్షితులైన పిల్లలకు ప్రత్యేక స్నేహితులుగా పరిచయం చేసుకుని రహస్యంగా ఆన్‌లైన్ ఛాలెంజ్‌లు ఇస్తుంది. బ్లేడుతో చేతిపై చిత్రాలు గీసుకోవడం లాంటి హింసతో కూడిన టాస్క్‌లతో ప్రాణాలు తీసేస్తుంది. ఈ ఏడాదే వచ్చిన ఈ ఆట కొంత మంది ప్రాణం తీసి వారి ఇంట్లో వారికి తీరని వేదనను మిగిల్చింది. తల్లిదండ్రుల్ని ఎక్కువ కలవర పెట్టిన ఈ గేమ్ ఈ ఏడాది మనల్ని చాలానే భయపెట్టేసింది. ఈ ఆటను నిషేధించే స్థాయికి తీసుకెళ్లింది.



బహుమతులు అందుకున్న మీసేవ కేంద్రాల నిర్వాహకులు

టీ-వ్యాలెట్‌ను విస్తరింపజేసినందుకు బహుమతులు

మామడ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ లావాదేవీల కోసం రూపొందించి టీ-వ్యాలెట్ యాప్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసికెళ్లిన జిల్లాలోని ముగ్గురు మీసేవ కేంద్రం నిర్వాహకులకు నగదు బహుమతిని అందజేశారు. హైదరాబాద్‌లో శనివారం జేఎన్‌టీయూ బహుమతుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఎక్కువ మందికి యాప్ గురించి వివరించి మొదటి స్థానంలో నిలిచిన కడెం మీసేవ కేంద్రం నిర్వాహకుడు ఇస్లావత్ రాజేష్ రూ.15 వేలు, రెండో స్థానంలో ఉన్న ఖానాపూర్ మీసేవ కేంద్రం ప్రతినిధి అబ్దుల్ కలీల్‌కు రూ.10 వేలు, సారంగాపూర్ కేంద్రం నిర్వాహకుడు శివాగౌడ్‌కు రూ.5 వేల నగదును ఈఎస్‌డీ కమిషనర్ వెంకటేశ్వర్‌రావు అందించారు. జిల్లా వ్యాప్తంగా పలు మీసేవ కేంద్రం నిర్వాహకులు టీవ్యాలెట్‌ను ప్రజల చెంతకు చేరవేయడంలో ప్రగతి కనబర్చడంతో రాష్ట్రంలో నిర్మల్ జిల్లా రెండో స్థానంలో నిలిచింది. ఇందుకు గానూ ప్రత్యేకంగా షీల్డ్ బహుకరించారు. జిల్లా ఎలక్ట్రానిక్ మేనేజరు నదీం టీ-వ్యాలెట్ ప్రజల చెంతకు చేరేలా మీ సేవ కేంద్రాల నిర్వాహకులను ప్రోత్సహించడంతో జిల్లాకు రాష్ట్రంలో గుర్తింపు వచ్చింది.

ట్రిపుల్ తలాక్ మతపరమైన అంశం కాదు

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: ట్రిపుల్ తలాక్ మతపరమైన అంశంకాదని, మహిళల లింగవివక్షతను చాటే విషయమని కృష్ణ, గోదావరి జలాల కమిటీ రాష్ట్ర కన్వీనర్ రావుల రాంనాథ్ ప్రకటనలో అన్నారు. ట్రిపుల్ తలాక్‌ను నియంత్రించడానికి కేంద్రం చట్టం తీసుకురావటం అభినందనీయమన్నారు. దీనివల్ల ముస్లిం మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. ట్రిపుల్ తలాక్ పేరిట కొంతమంది చిన్నచిన్న కారణాలతోనే ముస్లిం మహిళలను ఇబ్బందులకు గురిచేశారని గుర్తుచేశారు. కేంద్రం నిర్ణయంపై దేశవ్యాప్తంగా ముస్లిం మహిళలు హర్షం వ్యక్తంచేస్తుంటే ఎంఐఎం పార్టీ కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వ్యతిరేకించడం విడ్డూరమన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: 2018 సంవత్సరం జయప్రదం కావాలంటే..., లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంప్రదాయరీత్యా 2018ని ఎలా స్వాగతించాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: సామాన్యుడు (జగపతిబాబు).

సాయంత్రం

04-30: పుష్పకవిమానం (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...) కమల్‌హసన్, రేవతి, ఊర్వశి నటించిన 'ఆడవాళ్ళకు మాత్రమే' - చిత్ర విశేషాలు, 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: ఇట్స్ టైమ్ టు పార్టీ 2018 (గ్రాండ్ ఈవెంట్) న్యూఇయర్ స్పెషల్ నవ్వుల నజరానా...

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 క్రిరాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శ్రీ కనక మహాలక్ష్మీ రికార్డింగ్ డాన్స్ ట్రూప్'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ.6:00)
- ★ మానస (ఉ.6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ.7:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:00, 1:00, సా.6:00, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.12:30, 1:30, సా.6:30, రా.08:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.2:00, రా.7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవి (ఉ.9:30, మ.2:30, 3:30, రా.7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ అమృతం చిరుధాన్యాలు స్పెషల్ (రా.11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మధురానగరిలో (శ్రీకాంత్, నిరోషా) 10-00: మార్నింగ్ షో: బ్రహ్మాచారి (ఏఎన్నార్) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మగ మహారాజు (చిరంజీవి) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: రాజ్‌కుమార్ (శోభన్‌బాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: నర్తనశాల (ఎన్టీఆర్, సావిత్రి) 10-00: సూపర్‌మస్తీ: వండర్‌ఫుల్ ఈవెంట్.

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఆకుకూర చిరుధాన్యాల పూరీ & బుల్గుర గోధుమ బెర్రీ క్రేప్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి - బొహేమియన్ సాస్ & ఆనియన్ రింగ్స్, ఉ.9.30: గోరు ముద్దలు - సూజీ & బ్రెడ్ పిజ్జా, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - కోకోనట్ కాజు మైసూర్ పాక్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - తెలగపిండి ఎండు రొయ్యలు కూర & రొయ్యల కారం, ఉ.11.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా ముర్గ్, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం (న్యూ ఇయర్ స్పెషల్స్), మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - పొటాటో వీల్స్, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - పుట్నాలపిండి పాపిడి & స్వీట్ ఊతప్పం, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - మఖనీ ఔర్ పన్నీర్ మఖ్‌మలీ, సా.3.30: కారాలు, పొడులు - మెంతి గసాల కారం పొడి & మెంతి రోటి పొడి, సా.4.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా ముర్గ్, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఖీమ సమోసా, రా.7.45: డైట్ మెనూ - మష్రూమ్ ఆమ్లెట్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల చాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వైద్యరంగం@2017, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి దేవస్థానం, కల్పాతి అగ్రహారం, పాలక్కడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ నందీశ్వరస్వామి దేవస్థానం, రాయచూర్, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వైద్యరంగం@2017, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 31-12-2017

SVBC (TTD) — **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వేదసూక్తం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 నరసింహ దివ్యక్షేత్రాలు, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ ఆలయం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 లైవ్ నామసంకీర్తనం.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 9-00 వారఫలం, 10-00 వైకుంఠవైభవం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనక ధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 అదృష్టం-2018, 8-30 వైకుంఠవైభవం, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 స్వాగతం-2018 (లైవ్).

జీ తెలుగు — **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 10-00 సినిమా: సుప్రీమ్, 9-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **మధ్యాహ్నం:** 01-00 సినిమా: రారండోయ్ వేడుక చూద్దాం, 04-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017 , **సాయంత్రం:** 06-00 సినిమా: శ్రీమంతుడు, **రాత్రి:** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా — **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్ట్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 09-00 సినిమా: సింగం-3, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: జనతా గ్యారేజ్, 04-00 సినిమా: మన్యం పులి, **సాయంత్రం:** 07-00 సినిమా: ఫిదా, 10-00 సాహో రే 2018.

జెమినీ — **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 స్పెషల్ ప్రోగ్రామ్, 08-30 సినిమా: కిట్టు ఉన్నాడు జాగ్రత్త, **మధ్యాహ్నం:** 11-20 సినిమా: అల్లుడు శీను, 02-25 సినిమా: టెంపర్, **సాయంత్రం:** 05-30 సినిమా: పైసా వసూల్, **రాత్రి:** 08-30 ఫిదా: మీ ఫేవరేట్ స్టార్‌తో.., 09-30 బ్లాక్ బాస్టర్, 10-30 హ్యాపీ హ్యాపీ 2018.

HBO — ఉదయం: 06-14 స్టార్ ట్రెక్, 08-19 బీతోవెన్, 09-57 ది డిక్టేటర్, 11-23 ఐరన్‌మ్యాన్, మధ్యాహ్నం: 01-36 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 03-19 మడ్‌గాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా, సాయంత్రం: 04-58 ది డార్క్‌నైట్ రైజెస్, రాత్రి: 08-00 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, 10-43 జి.ఐ.జో :రిటాలియేషన్.

STAR MOVIES — **ఉదయం:** 06-16 పెర్సి జాక్సన్: సీ ఆఫ్ మాన్‌స్టర్స్, 08-23 ది అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, 10-30 జుమాంజి, **మధ్యాహ్నం:** 12-40 జూటోపియా, 02-46 ట్రోల్స్, **సాయంత్రం:** 04-34 ఇండిపెండెన్స్‌డే :రిసర్జెన్స్, రాత్రి: 07-06 కుంగ్ ఫూ పాండా 3, 09-00 రోగ్ వన్: ఎ స్టార్ వార్స్ స్టోరీ, 11-48 ఛాపి.

SONY PIX — ఉదయం: 06-00 ది గార్డియన్, 07-50 2012, 11-15 ది షాలోస్, మధ్యాహ్నం: 01-00 ది మమ్మీ రిటర్న్స్, 03-51 బిగ్ హీరో 6, సాయంత్రం: 06-03 ది కరాటే కిడ్, రాత్రి: 09-14 లూసి, 11-00 హిట్స్.

StarGOLD — ఉదయం: 05-30 లిటిల్ కృష్ణ 3: ది వండరస్ ఫీట్స్, 07-30 సింగం రిటర్న్స్, 10-35 సర్దార్‌జీ 2, మధ్యాహ్నం: 01-35 హౌస్‌ఫుల్ 2, సాయంత్రం: 05-00 సన్ ఆఫ్ సర్దార్, రాత్రి: 07-55 సింగం, 11-00 బజరంగీ బాయ్‌జాన్.

వరినారు పెంపకంలో జాగ్రత్తలు



యాసంగి వరినారు పెంపకంలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను కంపసాగర్ కేవీకే శాస్త్రవేత్త శంకర్ సూచించారు. యాసంగిలో నారుమడికి ప్రత్యేక శ్రద్ధ అవసరం. నారుమడిని 10-12 రోజుల వ్యవధిలో మూడు దఫాలుగా దమ్ముచేసి చదును చేసుకోవాలి. రెండు గుంటల నారుమడికి 2 క్వింటాళ్ల కోళ్ళ ఎరువు లేదా వర్మి కంపోస్ట్ వేసి కలియదున్నాలి. దీనివల్ల చలి వాతావరణంలో కూడా నారు ఎదుగుదల బాగా ఉంటుంది.

విత్తనశుద్ధి: కిలో విత్తనానికి 3 గ్రా. కార్బండాజిమ్ కలిపి విత్తనశుద్ధి చేయాలి. తడి విత్తనానికి దంప నారుమడి అయితే లీటర్ నీటికి 1 గ్రా. కార్బండజిమ్ కలిపిన ద్రావణంలో విత్తనాలను 24 గంటలు నానబెట్టి ఒక రోజు మండె కట్టుకోవాలి. ఖరీఫ్‌లో పండించిన విత్తనాలను వెంటనే యాసంగిలో సాగు చేసే పక్షంలో, నిద్రావస్థను గమనించి విత్తుకోవాలి. నిద్రావస్థను తొలగించేందుకు లీటర్ నీటికి 6.6 మి.లీ. గాఢ నత్రికామ్లం కలిపిన ద్రావణంలో విత్తనాలను నానబెట్టాలి.

ఎరువుల యాజమాన్యం: రెండు గుంటల నారుమడికి 2 కిలోల నత్రజని చొప్పున.. కిలో విత్తనం చల్లే ముందు, మరో కిలో విత్తిన 12-14 రోజులకు వేయాలి. 2 కిలోల భాస్వరం, కిలో పొటాష్‌నిచ్చే ఎరువులు దమ్ములోనే వేయాలి.

రాత్రి వేళ్లలో ఉష్ణోగ్రతలు చాలా తక్కువగా ఉన్నప్పుడు.. నార్లు ఎర్రబడుతుంటాయి. దీనిని అధిగమించేందుకు వరి నారు మళ్ల పక్కన కర్రలు పాతి, పాలిథీన్ షీట్ లేదా ప్లాస్టిక్ సంచులతో కుట్టిన పట్టాలను రాత్రి వేళ కప్పి, ఉదయాన్నే తీసేయాలి. చలి ఎక్కువగా ఉన్నప్పుడు నారుమడిలో రాత్రి వేళ నీరు నిండుగా ఉంచి, తెల్లవారుజామున తీసేసి కొత్త నీరు పెట్టాలి. యాసంగిలో కాండంతొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి నారుదశ నుండి సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. నారు తీయడానికి వారం రోజుల ముందు రెండు గుంటల నారుమడికి (200 చ.మీ.) కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 800 గ్రాములు వేయాలి. ఈ చర్యల ద్వారా నారు చలి వాతావరణాన్ని తట్టుకొని, ఆరోగ్యంగా పెరిగి 25-30 రోజులలో, 3 ఆకులతో నాటు వేసే దశకు వస్తుంది. రబీలో జింక్ లోప లక్షణాలు కన్పిస్తే.. నివారణకు జింక్‌సల్ఫేట్ 2 గ్రా., లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, త్రిపురారం

వ్యవసాయ పరిజ్ఞానం- క్విజ్

1. కింది పోషక ధాతువుల్లో పంట మొక్కలు, పండ్ల వృక్షాలకు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం లేని సూక్ష్మపోషకం?
ఎ) మాంగనీసు బి) బోరాన్
సి) సోడియం డి) సున్నం

2. ఖనిజాలు అనేవి ముఖ్యంగా?
ఎ) పంటల సాగుకు అవసరమైనవి
బి) పునరుత్పత్తి చేయలేనివి
సి) పరిశ్రమాభివృద్ధికి డి) ఏదీకాదు

3. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం ఉన్న ప్రాంతం?
ఎ) దక్కను పీఠభూమి బి) జైసల్మేర్
సి) అనంతపురం డి) జోధ్‌పూర్

4) పొగమల్లె బెడద లేకుండా చేసేందుకు శాశ్వత నివారణ చర్య ఏది?
ఎ) వేసవి లోతు దుక్కులు చేసి 2, 3 సంవత్సరాలు పంటమార్పిడి చేయాలి
బి) లోతుదుక్కులు చేసి వంగ టొమాటోతో పంట మార్పిడి చేయాలి
సి) లోతు దుక్కులు చేయాలి
డి) పంట విరామం పాటించాలి

5. సూక్ష్మజీవులను ఉపయోగించి కాలుష్య కారకాలను నిర్మూలించే విధానాన్ని ఏమంటారు?
ఎ) బయో అక్యుమలేషన్ బి) బయోలాజికల్ కంట్రోల్ సి) బయోరెమిటేషన్
డి) బయోమ్యాగ్నిఫికేషన్

6. తెలంగాణ ప్రాంతంలో ఎక్సాలి పంటగా చెరకు నాటేందుకు అనువైన సమయం?
ఎ) ఆగస్టు నుండి సెప్టెంబరు బి) డిసెంబరు నుండి జనవరి సి) జనవరి నుండి మార్చి
డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు

7. నువ్వు పంటకు అనువైన సమయం ఏది?
ఎ) వర్షాకాలం బి) మాఘీ పంటకాలం
సి) చలికాలం డి) వేసవికాలం

8. కర్బూజ సాగుకు నేల ఉదజని సూచిక ఎంతుండాలి?
ఎ) 5.5 కంటే తక్కువ బి) 6.0 నుండి 7.0 వరకు మిక్కిలి అనుకూలం సి) 8.5 కంటే ఎక్కువ
డి) 4.0 నుండి 5.0 వరకు మిక్కిలి అనుకూలం

9. అగాకర జాతి మొక్కల ప్రత్యుత్పత్తి ఎలా?
ఎ) విత్తనం ద్వారా బి) 5 కణుపులున్న కొమ్మల ద్వారా సి) దుంపల ద్వారా
డి) వీలును బట్టి అన్ని విధానాలలో

సమాధానాలు

1) సి 2) బి 3) బి 4) ఎ 5) సి
6) బి 7) డి 8) బి 9) డి

కూర్పు: గొంటుముక్కల రామయ్య



సీనియర్స్‌లో రన్నర్‌గా మిమ్స్ మంచిర్యాల జట్టు



జూనియర్స్‌లో విజేత ఎస్ఆర్ఆర్ జూనియర్ కళాశాల మంచిర్యాల జట్టు



జూనియర్స్ రన్నర్స్ శ్రీచైతన్య జూనియర్ కళాశాల ఇంద్రవెల్లి జట్టు

విజేతలుగా ఆర్జీయూకేటీ బాసర, ఎస్ఆర్ఆర్ మంచిర్యాల

- ముగిసిన జిల్లాస్థాయి 'ఈనాడు-ఛాంపియన్' క్రికెట్ పోటీలు
- ప్రణాళిక, కష్టపడే తత్వంతోనే అభివృద్ధి
- సాయి వైకుంఠ ట్రస్టు అధ్యక్షుడు డా.రవికిరణ్ యాదవ్

ఆదిలాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా మైదానంలో నాలుగు రోజులుగా ఈనాడు, నారాయణ విద్యాసంస్థల సహకారంతో జరుగుతున్న స్ప్రైట్ ఈసీసీ 2017 కప్ క్రికెట్ పోటీలు శనివారం ముగిశాయి. ఎంతో ఉత్సాహంగా ఆడిన క్రీడాకారులు అభిమానులను అలరించారు. సీనియర్స్ విభాగంలో ఆర్జీయూకేటీ, జూనియర్స్ విభాగంలో ఎస్ఆర్ఆర్ జూనియర్ కళాశాల మంచిర్యాల జట్లు విజేతలుగా నిలిచి రీజినల్ పోటీలకు వెళ్లనున్నాయి. మిమ్స్ మంచిర్యాల, శ్రీచైతన్య జూనియర్ కళాశాల ఇంద్రవెల్లి జట్లు రన్నర్లుగా నిలిచాయి. విజేతలకు జిల్లా స్పాన్సర్ సాయి వైకుంఠ ట్రస్టు అధ్యక్షుడు డా.రవికిరణ్ యాదవ్, రీజనల్ స్పాన్సర్స్ సుధాకర్ పైప్స్ ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మహేష్‌రెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోరెడ్డి పార్థసారథి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు దారట్ల జీవన్‌లు బహుమతులు అందజేశారు.



కప్‌లు, జ్ఞాపికలు

కష్టపడితేనే ఫలితం

ముగింపు ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన డా.రవికిరణ్ యాదవ్ మాట్లాడుతూ పక్కా ప్రణాళిక, కష్టపడే తత్వం, పోరాట పటిమ ఉన్నవారు ఏ రంగంలోనైనా విజయాలు సాధిస్తారని పేర్కొన్నారు. అలాంటి గుణాలను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. ఒకరోజులో ఎవరూ సచిన్ తెందూల్కర్ కాలేరని, ఆయన కష్టపడి 25 ఏళ్లు భారతానికి క్రికెట్ రంగంలో సేవలందించిన భారతరత్న అని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా శారీరక ధారుఢ్యంలో ముందుందని, ఈ గడ్డనుంచి ఎందరో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందన్నారు.



మాట్లాడుతున్న జిల్లా స్పాన్సర్ సాయి వైకుంఠ ట్రస్టు అధ్యక్షుడు డా.రవికిరణ్ యాదవ్, వేదికపై రీజనల్ స్పాన్సర్స్ సుధాకర్ పైపులు ఆదిలాబాద్ ఇన్‌ఛార్జి మహేష్‌రెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోరెడ్డి పార్థసారథి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు దారట్ల జీవన్

తిరుగులేని ఆర్జీయూకేటీ బాసర

సీనియర్స్‌లో జరిగిన తుదిపోరు పూర్తిగా ఏకపక్షంగా సాగింది. ఆర్జీయూకేటీ బాసర అన్నీ అంశాల్లో అధిపత్యాన్ని కొనసాగించి మిమ్స్ మంచిర్యాల జట్టుపై విజయఢంకా మోగించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్జీయూకేటీ నిర్ణీత 10 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 85 పరుగులు చేసింది. ఓపెనర్ శివ ప్రసాద్ ఒక్కడే 17 పరుగులు చేసి రాణించాడు. లక్ష్యఛేదనకు దిగిన మిమ్మ్ మంచిర్యాల జట్టు ఓవర్లు ముగిసేసరికి 7 వికెట్లకు 46 పరుగులు మాత్రమే చేసింది. శివసాయి, గౌస్‌పాషాలు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి ఆర్జీయూకేటీ బాసర జట్టును గెలిపించారు.

ఉత్కంఠపోరులో ఎస్ఆర్ఆర్ మంచిర్యాల

ఎస్ఆర్ఆర్ జూనియర్ కళాశాల మంచిర్యాల జట్టు శ్రీచైతన్య జూనియర్ కళాశాల ఇంద్రవెల్లి జట్ల మధ్య జరిగిన తుదిపోరు ఉత్కంఠంగా కొనసాగింది. గెలుపు ఇరుజట్ల మధ్య దోబుచులాడింది. చివరికి ఎస్ఆర్ఆర్ మంచిర్యాల జట్టు 9 పరుగుల తేడాతో విజయాన్ని సాధించింది. మొదటగా బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్ఆర్ మంచిర్యాల జట్టు 10 ఓవర్లలో 84 పరుగులు చేయగా, శ్రీచైతన్య ఇంద్రవెల్లి 75 పరుగులు చేసి ఓడింది.

కువైట్‌లో ఘనంగా సాయి శత సమాధి ఉత్సవాలు

ప్రత్యేక పూజలు జరిపించిన జిల్లా అర్చకుడు

మంచిర్యాల సాంస్కృతికం, న్యూస్‌టుడే: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీగడప ఉషాదేవి షిర్డి సాయిబాబా ఆలయ అర్చకుడు సాయిశ్రీనివాస్ కువైట్‌లో సాయినాథుని శత సమాధి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు జరిపించారు. మీనా అబ్దుల్లా కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో సాయి పూజ, భజనలు చేయిస్తూ అక్కడి భక్తులను ఆకట్టుకున్నారు. తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా ఇక్కడ స్థిరపడ్డ తెలుగువారు అత్యంత వైభవోపేతంగా సాయినాథుని కార్యక్రమాలు నిర్వహించడం, పూజలు చేసేందుకు తనను ఆహ్వానించడం సంతోసంగా ఉందని 'న్యూస్‌టుడే'తో సాయిశ్రీనివాస్ తన ఆనందాన్ని పంచుకున్నారు. మరో వారం రోజులపాటు మరో రెండు దేశాల్లో సాయినాథుని భజన కార్యక్రమాలకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి ప్రముఖ రచయిత జొన్నవిత్తుల ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



సాయినాథుడు, శివలింగానికి అభిషేకం చేస్తున్న జిల్లా అర్చకులు సాయిశ్రీనివాస్

ఘనంగా బాజీరావ్ బాబా సప్తాహ వేడుకలు

భారీ సంఖ్యలో తరలివచ్చిన జనం

జైనథ్, న్యూస్‌టుడే: జైనథ్ మండలంలోని కంఠ గ్రామంలో శనివారం ఆధ్యాత్మిక గురువు బ్రహ్మనిష్ట సద్గురు బాజీరావ్ బాబా సప్తాహ ముగింపు వేడుకలను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. అలంకరించిన ఎడ్లబండిపై చిన్నారులను దేవతామూర్తులుగా దుస్తులు ధరించి బాబా పల్లకిలో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు చేశారు. బాబా పల్లకీకి మహిళలు మంగళ హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఆధ్యాత్మిక గురువు బాజీరావ్ మహారాజ్ ప్రవచనాలను వక్తలు చదివి వినిపించారు. మహిళలు భక్తి శ్రద్ధలతో నృత్యాలు చేస్తూ కోలాటమాడారు. భక్తులు భక్తి పారవశ్యంతో భజనలు చేస్తూ పాటలు పాడారు. కాలదహీహండీ నిర్వహించి, హరిపాట్ గావించారు. అనంతరం గ్రామస్థులు ఏర్పాటు చేసిన అన్నదానంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పాడి పంటలతో, సుఖశాంతులతో ప్రజలు ఉండాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆధ్యాత్మికత వైపు నడవాలని ఏళ్లుగా సప్తాహ నిర్వహిస్తున్నట్టు గ్రామస్థులు పేర్కొన్నారు. సర్పంచి వైద్య రమేష్, ఎంపీటీసీ సభ్యుడు రావుత్‌రాజు, బోయర్ ప్రదీప్, ఊషన్న, బాజీరావ్ భక్త బృందం, యూత్ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



ప్రవచనాలు బోధిస్తున్న బాబా శిష్యులు



ఎడ్లబండిపై చిన్నారులను దేవతామూర్తులుగా ఊరేగిస్తున్న దృశ్యం

ఖానాపూర్

నేడు రాయిసెంటర్ల వార్షికోత్సవం

ఉట్నూరు: గోండ్వానా పంచాయతీ రాయిసెంటర్ల వార్షికోత్సవం నేడు (ఆదివారం)ఉదయం 10 గంటలకు ఉట్నూరు పీఎమ్మార్సీలో నిర్వహించనున్నట్లు జిల్లా సార్‌మేడీ మెస్రం దుర్గుపటేల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని రాయిసెంటర్ల సార్‌మేడీలు, కార్యవర్గ సభ్యులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఇంద్రానగర్‌లో పారిశుద్ధ్య పనులు

ఖానాపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: ఖానాపూర్ పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో శనివారం పలుచోట్ల పారిశుద్ధ్య పనులు చేపట్టారు. మురుగుకాల్వల్లో పేరుకుపోయిన పూడికను తొలగించారు. గ్రామపంచాయతీ సూపర్‌వైజర్ మానాల శంకర్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయం కార్యవర్గం ఎన్నిక

ఉట్నూరు: ఉట్నూరులోని హరిహర సుత అయ్యప్పస్వామి ఆలయం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రాథోడ్ భీంరావు, కృష్ణస్వామి, గౌరవ అధ్యక్షుడు ఆడె ధన్‌లాల్, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అంజయ్య, రవి చందర్‌గౌడ్, తిరుపతిరెడ్డి, నారాయణరెడ్డి, నందిరెడ్డి, రాజ్‌కుమార్, సంయుక్త కార్యదర్శులు పవార్ అశోక్, శ్రీనివాస్‌రావు, చంద్రశేఖర్, రాజన్న, రమేష్, సంతోష్‌రెడ్డి, యాదగిరిగౌడ్, సలహాదారులు దీపక్‌దూబె, నాగభూషణం, రాథోడ్ ప్రకాష్, ప్రభాకర్, ప్రచార కార్యదర్శులు గెడం మారుతి, రవి, కార్యవర్గ సభ్యులు దత్త, రమణ, తులసీ, రవీందర్, శ్రీనివాస్, రెడ్డిశ్రీధర్, చారి, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



మహిళకు ఆర్థిక సహాయం అందజేస్తున్న కోట్నాక్ రమేష్

'ఆదివాసీల పోరాటం న్యాయమైనదే'

ఉట్నూరు: లంబాడీ గిరిజనులను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని, తమ హక్కులను కాపాడాలని ఆదివాసీలు చేస్తున్న పోరాటం ముమ్మాటికీ న్యాయమైనదేనని మాజీ మంత్రి తనయుడు కోట్నాక్ రమేష్ పేర్కొన్నారు. ఆదివాసీల డిమాండ్లను నెరవేర్చే వరకు ప్రభుత్వం గిరిజన రిజర్వేషన్లను పెంచొద్దని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన హింసాత్మక సంఘటనలో మృతిచెందిన అబ్దుల్‌ఫారూఖ్, గాయపడిన సోయం జుగాదిరావు, చాకటి బాపురావు కుటుంబసభ్యులను శనివారం ఆయన పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఆరు శాతం రిజర్వేషన్లు గిరిజనులకు ఇస్తున్న దాని ఫలాలు ఒకే వర్గానికి దక్కుతున్నాయని ఆదివాసీల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేంతవరకు ప్రభుత్వం గిరిజన రిజర్వేషన్లను 10శాతానికి పెంచొద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నాయకులు కౌసర్, మహ్మదుల్లా తదితరులు పాల్గొన్నారు.

టీవాలెట్ విస్తరణలో జిల్లాకు రెండోస్థానం

కడెం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రూపొందించిన టీవాలెట్‌ను విస్తరించడంలో మీసేవాకేంద్రాలు విశేష కృషిచేశాయి. మీసేవాకేంద్రాల నిర్వాహకులు టీవాలెట్‌ను ఎక్కువమంది చరవాణిల్లో డౌన్‌లోడ్ చేసుకునేలా ప్రోత్సహించి వారికి అవగాహన కల్పించారు. నగదురహిత లావాదేవీలు నిర్వహించేందుకు టీవాలెట్‌ను విస్తరించారు. అలా నిర్మల్ జిల్లాలోని మీసేవాకేంద్రాలు చేసిన కృషితో టీవాలెట్ విస్తరణలో జిల్లా రెండోస్థానంను పొందింది. అందులో జిల్లాలోని కడెం భవాని మీసేవా కేంద్రం నిర్వాహకుడు ఇస్లావత్ రాజేష్ నాయక్, ఖానాపూర్‌కు చెందిన అబ్దుల్ ఖలీల్, సారంగాపూర్ మండలానికి చెందిన ఎస్.శివప్రసాద్ గౌడ్‌లు మొదటి మూడు స్థానాలను దక్కించుకున్నారు. వీరికి శనివారం హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో మీసేవా కమిషనర్ జి.టి.వెంకటేశ్వర్ నుంచి బహుమతులను అందజేశారు.

రెండు వర్గాల ఐక్యతకు ప్రభుత్వం చొరవ చూపించాలి

జన్నారం, న్యూస్‌టుడే: గత కొంతకాలంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు సామాజిక వర్గాల మధ్య జరుగుతున్న పోరుకు చరమగీతం పాడి ఐకమత్యంగా ఉండేలా ప్రభుత్వం చొరవ చూపించాలని సీపీఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. జన్నారంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అమాయక గిరిజనులు ఇప్పుడు జైల్లో ఊసలు లెక్కబెట్టాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి స్పందించి అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పోతు శంకర్, కె.లింగన్న, బుచ్చయ్య, బి.కిషన్, కె.అశోక్, పి.లింగన్న, డి.లక్ష్మి, ఏ.రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతన్నకు అండగా వ్యవసాయ సహకార సంఘం

రూ.2.68 కోట్ల ధాన్యం కొనుగోలు

కడెం, న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో రైతులు పండించిన వరి కొనుగోలుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అండగా నిలిచింది. ఐకేపీ సిబ్బంది సమ్మెలో ఉండడంతో ఇదివరకటిలా మహిళాసంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయలేదు. దీంతో ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలే రైతులకు ఉపకరించాయి. ఖరీఫ్‌లో పండించిన సన్నరకం ధాన్యంను రైతులు బయటి మార్కెట్‌లో వ్యాపారులకే అమ్ముకున్నారు. దొడ్డురకం వరికి మాత్రం బయట మద్దతు ధర లేకపోవడంతో రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించారు. గతంలో ఐకేపీ కేంద్రాలు ఎక్కువ గ్రామాల్లో ఏర్పాటు చేసేవారు. ఈసారి ఆ కేంద్రాలు లేకపోవడంతో సింగిల్‌విండో ద్వారానే కొనుగోళ్లు జరిగాయి.

నాలుగు కేంద్రాలు..

రూ.2.68కోట్ల కొనుగోళ్లు..

కడెం, దస్తురాబాద్ మండలాల్లో కలిపి కడెం సింఘిల్‌విండో (సహకార సంఘం) ఆధ్వర్యంలో నాలుగు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేశారు. కడెం మండలంలోని లింగాపూర్, పాండ్వాపూర్, దస్తురాబాద్ మండలంలోని పెర్కపల్లి, రేవోజిపేట గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేశారు. పెర్కపల్లికి అనుబంధంగా దస్తురాబాద్‌లో, రేవోజిపేటకు బుట్టాపూర్‌లో, లింగాపూర్‌కు మద్దిపడిగలోను రైతులకు అందుబాటులో కాంటాలు ఏర్పాటుచేసి కొనుగోళ్లు చేశారు. అక్కడ కొనుగోలు చేసిన బస్తాలను అధికారికంగా ఏర్పాటుచేసిన కేంద్రాల లెక్కలో కలిపారు. అయితే అధికారికంగా ఏర్పాటుచేసిన నాలుగు కేంద్రాల ద్వార రూ.2,68,29,660విలువైన దొడ్డురకం ధాన్యంను కొనుగోలు చేశారు. మొత్తం 656 మంది రైతుల నుంచి 42185బస్తాల ధాన్యం కొనుగోలు చేశారు. నాలుగు కేంద్రాల్లోను కొనుగోళ్లు ముగిశాయి. దొడ్డురకం ధాన్యంను క్వింటాలుకు రూ. 1590చొప్పున కొనుగోలు చేశారు. రైతులకు అందుబాటులో మద్దతుధర దొరికేలా సింగిల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయడంతో రైతులకు మేలు కలిగింది. ఐకేపీ కేంద్రాలు ఏర్పాటుచేయకపోయినా ఈకేంద్రాలు రైతులు ధాన్యం అమ్ముకునేందుకు ఉపకరించాయి. కేంద్రాల్లో కొనుగోలును శుక్రవారంతో ముగించారు. కొనుగోలు చేసిన బస్తాలను ఎప్పటికపుడు అధికారుల ఆదేశాలమేరకు రైసు మిల్లులకు తరలించారు.

కేంద్రం	కొనుగోలు చేసిన బస్తాలు	రైతులు
పాండ్వాపూర్	16143	215
లింగాపూర్	9785	197
పెర్కపల్లి	8954	160
రేవోజిపేట	7303	84



కొనుగోలు కేంద్రంలో తూకం వేస్తున్న దృశ్యం

అందరి సహకారంతోనే..

- చుంచు భూమన్న, విండో చైర్మన్



కడెం, దస్తురాబాద్ మండలాల్లో ఖరీఫ్‌లో రైతులు పండించిన దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు ఏర్పాటుచేసిన కేంద్రాలు అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించాం. నాలుగుకేంద్రాలు ఏర్పాటుచేసి కొనుగోలు చేశాం. రైతులందరి ధాన్యంను తమ కేంద్రాల్లోనే కొనుగోలు చేశాం. రూ.2.68కోట్ల ధాన్యంను కొనుగోలు చేయడానికి సిబ్బంది చాలా కృషిచేశారు. రైతులకు డబ్బులు వారివారి ఖాతాల్లో జమఅయ్యేలా చూస్తున్నాం.

ప్రత్యేక ఉపాధ్యాయుడిగా ప్రస్థానం.. రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలు

పదవీ విరమణ పొందిన అశోక్‌రెడ్డి

కడెం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సంఘాల్లో పెద్దదిగా చెప్పుకునే పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘానికి ఉమ్మడి రాష్ట్రంలో అధ్యక్షుడిగా ఏనుగు అశోక్ రెడ్డి ఆదివారం పదవీ విరమణ పొందుతున్నారు. ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు స్పెషల్ టీచర్ల నియామకం చేపట్టారు. ఏశిక్షణాలేకుండానే నేరుగా ప్రత్యేక ఉపాధ్యాయులను తీసుకుని నెలకు వేతనం రూ.398తో ఉపాధ్యాయులను నియమించారు. అలా ఉపాధ్యాయునిగా నియామకం అయిన అశోక్ రెడ్డి రాష్ట్రస్థాయి సంఘనాయకునిగా రాణించారు. మండలంలోని లింగాపూర్ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ పదవీ విరమణ పొందుతున్నారు. 1984లోఉపాధ్యాయునిగా నియామకం అయిన అశోక్ రెడ్డి ఉపాధ్యాయ వృత్తిలో తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకున్నారు. తన 34ఏళ్ల ఉపాధ్యాయునిగా పనిచేసిన కాలంలో 23ఏళ్లు మండలంలోని లింగాపూర్‌లోనే పనిచేశారు. పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘానికి రాష్ట్ర అసోసియేట్(సహ) అధ్యక్షునిగా సుమారు 16ఏళ్లుగా పనిచేస్తున్నారు. లింగాపూర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు ప్రత్యేక తరగతులపుడు ఉదయం, సాయంత్రం అల్పాహారం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. పేద విద్యార్థులకు చేయూతనిచ్చారు. పాఠశాల సమస్యలు తీర్చడంలో చేదోడుగా నిలిచారు.



అశోక్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం



పది విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్న అశోక్ రెడ్డి(పాతచిత్రం)

వేడుకగా పదవీవిరమణ..

లింగాపూర్ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయునిగా సేవలందిస్తూ ఆదివారం పదవీ విరమణ పొందుతున్న ఏనుగు అశోక్ రెడ్డిని శనివారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. 23ఏళ్లుగా ఇక్కడే ఉపాధ్యాయునిగా సేవలందిస్తున్న అశోక్‌రెడ్డిని గ్రామస్థులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరసింహ స్వామి, డీసీఎంఎస్ ఉపాధ్యక్షుడు దేవన్న, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ రాజన్న, పలువురు నాయకులు, గ్రామస్థులు పాల్గొని సత్కరించారు.

బ్యాంకు ఖాతాల్లోనే పింఛను డబ్బులు వేయాలి

ఖానాపూర్: ఖానాపూర్‌లో పింఛనుదారుల కష్టాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. గతంలో పింఛను డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లోనే వేయడంతో సమస్య రాలేదు. కానీ మళ్లీ యథావిధిగా తపాలాకార్యాలయం నుంచి పంపిణీ చేస్తుండడంతో ఇబ్బందుల పాలువుతున్నారు. మూడు రోజులుగా పడిగాపులు పడుతున్నా డబ్బులు చేతికి రాక, వరుసలో నిలబడలేక ఆందోళన బాట పట్టారు. శనివారం ఇక్కడి తపాలా కార్యాలయం నుంచి ఎంపీడీవో కార్యాలయానికి ర్యాలీగా వెళ్లారు. అక్కడే బైఠాయించి ప్రభుత్వం గతంలో పంపిణీ చేసినట్లు వారి వ్యక్తిగత ఖాతాల్లోనే డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడే బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యకు పరిష్కారం తెలపాలని పట్టుబట్టడడంతో ఎంపీడీవో విలాస్‌కుమార్‌గౌడ్ సమస్య వివరాలను తపాలా సిబ్బందితో చరవాణిలో మాట్లాడి తెలుసుకొన్నారు. అంతర్జాల సమస్య కారణంగా పింఛన్లు త్వరగా ఇవ్వలేకపోతున్నారని తెలిపారు. డబ్బులున్నాయని తెలిపారు. సమస్య ఎటూ తేలకపోవడంతో మహిళలు వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌ఆర్డీ రత్నాకర్‌రావు, భీమరాజు, జక్కుల గంగమణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవో కార్యాలయం ఎదుట పింఛనుదారుల ఆందోళన

విశ్రాంత ఉపాధ్యాయుడికి సన్మానం

జన్నారం, న్యూస్‌టుడే: విశ్రాంత ఉపాధ్యాయుడు అక్కవత్తుల దేవయ్య దంపతులను పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సుమారు 36 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తినే దైవంగా భావించి ఎందరో విద్యార్థులను ఉన్నత స్థానాల్లో నిలిపిన దేవయ్యను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు పీఆర్టీయూ నాయకులు మాట్లాడుతూ దేవయ్య విద్యారంగానికి అందించిన సేవలు ఎనలేనివని అన్నారు. ఉద్యోగ విమరణ అనేది ప్రతి ఒక్క ఉద్యోగి జీవితంలో తప్పనిసరిగా జరగాల్సిన తంతు అని పేర్కొన్నారు. ఆయన శేష జీవితం సుఖసంతోషాలతో విలసిల్లాలని వారు కోరారు. కార్యక్రమంలో పీ ఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఇన్నారెడ్డి, మండలశాఖ అధ్యక్షుడు కట్ట రాజమౌళి, ప్రధాన కార్యదర్శి జాజాల శ్రీనివాస్, నాసాని రాజన్న, వీరశంకర్, ఎన్.విజయ్‌కుమార్, చందులాల్, రాజారావు, ప్రభాకర్, దేవాజీ, జయప్రద, రవీందర్, నర్సయ్య, ప్రవీణ్‌కుమార్, వెంకటస్వామి పి.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జనవరి 4న తెలంగాణ ఎన్ఆర్ఐ పాలసీ సాధన దీక్ష

ఖానాపూర్: తెలంగాణ ఎన్ఆర్ఐ పాలసీ సాధన దీక్ష వచ్చే నెల 4న నిర్మల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు దొనికెని కృష్ణ 'న్యూస్‌టుడే'తో చరవాణిలో పేర్కొన్నారు. గల్ఫ్ మృతులకు రూ.6 నుంచి 10లక్షల వరకు పరిహారం, ఏజెంట్ల మోసాలపై నిఘా, నకిలీ ఏజెంట్లపై చర్యలు, ఉద్యోగ భద్రత, ప్రవాసులకు సంబంధిత వివరాలకు సమాచారం అందుబాటులోకి వచ్చేలా పోరాడాలని పేర్కొన్నారు. ఈ పాలసీ అమల్లోకి వస్తే గల్ఫ్‌కు ఉపాధికై వెళ్లే వాళ్లందరికీ ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్మికులంతా ఈ దీక్షకు సహకరించాలని కోరారు.

ఖానాపూర్

విజేతలకు బహుమతుల అందజేత

ఖానాపూర్ గ్రామీణం: మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గల మైదానంలో ఈ నెల 28, 29 తేదీలలో ఖానాపూర్ ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగు మండలాల సబ్‌డివిజన్ స్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు శనివారం బహుమతులు అందజేశారు. మస్కాపూర్ సీఎం రావు గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ సర్పంచి ఆకుల శ్రీనివాస్, భాజపా మండలాధ్యక్షుడు పడాల శేఖర్, వివిధ ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్ల చేతుల మీదుగా పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులు జనవరి 10, 11 తేదీల్లో జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న క్రీడాపోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా, మండల నాయకులు, పీఈటీలు, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఖానాపూర్ చొరవతో తొలగిన చెత్త

ఖానాపూర్, న్యూస్‌టుడే: వాట్సాప్ సమూహంగా ఏర్పడిన స్వచ్ఛ ఖానాపూర్ సభ్యుల చొరవతో గత కొన్నేళ్ల నుంచి ఖానాపూర్-నిర్మల్ ప్రధాన రహదారి పక్కన వేసిన చెత్త తొలగిపోయింది. శనివారం ఉదయపు నడకకు వెళ్లే వారికి, శివారులోకి ప్రవేశించే వారికి దుర్గంధం ఇబ్బందికరంగా మారిందని చర్చించిన సభ్యులు సమస్యను సర్పంచి నేరెళ్ల సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ట్రాక్టరు ఏర్పాటు చేయించి చెత్తనంతా శుభ్రం చేయించారు. బ్లీచింగ్ చేయించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సమూహ సభ్యులు గొర్రె గంగాధర్, కిషోర్‌నాయక్, జన్నారపు శంకర్, శ్రీహరి పాల్గొన్నారు.

పట్టిక పాటించకుంటే ఏజెన్సీ రద్దు



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ప్రసాదరావు

జన్నారం: మధ్యాహ్న భోజనం నిర్వాహకులు మెనూ పాటించకుంటే ఏజెన్సీ రద్దు చేస్తామని జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి ప్రసాదరావు అన్నారు. మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఆయన మధ్యాహ్నభోజనాన్ని తనిఖీ చేశారు. నూనె, కారం, పసుపు నాణ్యమైనవే వాడాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పుడు మధ్యాహ్నభోజనాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని చెప్పారు. ఆయన వెంట బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజ్‌కుమార్, ఎన్‌సీసీ అధికారి కట్ట రాజమౌళి, ఉపాధ్యాయులు ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ముస్లింల వినతి

ఖానాపూర్, న్యూస్‌టుడే: ఈ నెల 29న జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్‌లోని మసీదులో జరిగిన దుర్ఘటనకు నిరసనగా శనివారం మండలంలోని ముస్లిం మైనార్టీలు నిరసన వ్యక్తం చేశారు. సంఘటనకు కారణమైన దుండగులపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కార్యాలయంలో ఉప తహసీల్దార్ సాబీర్‌కు వినతిపత్రం అందజేశారు. తర్వాత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు యూసుఫ్ అహ్మద్ ఖాన్, జామా మసీదు అధ్యక్షుడు అంజాద్‌ఖాన్, జహీర్ అహ్మద్, నసీర్, ఇర్ఫాన్, షేకర్, నయీంఖాన్, షకీల్, ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

సమన్యాయమే ప్రభుత్వ ధ్యేయం

నార్నూర్, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని వర్గాలకు సమన్యాయం కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా పాలనాధికారి దివ్య అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఉపాధి సిబ్బంది, స్త్రీనిధి సిబ్బంది, ఆయా శాఖల గ్రామీణ స్థాయి అధికారులతో పనుల పురోగతిని సమీక్షించారు. వారం రోజుల్లో మండలంలోని శ్మశాన వాటికలు డంపింగ్ యార్డుల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి మరుగుదొడ్డి మంజూరు చేస్తామని, వెంటనే వీటిని నిర్మించే విధంగా చూడాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఎస్పీ విష్ణువారియర్ మాట్లాడుతూ ఆదివాసీలు, లంబాడీలు, ఇరు వర్గాల మధ్య ఆందోళన నేపథ్యంలో ప్రజలు అపోహలకు గురికావద్దని అన్నారు. యువత శాంతియుతంగా నడుచుకోవాలని సూచించారు. ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణల్లో ఇప్పటి వరకు 54 కేసుల్లో 200 మందిపై చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. డీఎంహెచ్‌వో రాజీవ్‌రాజ్, డీఆర్‌డీఏ పీడీ రాజేశ్వర్ రాథోడ్, డీఈఓ రవీకాంత్, ఐసీడీఎస్ పీడీ మిల్కీ, ఆర్డీఓ జగదీశ్ రెడ్డి, తహసీల్దార్ సోము తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాలనాధికారి దివ్య

పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్సై శ్రీనివాస్

దస్తురాబాద్(కడెం): దస్తురాబాద్ ఎస్సై ఎన్.శ్రీనివాస్ యువతకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. మ్రెండ్లీ పోలీస్‌లో భాగంగా శనివారం వాలీబాల్ పోటీలను నిర్వహించారు. మండలంలోని పది జట్లు పోటీల్లో పాల్గొంటున్నాయి. ఎస్సై, తెరాస నాయకులు క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు.

శ్మశానవాటిక నిర్మాణానికి సహకరించండి

ఖానాపూర్ గ్రామీణం: మండలంలోని సుర్జాపూర్ గ్రామంలోని ఎస్సీకాలనీ వాసులకు మంజూరైన శ్మశానవాటిక నిర్మాణానికి ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారని సుర్జాపూర్ గ్రామస్థులు తెలిపారు. అయితే మస్కాపూర్ గ్రామానికి కొందరు నాయకులు మా గ్రామశివారులో ఉన్నది కాబట్టి శ్మశానవాటిక నిర్మాణానికి అభ్యంతరం తెలుపుతూ పనులను అడ్డుకొంటున్నారని గ్రామస్థులు శనివారం ఎస్సై కొల్లూరి వినయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. దయచేసి ఈ సమస్యను పరిష్కరించి శ్మశానవాటిక నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామనాయకులు అంగోత్ లింబాజీ, ఉపసర్పంచి సంగ్రి రాజన్న, సుద్దాల వెంకట్రాములు, భూమేష్, మామడ రాజన్న, రాజేశ్వర్, రాజేందర్, చిన్నరాజన్న, రాజేశ్వర్, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

ఉట్నూరు గ్రామీణం: ఏజెన్సీ ప్రాంతంలోని పురాతన శివాలయాన్ని గ్రామస్థులందరు కలిసి నూతనంగా నిర్మించడంతో శివాలయం అందరిని ఆకర్షించే ఆలయమే మహాదేవుని శివాలయం. మండలంలోని సాలేవాడ (కే)లోని శ్రీమహాదేవని శివాలయంలో గ్రామస్థులందరి ఆధ్వర్యంలో ఈ మహాదేవుని భవ్య యాత్ర పూజలు భక్తి శ్రద్ధలతో గురువారం రాత్రి ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం పూట దహాండి కార్యక్రమంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

ఖానాపూర్: రైతులకు అన్యాయం చేస్తే సహించే పరిస్థితి లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొనికెని దయానంద్ పేర్కొన్నారు. శనివారం ఇక్కడి విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత నెల 17నాడు శాసనసభా సమావేశాల్లో నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు నిర్ణయం మేరకు ఎస్సారెస్పీ నుంచి చివరి ఆయకట్టు వరకు నీటిని విడుదల చేస్తామని ప్రకటించారని పేర్కొన్నారు. ఎస్సారెస్పీ కార్యనిర్వాహక అధికారులు విడుదల చేసిన ప్రకటనను విలేకరులకు చూపారు. జిల్లా కేంద్రంలో ఉన్న మంత్రి తన నియోజక వర్గానికి డీ-26 వరకు మాత్రమే నీటిని విడుదల చేసేలా చూస్తున్నారని ఆరోపించారు. ఇక అధికారులను ఈ విషయమై స్పష్టత ఇవ్వాలని కోరినా దిక్కున్న చోట చెప్పుకోండంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా స్పందించకపోతే ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మడిగెల గంగాధర్, నిమ్మల రమేష్, కిషోర్‌నాయక్, నేత శ్యామ్, జహీర్, మోహన్‌నాయక్, బర్లపాట భీమరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ సేవకుల శ్రమదానం

కడెం, న్యూస్‌టుడే: మండలంలోని కొత్త మద్దిపడగలో కడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ సేవకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శీతాకాల శిబిరం శనివారం నాలుగోరోజూ కొనసాగింది. సేవకులు ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టారు. శ్రమదానంతో ఇంకుడు గుంతను తవ్వారు. ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి సత్యపాల్ రెడ్డి హాజరై వాలంటీర్లను అభినందించారు. వారికి పలు సూచనలు చేశారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు మంచి క్రమశిక్షణ, సామాజిక పరమైన సేవలు చేసేందుకు ఉపకరిస్తుందన్నారు. విద్యార్థులు కపఆఫ్ రైస్ పేరిట పోగుచేసిన బియ్యంను గ్రామంలో ఇద్దరు పేద వృద్ధులైన యశోద, పోసవ్వలకు అందజేశారు. ఓ వలంటీర్ జన్మదినం పురస్కరించుకుని కేక్‌ను కోశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ తుకారాం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సుధాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు గణేష్ గౌడ్, వీడీసీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఖానాపూర్ గ్రామీణం: తర్లపాడు గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచే చేపట్టిన శీతాకాల శిబిరంలో భాగంగా మూడోరోజు శనివారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలోని బంజరుదొడ్డిలో మొరం వేసి చదును చేశారు. ఎన్ఎస్ఎస్ సేవకుల శిబిరాన్ని జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి సత్యపాల్‌రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీవో క్యాతం సంతోష్‌రెడ్డి, గ్రామనాయకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇద్దరు పిల్లలతో సహా తల్లి అదృశ్యం



మాగి తిరుమల కుమారునితో(పాతచిత్రం)

కడెం, న్యూస్‌టుడే: మండలంలోని చిట్యాలకు చెందిన మాగి తిరుమల(వర్ష)(28) తన ఇద్దరు పిల్లలతో సహా ఈనెల ఆరు నుంచి కనిపించడం లేదని తిరుమల అన్న బత్తుల శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై జన్నారపు నారాయణ తెలిపారు. తిరుమల ఈనెల ఆరున ఆసుపత్రికి వెళుతున్నానని చెప్పి తన ఇద్దరు కుమార్తె స్రవంతి, కుమారుడు సిద్ధకిషోర్‌లను వెంటతీసుకుని వెళ్లిందని, అప్పటినుంచి తిరిగి ఇంటికి రాలేదని తెలిపారు. భర్త వెంకటరమణ, కుటుంబసభ్యులు బంధుమిత్రుల ఇళ్లలో వెతికారని, ఎక్కడా జాడ తెలియకపోవడంతో అదృశ్యమైన తిరుమల అన్న శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రుల చెంతకు..

జన్నారం: మాటలు సరిగా రావు. ఊరి పేరు, తండ్రి పేరు చెప్పలేకపోతున్నాడు. ఒక్క తన పేరు మాత్రం ఆకాశ్ అని చెబుతూ రెండు గ్రామాల పేర్లు చెప్పడంతో చిక్కు వచ్చి పడింది. ఎక్కడి నుంచి వచ్చాడో తెలియదు, ఎక్కడికి వెళ్లాలో అంతకన్న అర్థంకాని పరిస్థితి. విషయం తెలిసి 'న్యూస్‌టుడే' ఆ అమాయకుడిని చేరదీసి ఆహారం పెట్టి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో స్పందించిన లక్సెట్టిపేట సీఐ ప్రతాప్ గ్రామ పోలీస్ అధికారి మానిక్‌రావును పంపించారు. మండలంలోని చింతగూడ గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకున్న సంఘటన ఇదీ. పూర్తి వివరాల్లోకి వెళితే.. జన్నారం మండలం కలమడుగు గ్రామానికి చెందిన పడిగెల రాజన్న-శంకరవ్వ దంపతులు గత కొంతకాలంగా తపాల్‌పూర్ గ్రామంలో నివాసం ఉంటున్నారు. వారి కుమారుడు పడిగెల ఆకాశ్(9) తపాల్‌పూర్ గ్రామం నుంచి సుమారు 8 కి.మీ. నడుచుకుంటూ శుక్రవారం చీకటి పడే సమయానికి చింతగూడ చేరుకున్నాడు. గమనించిన గ్రామస్థులు ఆకాశ్‌ను చేరదీసి వివరాలు అడిగితే తమది కలమడుగు అని మరోసారి తపాల్‌పూర్ అని చెప్పడంతో ఎటు అర్థంకాక 'న్యూస్‌టుడే' విలేకరికి సమాచారం ఇచ్చారు. దీంతో ఆకాశ్‌ను అక్కున చేర్చుకొని లక్సెట్టిపేట సీఐకి సమాచారం ఇవ్వడంతో గ్రామ పోలీస్ అధికారి సైతం అక్కడికి చేరుకున్నాడు. ఇంతలో అటు కలమడుగు, ఇటు తపాల్‌పూర్ గ్రామాలకు సమాచారం ఇవ్వడంతో ఆకాశ్ తండ్రి పడిగెల రాజన్న చింతగూడ చేరుకున్నారు. గ్రామ పోలీస్ అధికారి మానిక్‌రావు ఆధ్వర్యంలో సీఐ ప్రతాప్ ఆదేశాల మేరకు బాలుడిని తండ్రికి అప్పగించడంతో కథ సుఖాంతం అయ్యింది.



గ్రామ పోలీస్ అధికారి ఆధ్వర్యంలో ఆకాశ్‌ను తండ్రికి అప్పగించిన దృశ్యం

గూడేల్లో పోలీసుల అవగాహన

జన్నారం: జన్నారం మండలంలోని వివిధ గిరిజన గూడేల్లో, తండాల్లో శనివారం పోలీస్ అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించారు. కొలాంగూడలో మంచిర్యాల డీసీపీ వేణుగోపాల్‌రావు, లక్ష్మీపూర్ తండా, సోనాపూర్ తండాల్లో లక్సెట్టిపేట సీఐ ప్రతాప్, మరో సీఐ రమణమూర్తి, మురిమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని సోంగూడ, కొమ్ముగూడలో ఇతర పోలీస్ అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించారు. మండలంలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున నూతన సంవత్సర వేడుకలు ఎలాంటి హడావిడి లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని చెప్పారు.

ముధోల్

వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన విద్యార్థులు

ముథోల్, న్యూస్‌టుడే: ముథోల్‌లోని వ్యవసాయ క్షేత్రాన్ని రబీంద్రపాఠశాల విద్యార్థులు సందర్శించారు. ఈసందర్భంగా శాస్త్రవేత్త విజయ్‌కుమార్ విద్యార్థులకు వ్యవసాయక్షేత్రంలో పండించే పంటలతో వాటి నివారణచర్యల గురించి వివరించటంతో పాటు పరిశోధనలు ఏవిధంగా చేస్తారనే దానిపై క్లుప్తంగా వివరించారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలను ఆయన నివృతి చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సాయినాథ్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

మూగజీవాల ఆరోగ్యంపై దృష్టి సారించాలి

చొండి(కుభీరు), న్యూస్‌టుడే: వ్యవసాయానికి, రైతుకు చేదోడు వాదోడుగా నిలిచే మూగజీవాల ఆరోగ్యసంరక్షణపై అన్నదాతలు దృష్టి సారించాలని కుభీరు పశువైద్యాధికారి సర్వోత్తం అన్నారు. శనివారం మండలంలోని చొండి, సాంగ్వి గ్రామాల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. రైతులు మూగజీవాలు ఆనారోగ్యం చేస్తే నాటువైద్యులను ఆశ్రయించకుండా పశువైద్యశాలకు వచ్చి చికిత్సలు చేయించుకోవాలన్నారు. దర్పెల్లి సంతోష్, వైద్యసిబ్బంది పోశెట్టి, రాజన్న, గోపాలమిత్ర జీవన్, సాయినాథ్, అవినాష్ పవన్, శంకర్ రైతులు పాల్గొన్నారు.

కాలచక్రంలో జ్ఞాపకాల నేస్తం..!

జీవితంలో తీపి గుర్తుల దైనందిని

కుంటాల, న్యూస్‌టుడే:

వ్యక్తి సంపూర్ణ వికాసాన్ని తనను తాను స్పృశించుకునే చిరుకావ్యం దైనందిని.. జ్ఞాపకాలను మన ముందుంచే మనసు పుస్తకమిది.. గతం ఒక మధుర స్మృతి.. భవిష్యత్తుకు ఒక సుందర స్వప్నం.. కలలు అనే కళ్లు స్వప్నాలను నిజం చేసుకుంటూ అస్మృతులను పదిలపరిచేది దైనందిని (డైరీ). వ్యక్తి సంపూర్ణ వికాసానికి తనకు తాను రచించుకునే చిరుదీపం దైనందిని.. మరువలేని తన స్మృతులను దస్తూరిని స్వహస్తాతో లిఖించుకుని జీవితంలో మధురంగా నిలిచిపోతుంది ఈ దైనందిని.. కాలం మంచు తెరలాగా దోబూచులాడుతున్నట్లు తన గతాన్ని కళ్ల ముందు ఆవిష్కరించే మనస్సు పుస్తకమిది.. నేటి ఆధునిక కాలంలో దైనందినిలు రాయడం ప్రతీ ఒక్కరికి అవసరంగా మారింది. వృత్తి, ఉద్యోగం, వ్యాపారంలో ఇలా.. ప్రతీ చోట నేడు మానవ వికాస ప్రగతిలో విడదీయరాని శక్తిగా దైనందిని తన స్థానం పదిలపరుచుకుంది. నూతన సంవత్సరం సమీపిస్తుండటంతో దైనందిని కొనుగోళ్ల కోసం దురాణాల్లో రద్దీ ఏర్పడింది. ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యా, వ్యాపార విభాగాలు వారి వార్షిక వివరాలతో దైనందినిలు, క్యాలెండర్లు ముద్రించి సంబంధీకులకు అందిచడం జరుగుతూ వస్తోంది. కొన్నేళ్లుగా దైనందినులు రాస్తున్న వారు తమ అభిప్రాయాలను 'న్యూస్‌టుడే' పంచుకున్నారు.

అనుభూతులు సొంతం..!

డైరీ అనేది మన చేతికి హస్తభూషణం. ఇలాంటి డైరీని వివిధ వ్యాపార సంస్థలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు తమ సహచరులకు అందించడం ఆనవాయితీ. వారి వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవడానికి లేదా సంఘాన్ని పటిష్ఠం చేసుకోవడానికి డైరీలు అందిస్తుంటారు. అంతేకాకుండా తమ మిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషులకు డైరీలను జ్ఞాపికగా అందించి సంవత్సరం పాటు అవతలివారి మనస్సులో నిలిచిపోతారు.

విద్యార్థుల చేతుల్లోనూ డైరీలు..!

గతంలో కొన్ని ప్రైవేటు విద్యా సంస్థలు మాత్రమే విద్యార్థులకు డైరీలు రాసే అలవాటు చేసేవారు. ఉపాధ్యాయులు నిత్యం ఇచ్చే ఇంటి పనితోపాటు విద్యార్థులు తాము ఏ పని చేయాలో డైరీలో రాసుకునేవారు. కాని ప్రభుత్వ పాఠశాలల్లో సైతం వినూత్న కార్యక్రమాల్లో భాగంగా నేడు విద్యార్థులకు డైరీలు రాసే అలవాటును ప్రోత్సాహిస్తోంది. విద్యార్థులు తాము ఉదయం లేచిన దగ్గరి నుంచి రాత్రి నిద్రించే వరకు చేసిన పనులు రాసే విధంగా చైతన్యం చేయడం జరుగుతోంది. ఇది జీవితాన్ని ప్రణాళికబద్ధంగా నడిచేలా చూస్తుంది.



దైనందిని, కాలసూచికలను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ మోహన్‌రావు, ఉపాధ్యాయులు

ఎన్నో రకాలుగా..!

గతంలో కంటే ప్రస్తుతం దైనందిని రాసే వారి సంఖ్య పెరిగింది. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు.. ఇలా ఏ రంగానికి చెందిన వారైనా దైనందిని రాయడం అలవాటు చేసుకుంటున్నారు. మారుతున్న కాలానికనుగుణంగా విపణిలోనూ వినూత్న ఆకారాల్లో దైనందినులు లభిస్తున్నాయి. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ చాలా మంది దైనందిని ఇవ్వడం జరుగుతుంది. నిత్యం రాత్రి పడుకునే ముందు ఆ రోజు జరిగిన ముఖ్య విషయాలను దైనందినిలో రాస్తుండటం అలవాటు చేసుకోవాలి. అలా చేయడం వల్ల రోజు చేసిన తప్పులను తిరిగి చేయకుండా చూసుకోవచ్చు.

మంచి కార్యక్రమాలకు దిక్సూచి



శ్రీవర్ష, డిగ్రీ చివరి సంవత్సరం బైంసా

ఏడవ తరగతి నుంచి దైనందిని రాయడం అలవాటుగా చేసుకున్నా. దైనందిని రాయడం వల్ల కాలక్రమేణా మారుతున్న పరిస్థితులు, ప్రజల జీవన విధానంలో వచ్చే మార్పులను సూక్ష్మంగా తెలుసుకోవచ్చు. మంచి కార్యక్రమాలను దైనందిని ద్వారా మననం చేసుకుంటూ వాటిని కొనసాగించడానికి ప్రయత్నిస్తున్నా. దైనందిని రాయడం నిజాయితీతో కూడిన అంశం.

పాత డైరీలు దాచిపెట్టుకుంటా



యోగిత, డిగ్రీ చివరి సంవత్సరం బైంసా

పాఠశాల స్థాయి నుంచే ఉపాధ్యాయులు డైరీలు రాసే అలవాటు చేశారు. పాత డైరీలు తిరిగేస్తే ఎంతో ఆనందం కలుగుతుంది. ప్రతి సంవత్సరానికి సంబంధించి డైరీలను భద్రంగా దాచి పెట్టుకుంటున్నాను. పాత డైరీలు చదివితే తన రాత ఎలా మారిందో చూసుకుంటే సంతోషంగా ఉంటుంది. దినచర్యలో భాగంగా జరిగిన ప్రతి అంశాన్ని డైరీలో పొందుపరుస్తాను.

21 ఏళ్ల నుంచి డైరీ రాస్తున్నా



గట్టుపెల్లి శ్రీనివాస్, వాసవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కల్లూర్

21 ఏళ్లుగా డైరీ రాస్తున్నా. పాత డైరీలు అప్పుడప్పుడు తిరిగేసినప్పుడు ఎంతో అనుభూతికి లోనవుతాను. ఆ రోజు మళ్లీ ఒకసారి కళ్ల ముందు కదులుతుంది. ఎలాంటి బాధ ఉన్న డైరీ చూస్తే మాత్రం మనస్సు తేలికైనట్లు అనిపిస్తుంది. అందరూ డైరీ రాసే విధానాన్ని అలవర్చుకుంటే బాగుంటుంది. డైరీలు తిరిగేస్తే గతంతో పోల్చుకుంటే ఇప్పుడు ఎంతో మార్పు అపిస్తుంది.

విద్యార్థి దశ నుంచే అలవాటు



నాగులపెల్లి మోహన్‌రావు, మండల విద్యాధికారి కుంటాల

విద్యార్థి దశ నుంచే ప్రతీ ఒక్కరికి డైరీ రాసే అలవాటు చేయాలి. డైరీ వల్ల కలిగే లాభాలు తెలియజేసి విద్యార్థులను ప్రోత్సాహించాలి. డైరీ రాయడమనేది తప్పనిసరి చేయాలి. డైరీ వల్ల విద్యార్థులు సొంత మాటల్లో రాయడం నేర్చుకోవడమే కాకుండా భాషా నైపుణ్యం పెరుగుతుంది. పాత డైరీలు చదువుకుంటూ కొత్త అనుభూతులు పొందుతారు.



పార్డి(కె)లో పూర్తికావాస్తున్న మరుగుదొడ్లు, విశ్రాంతి భవనం

ముమ్మరంగా వైకుంఠధామం నిర్మాణం పనులు

పార్డి(కె)(కుభీరు), న్యూస్‌టుడే: మండలంలోని పార్డి(కె), మాలేగాం గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠధామం నిర్మాణం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మాలేగాం నిర్మిస్తున్న వైకుంఠధామం నిర్మాణం పనులు పూర్తికావచ్చాయి. పార్డి(కె)లో స్నానపు గదులు, మరుగుదొడ్ల నిర్మాణం, విశ్రాంతి భవనం నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఈనిర్మాణాలతో ప్రజలకు అంతిమ కష్టాలు దూరం కానున్నాయి. ఎంపీడీఓ దేవేందర్‌రెడ్డి, ఏపీఓ నవీన్ తోపాటు, నాణ్యత ప్రమాణాల అధికారి జగదీష్‌రెడ్డి, ఈసీ సుధాకర్ తరచూ పనులను పర్యవేక్షించటంతో మండలంలో నిర్మాణాలు వేగం పుంజుకుంటున్నాయి.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాదిగసంఘం నాయకులు, దళితులు

పింఛను ఇవ్వాలని దళిత సంఘాల వినతి

కుభీరు, న్యూస్‌టుడే: అనాదిగా డప్పులు కొడుతూ, చెప్పులు కుడుతూ జీవనం గడుపుతున్న దళితులకు ప్రభుత్వం రూ.2 వేల పింఛన్ అందించాలని కోరుతూ శనివారం మాదిగ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీకాంత్‌కు వినతిపత్రం అందించారు. ప్రభుత్వం పేద దళితులందరికి దళితబస్తీ పథకంలో మూడెకరాల భూమి, రెండు పడకగదుల ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. మాదిగ సంఘం జిల్లా నాయకుడు గోరేకర్ కాశీనాథ్, సంఘం నాయకులు శంకర్, సురేశ్, బాలాజీ, సాయినాథ్, లక్ష్మణ్ తదితరులు వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.

మొక్కల పెంపకంతో ప్రయోజనం

కుంటాల, న్యూస్‌టుడే: మొక్కల పెంపకంతో భావితరాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఏపీఎం భోజన్న అన్నారు. కుంటాల ఐకేపీ కార్యాలయ ఆవరణలో శనివారం మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు ఇంటి ఆవరణల్లో విధిగా మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో భాగంగా కావాల్సిన వివిధ రకాల మొక్కలను సరఫరా చేస్తుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీసీలు పసుల కవిత, పెంటన్న, యూసుఫ్, సిబ్బంది శివ, దేవిదాస్, శేషారావు తదితరులు పాల్గొన్నారు.

బాలసదనంకు ఫ్యాన్లు అందజేత

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: లక్ష్మణచాంద మండలం ధర్మారం గ్రామానికి చెందిన అయిండ్ల ప్రణయ, మహేందర్ దంపతులు వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని బాలసదనానికి రెండు సీలింగ్ ఫ్యాన్లను బహుమతిగా అందజేశారు. అనంతరం పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిగులపు సంజీవ్, ఆకుల ప్రతిన్, వినయ్, ప్రసాద్, గంగారెడ్డిలు పాల్గొన్నారు.

రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

లోకేశ్వరం, న్యూస్‌టుడే: ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా రాయితీ రుణాలు తీసుకున్న లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని మండలాధ్యక్షురాలు కుంటాల లక్ష్మి అన్నారు. శనివారం మండల కార్యాలయంలో మండలంలోని హవర్గా, బిలోలి, లోకేశ్వరం, మన్మద్, రాయపూర్ కాండ్లి, గడ్‌చాంద గ్రామాల నుంచి ఎస్సీ సంక్షేమ శాఖ రాయితీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మోహన్‌రెడ్డి, లోకేశ్వరం ఆంధ్రా బ్యాంకు, కల్లూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకుల మేనేజర్లు హాజరై దరఖాస్తు దారులలో నుంచి 13 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. వారికి రుణ మంజూరీ పత్రాలను అందజేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో సంక్షేమ శాఖల ద్వారా రాయితీ రుణాలు అందజేస్తుందని, వీటిని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు మెండె శ్రీధర్, శంకర్‌గౌడ్, కుంటాల సాగర్, జాదవ్ సురేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ కుంటాల లక్ష్మి, అధికారులు, నాయకులు

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

తానూరు, న్యూస్‌టుడే: బాసర ఆలయ అబివృద్ధికి శాయశక్తుల తనవంతు కృషి చేస్తానని బాసర ఆలయ పాలక మండలి సభ్యుడు, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న అన్నారు. ఆయనను శనివారం మండలంలోని బామ్ని గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. శాలువా, పూలమాలలతో సత్కరించిన అనంతరం ఆలయ పాలక మండలిలో మండలానికి చెందినవారికి ఇద్దరికి అవకాశం రావడంపై పలువురు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోహన్, గ్రామస్థులు ఉన్నారు.



కుభీరులో మరుగుదొడ్డి నిర్మాణానికి ముగ్గులు పోస్తున్న ఈఓ మోహన్‌సింగ్, నాయకులు

మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రతిఒక్కరూ దృష్టిసారించాలి

కుభీరు, న్యూస్‌టుడే: ప్రతి ఇంటింటా మరుగుదొడ్డిని నిర్మించుకునేలా దృష్టిసారించాలని ఎంపీడీఓ దేవేందర్‌రెడ్డి, ఈఓ మోహన్‌సింగ్ అన్నారు. శనివారం మండలంలోని మాలేగాం, కుప్టితో పాటు, కుభీరులో మరుగుదొడ్ల నిర్మాణాలకు ముగ్గులు వేసి నిర్మాణాలను ప్రారంభించారు. రెండు రోజుల్లో మండలంలోని ఆయా గ్రామాల్లో 500 మరుగుదొడ్లు నిర్మించటానికి ముగ్గులు వేసి పనులు ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కె. శంకర్, పుప్పాల పీరాజీ, ఉపాధిహామీ, ఇందిరాక్రాంతి అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.